
మారెళ్ళ వింధ్యారాణి



# మనసుతో ఆటాడితే..!

నవజ్యోతి
నవ నవలా వళి
డిసెంబర్
విడుదల!

'ఎమ్.హారా'
వ్యంగ్య హాస్య ప్రధాన
నవలలు!

స్వయంవరమే!
(ఆంధ్రప్రభ సీరియల్)
వెల: రూ 18/-

వలపువిలాసం
(ఆంధ్రప్రభ సీరియల్)
వెల: రూ 18/-

జిగి-బిగి
(ఆంధ్రపత్రిక సీరియల్)
వెల: రూ 20/-

'అడివి బాపిరాజు'
చారిత్రక నవల
మధురవాణి
(ఆంధ్రభూమి సీరియల్)
వెల: రూ 30/-

'రావిపల్లి ... బాబు' రచన
క్రాంతి రేఖ
వెల: రూ 30/-

నవజ్యోతి పబ్లికేషన్స్
ఏలూరు రోడ్
విజయవాడ-2
Ph: 74-005

Bommai

అది 'కో ఎడ్యుకేషన్' కాలేజీ కావటంతో .... కాలేజీ వదలగానే అమ్మాయిలు, అబ్బాయిలు, గుంపులు, గుంపులుగా కబుర్లు చెప్పుకుంటూ, ఒకరి మీద ఒకరు 'కామెంట్స్' విసురుకుంటూ, సరదాగా బయటికొస్తున్నారు.

అందరూ గోల గోలగా వచ్చి బస్టాప్‌లో నుంచున్నారు. అప్పటివరకూ కాలేజీలో చాలా సరదాగా గడిపినా ... కాలేజి వదిలాక మాత్రం, ఎప్పుడెప్పుడు ఇంటికి చేరుదామా అని వుంటుంది. అబ్బాయిల కంటే అమ్మాయిలకే అలాంటి ఆత్రుత ఎక్కువగా వుంటుంది. కాని ... త్వరగా ఇళ్ళకు చేరాలంటే ... సిటీ బస్‌లు వచ్చి చావవు. వచ్చినా పత్తిని బోరెంలో కూరినట్లు కూరుతారు. అది తలుచుకుంటేనే ఎక్కడలేని నీరసం వస్తుంది.

అప్పటివరకూ కాలేజీలో చేసిన 'ఎంజాయ్' అంతా బస్టాప్‌కి రాగానే, చప్పున ఆవిరై పోతుంది! అలాంటప్పుడు చక్కగా కారుల్లో, ఆటోరిక్షాల్లో వెళ్ళేవాళ్ళమీద 'జలసీ' కూడా వేస్తుంది. ఆ క్షణాన మన ఈ ప్రభుత్వంమీద, మన ఈ సమాజం మీదా, మన ఆర్థిక వ్యవస్థమీదకూడా గొంతుదాకా కోపం వస్తుంది. సోషలిజం, కమ్యూనిజం ... మరోయిజం ... ఆ యిజం, ఈ యిజం ... ఏమిటేమిటో తలపుకొస్తాయి. అందరికీ ఒకేవిధమైన సంపదను, అదృష్టాన్ని ఇవ్వని ... ఆ పైవాడిమీద కూడా కోపం వస్తుంది. వ్యక్తీకరించలేని ఉక్రోషం తన్నుకొచ్చి ... ధనవంతుల్ని, ధనవంతులుగా మార్చిన ఆ భగవంతుడ్నికూడా 'షూట్' చేయాలనిపిస్తుంది.

ప్రస్తుతం అలాంటి ఉక్రోషంతోనే సతమతమవుతూ బస్టాప్‌లో నిల్చునివుంది కర్పూరిక. అప్పటివరకూ తనకు తోడుగా నిల్చున్న ఫ్రెండ్స్ కల్యాణి, సుమలతలు కూడా తమ ఇళ్ళవైపు వెళ్ళే సిటీబస్‌లు రావటంతో వెళ్ళిపోవల్సి వచ్చింది. వాళ్ళ బాచ్‌లో కర్పూరిక ఒక్కతే మిగిలిపోయింది. కర్పూరికకు కావాల్సిన సిటీబస్ ఎంతకీ రావటంలేదు! నిల్చుని, నిల్చుని కాళ్ళు లాగుతున్నాయి. ఒకవైపు ఆకలికూడా బాగా దంచివేస్తుంటే నీరసంతో విసుగు వచ్చేస్తున్నది. అప్పుడెవరైనా పలకరించినా సవ్యంగా జవాబు చెప్పేస్థితిలో లేదు కర్పూరిక. మాటి మాటికీ వాచీ చూసుకుంటూ, అసీజీగా నిల్చొంది.

బస్టాప్‌లో ఫ్రెండ్స్ ఎవరూ లేకుండా కర్పూరిక ఒక్కతె ఒల్చొని వుండటంతో - ఇద్దరు జులాయి వెధవలు ఏవో బూతు జోకులు వేసుకుంటూ, ఓరకంట కర్పూరికను చూసి వెకిలి నవ్వులు నవ్వుకుంటున్నారు. కర్పూరికకు ముళ్ళమీద నుంచున్నట్లుగా వుంది. ఎంత త్వరగా ఇంటికి చేరదామా అనివుంది. కాని ... సిటీ బస్సు రావటంలేదు. పోనీ, ఏదైనా ఆటోగాని, రిక్షాగాని ఎక్కుదామన్నా డబ్బుల్లేవు. ప్రస్తుతం తనదగ్గర లేకపోయినా, పోనీ ఇంటికి చేరిన తర్వాతనైనా ఇద్దామంటే ... ఇంటిదగ్గర తల్లివద్దకూడా ఉన్నాయో లేవోనన్న అనుమానం? ఎందుచేతనంటే....? అవి నెలాఖరు రోజులు. ఒక్క తండ్రి సంపాదనతోనే ఆ ఇల్లంతా గడవాలి. మధ్యతరగతి జీవితాలలో డబ్బు ప్రధాన సమస్యగా వుంటుంది. అన్నిటికీ మించి 'ప్రిస్టేజి' ఒకటి తగలబడి చస్తుందికదా! ధనికులతో సరిసమానంగా తూగలేరు! క్రిందివర్గంతో కలవలేరు.

పిక్చర్‌కెళితే క్లాసు టిక్కెట్ తీసుకోవాలని మనస్సు ఆరాటపడ్తుంది. కాని... ఆర్థిక ఇబ్బందులు గుర్తొచ్చి మనస్సు నలుగుతుంది. తక్కువ ఖరీదు టిక్కెట్ తీసుకొని పిక్చర్ చూడొచ్చు. అయితే .... తెల్సిన వాళ్ళెవరైనా చూస్తారేమో, ఎదురుగా కాకపోయినా, చాటుగానైనా 'గేలి' చేస్తారేమోనన్న భయంతో ఆ టిక్కెట్ తీసుకోటానికి మనస్సు ఒప్పుకోదు. అసలొక పిక్చరొక్కటేకాదు! ప్రతి విషయంలోనూ ఈ పాడు 'ప్రిస్టేజి' ఒకటి మనల్ని చంపుకు తింటుంది. త్రిశంకు స్వర్గంలాంటి జీవితాలను గడపవల్సి వస్తుంది. ఒక్కోసారి జీవితం అంటేనే విరక్తి పుడుతుంది. కాని .... అదొక్కక్షణం మాత్రమే! మరలా వెంటనే భవిష్యత్తు గురించి ఏవేవో ఊహలు, కలలు రీలులా తిరుగుతుంటాయి. ప్రతి మనిషికి ఈ రకమైన వైరాగ్యం, బలహీనత సహజమే! బ్రతుకుగూర్చిన ఈ 'ఆశే' లేకపోతే మనిషసలు బ్రతకలేడుకూడా. ఈ సృష్టి ఇంతందంగా ఉండేదికూడా కాదప్పుడు.

ఆశా, నిరాశలమధ్య ఊగిసలాటేకదా "జీవితంఅంటే". ఇది అందరికీతెల్సు! కాకపోతే అప్పుడప్పుడు కాస్త మర్చిపోయినట్లు, తెలియనట్లు నటిస్తామంతే. అది రిలీఫ్ కోసమే. ఒక్కోసారి ఆత్మవంచనలోకూడా అందముంటుందేమో అన్పిస్తుంది.

ఇవన్నీ కర్పూరిక మనస్సులోకూడా మెదులుతున్నాయి. పర్సులోని చిల్లరను



తడిమి చూసుకొని గాఢంగా నిట్టూర్చింది.

"హలో .... కర్పూరికగారూ! మీ బస్ వచ్చినట్లులేదే....? మీ ఫ్రెండ్సకూడా వెళ్ళినట్లున్నారుగా ...? ఇక్కడ ఒక్కరే నుంచోవటం అంత మంచిదికాదు. ప్లీజ్! రండి డ్రాప్‌చేస్తాను" స్కూటర్‌ని అక్కడాపి మర్యాదగా అడిగాడు లలిత్.

అసహ్యంతో కర్పూరిక తన ముఖాన్ని ప్రక్కకు తిప్పుకుంది. "మిమ్మల్నే నండీ" ... నవ్వుతూ అన్నాడు లలిత్.

"అవసరంలేదు" విసురుగా అంది.

"సరే! మీఇష్టం .... !" గమ్మత్తుగా భుజాలెగరేసి అక్కడినుండి కాస్త అవతలకెళ్ళి టీస్టాల్ దగ్గర నుంచుని కర్పూరికను అప్పుప్పుడు గమనిస్తున్నాడు.

ఇంతలో కర్పూరికకు కావాల్సిన సిటీబస్సు వస్తూ కన్పించింది. కర్పూరిక చాలా సంతోషపడింది. కాని ... ఆ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. నిండు గర్భిణీలా సాగిపోయిందాబస్సు ఎక్కడా ఆగకుండా. కర్పూరికకు కోపం, ఉక్రోషం అన్నీ పోటీపడి కన్నీళ్ళుకూడా బుగ్గల మీదకు జారాయి. ఆ దృశ్యం లలిత్ కళ్ళపడింది. అతని మనస్సు జాలిపడింది. ముఖ్యంగా తన నిస్సహాయత అతనికి తెల్సిపోయిందే అన్నబాధ కర్పూరికను ఎక్కువగా బాధించింది.

చాటుగా కళ్ళు తుడుచుకుని, అప్పుడే అటు పోతున్న రిక్షాని పిలిచి, అడ్రసు చెప్పి విసురుగా ఎక్కి కూచుంది. టీ స్టాల్‌నుండి దారిలోకి వచ్చి — "జాగ్రత్తరా రాములూ! అమ్మగార్కి అసలే కోపమెక్కువ" చిలిపిగా అన్నాడు లలిత్.

కర్పూరిక అతనివైపు కాల్చివేసే చూపులతో చూసింది.

"శాంతం మేడమ్! శాంతం!" లలిత్ గొంతు తమాషాగా ధ్వనించింది.

"ఛీ -! సిగ్గులేకపోతేసరి ... !" ఛీత్కారంచేస్తు -"త్వరగా పదబ్బాయ్!" రిక్షావాడిని తొందర చేసింది.

అతను బిత్తరపోతూ, స్పీడుగా తొక్కాడు. "ఆ రాస్కెల్ నీకు తెల్సా?" కోపంగా అడిగింది. "ఏ రాస్కెలమ్మా?" అయోమయంగా చూస్తు అడిగాడు రిక్షావాల.

"స్కూటర్‌మీద రాలా ఒకడు? వాడి-గురించే నేనడుగుతున్నది..." విసుగ్గా అంది కర్పూరిక.

"ఎవరమ్మా .... లల్లిబాబా...?" ఆశ్చర్యంగా అన్నాడు. "లల్లిబాబెవరు?"

"అదేతల్లీ! ఇందాక మిమ్మల్ని జాగ్రత్తగా తీసుకెళ్ళమని చెప్పిన ఆ బాబు గురించే కదా మీరంటున్నది?" శాంతంగా, ఓపిగ్గా అడిగాడు రిక్షావాలా.

"బాబా ...గీబా ...? వాడొక రౌడీ వెధవ...." అసహ్యంగా అంది. "ఛా! తప్పమ్మా! ఆ బాబు దేముడు తల్లీ ....! నా బోటి దౌర్భాగ్యులెందరికో బతుకుతెరువు చూపించిన పుణ్యాత్ముడమ్మా .... ! ఇయ్యాళ నేను. నా భార్య, బిడ్డలు కాసిని గంజి నీళ్ళయినా త్రాగుతున్నామంటే ఆ బాబు చలవే!" ఎంతో కృతజ్ఞతగా పలికాడు.

"ఏం చేశాడేంటీ?" దీర్ఘం తీసింది కర్పూరిక.

"ఈ రిక్షా కొనుక్కోటానికి డబ్బిచ్చింది ఆ బాబేనమ్మా ...! అంత ఉన్నోళ్ళయినా కాస్త కూడా గర్వంలేదు. మా ఆడదైతే రోజూ దణ్ణం పెట్టుకుంటుంది బాబుకు." అతని గొంతులో కృతజ్ఞత నిండుగా తొణికిసలాడింది. "చాల్లే ఆపు ...! నిన్నలా చెప్పమన్నాడా?" వ్యంగ్యం చేసింది కర్పూరిక.

"అ...మ్మా... !" కోపంగా చూశాడు రిక్షావాలా.

"మీ లాంటి వాళ్ళందర్ని 'మంచి' జేసుకొని ... ఏదో ఒక సత్కార్యం చేస్తాడేమోలే?" ఈసడింపుగా అంది కర్పూరిక.

"ఆ బాబుగురించి మీరు చాలా పొరబాటుగా మాట్లాడుతున్నారమ్మా" బాధగా అన్నాడు.

"నువ్వొక స్టుపిడ్‌వి!" మనస్సులో గొణుక్కుని "సర్లే నీ పొగడ్తలు! నన్ను త్వరగా ఇల్లుచేర్చు" కసురుకుంది. కర్పూరికను ఒక వెర్రిబాగుల్దాన్ని చూసినట్లు చూసి, స్పీడుగా తొక్కాడతను.

"ఇక్కడే... ఇక్కడే ఆపు" రిక్షా దిగుతూ అంది. "ఎంత?" పర్సు చూసుకుంటూ అడిగింది.

"వద్దమ్మా !" అంటూ గిర్రున వెనుదిరిగాడు. "ఏయ్ ... ఇదేమిటి ?"

"బాబుగారు మిమ్మల్ని జాగ్రత్తగా తీసుకెళ్ళమన్నారమ్మా! అంటే .... మీరు ఆ బాబుగారికి బాగా తెల్సినవారేకదా ? మీ దగ్గర డబ్బులు తీసుకునేదా ?" ఇబ్బందిగా అన్నాడు రిక్షావాలా.

"ఇదిగో! ఇలాంటి వేషాలు నాదగ్గర కాదు. ముందు ఎంత ఇవ్వమంటావో చెప్పు" కోపంగా అంది కర్పూరిక.

"బాబోయ్!" మనస్సులో భయపడి, "మీ యిష్టమొచ్చినంత ఇవ్వండి తల్లీ!" మెల్లగా అన్నాడు. ఎంతోకూడా సరిగ్గా లెఖ్ఖ చూసుకోకుండానే, ఆ పర్సులోని చిల్లరంతా అతని చేతిలో గుమ్మరించి చర చర ఇంట్లోకి నడిచింది.

* * * *

"కర్పూరికా! నిన్న ఎప్పుడు వెళ్ళావే ఇంటికి? త్వరగా బస్సొచ్చిందా?" కర్పూరిక స్నేహితురాలు కళ్యాణి కాలేజీలో అడిగింది. "బస్సు రావలేదు. రిక్షాలో వెళ్ళాను" కోపంగా చెప్పింది.

"ఆ లలిత్ ఏమైనా గొడవ చేశాడా కర్పూరీ? నీ ప్రక్కన మేముకూడా తోడు లేమాయె" అనుమానంగా అడిగింది సుమలత.

"ఛా! అతనికెప్పుడూ అదేపనా ఏమిటి? పాపం! అనవసరంగా అతని గురించి మీరిద్దరూ అపోహ పడుతున్నారే! నిజం చెప్పండి? అతనెప్పుడైనా మనపట్ల అసభ్యంగా ప్రవర్తించాడా?" కల్యాణి మందలింపుగా పల్కింది.

"నువ్వొక వెర్రి పీనుగవి" సుమలత కసుర్తుకుంది.



"సుమలత.. అనేది అబద్ధంకాదు కళ్యాణీ! మీరిద్దరూ వెళ్ళాక నన్ను తన స్కూటర్ మీద ఎక్కించుకొని డ్రాప్ చేయాలని, మాట్లాడాలని, ఎంతగా 'ట్రై' చేశాడనుకున్నావ్. కాని అతని ఆటలు నా దగ్గర సాగవు కదా! చివరికి ఆ రిక్షా ఎక్కితే నీలాగే వాడూ అతని గురించి పొగడ్తలు మొదలెట్టాడు. ఇక చూస్కో నా 'తిక్క' తారామండలాన్ని దాటిందనుకో!"

"ఏమోనే! అతని గురించి మీరిద్దరు తప్ప. మరెవ్వరూ చెడుగా చెప్పుకోరు! ఆ రిక్షావాలా చెప్పింది కరెక్టే కావొచ్చు! అలా చాలా మంది చెప్పగా నేనూ విన్నాను! మొట్ట మొదటే నీ కెందుకో అతని మీద బాడ్ ఇంప్రెషన్ కల్గింది. దాన్నిక నువ్వు మార్చుకోలేక పోతున్నావు! నిజానికతను మన పట్ల చెడుగా ప్రవర్తించిందేమీ లేదు. నిన్ను చూడగానే అతని మొహం ఎందుకో విప్పారుతుంది! నిన్ను స్నేహపూర్వకంగా పలకరించాలనే చూస్తాడతను. కాని, నువ్వు అతన్ని అపార్థం చేసుకొని చీదరించుకుంటున్నావని నా అనుమానం ...!" కర్పూరిక వైపు పరిశీలనగా చూస్తూ, గంభీరంగా అంది కళ్యాణి.

"అయిందా తమరి భగవద్గీత?" హేళన చేసింది సుమలత. "సు...మా!" కోపంగా అరిచింది కళ్యాణి. "ఎందుకలా అరిచావ్? నీ దృష్టిలో అతడు మంచివాడైతే కావొచ్చు మా దృష్టిలో చెడ్డవాడే! అమ్మాయిల్ని ఆకర్షించుకోవటానికి ఏవో దాన, ధర్మాలు చేస్తాడు లాగుంది. నీ కంత మంచి అభిప్రాయముంటే పూజించు! కాదన్నదెవరు ...?"

"అవసరమైతే పూజిస్తానేమోలే! నీకూ, నాకూ వాదన అనవసరం!" సీరియస్‌గా అంది కళ్యాణి. సుమలత కోపంగా చూసింది.

"అతనెవరి కోసమో మనలో మనం వాదులాడు కోవటం బాగోలేదే కళ్యాణీ" నచ్చ జెపుతున్నట్లుగా అంది కర్పూరిక.

"వాదన కాదే...! వాస్తవమే మాట్లాడుతున్నా, నిన్నస్తమానం అతను పలకరించాలని చూస్తున్నాడనే కదా నీ అసహ్యమంతా? అదేమీ నేరం కాదే! నీకు అతన్ని చూసిన మొదటి క్షణానే ఎలా అసహ్యం వేసిందో, అలాగే అతనికి నిన్ను చూసిన మొదటి క్షణానే ఏదో మంచి భావం కల్గి వుంటుంది. ఒక్కోసారి ఒక్కో మనిషిని చూడగానే ఒక్కో రకమైన 'అనుభూతి' కలుగుతుంటుంది. 'అలా ఎందుకు జరుగుతుంది? ఏమిటీ .... అంటే?' సరియైన కారణం చెప్పలేం! ఏ కారణం లేకుండానే ఒక్కొక్కరిని ప్రేమించటం... ఒక్కొక్కరిని ద్వేషించటం జరుగుతుంది. అది వారి వారి అదృష్టంగా భావించుకోవాల్సిందే! అయితే ఒక విషయం మీరు అడగివచ్చు? ఒక వ్యక్తి మంచి, చెడ్డల్ని అంచనా వేసేటప్పుడు అతని వ్యక్తిత్వం. నడవడిక. రూపలావణ్యాలు, పరిగణనలోకి తీసుకోబడవా... ఆవేశంగా మాట్లాడిరది కళ్యాణి.

"స్టేజీఎక్కి చెప్పు. మంచి ప్రజంటేషన్ కొట్టేయవచ్చు!" సుమలత

స్వరంలో కాస్త హేళన ధ్వనించింది. కళ్యాణి సుమలతవైపు కోపంగా చూసింది.

"ఇక ఆ టాపిక్ వొదిలేయండే" విసుగ్గా అంది కర్పూరిక.

ఇంతలో బెల్‌కూడా మ్రోగటంతో క్లాసుల్లోకి దారితీశారు ముగ్గురూ.

* * * *

"అబ్బ! ఆ నడకలో అచ్చం నదీమ తల్లి పోయలేరా!" ఆ కామెంట్ చేసింది లలిత్ మిత్రబృందంలోనివాడే. కర్పూరిక ఒక్క క్షణం ఆగి, సీరియస్‌గా చూసింది.

"ఏయ్... ఒళ్ళు దగ్గర పెట్టుకోండి" లలిత్ స్నేహితుడ్ని మందలించాడు. అతని మందలింపుని మరోలా అర్థం చేసుకున్న కర్పూరిక అసహ్యంగా చూసింది. లలిత్ హృదయం చివుక్కుమంది.

అతను తన మిత్రబృందాన్ని మరింతగా రెచ్చగొడుతున్నాడని భావించింది కర్పూరిక. అతను మందలిస్తున్నాడని కళ్యాణి చెప్పినా కర్పూరిక, సుమలతలు ఒప్పుకోలేదు! అది లలిత్ దురదృష్టమనే చెప్పాలి. లలిత్‌వైపు అనునయంగా చూసి స్నేహితురాళ్ళ ననుసరించింది కళ్యాణి. సుమలత ఎందుకో వెనక్కి తిరిగి చూస్తూ నడిచింది. తలను కనీసం వెనక్కికూడా త్రిప్పకుండా నడిచింది ఒక్క కర్పూరికే. ఆమె ఒక్కసారి వెనక్కి తిరిగిచూస్తే బాగుండుననుకున్నాడు లలిత్. కాని అతని కోరిక తీరలేదు.

"ఈ అమ్మాయికి నేనంటే ఎందుకింత కోపం?

* * * *

"కర్పూరీ! మన కాలేజీ మాగ్జయిన్ క్రొత్తది వచ్చింది చూశావా? లలిత్ మహాశయులుకూడా ఒక విరహ గీతాన్ని వ్రాశాడు. ఏమో అనుకున్నాగాని... ఘటికుడే!" సుమలత ఆత్రుతగా అంది.

"నేను చూడలేదు. ఏదో ఒకటి అఘోరించాడులే!" నిర్లక్ష్యంగా పలికింది కర్పూరిక. ఇంతలో అక్కడికి కళ్యాణి మాగ్జయిన్ చేతిలో పుచ్చుకొని తిరగేస్తూ వచ్చింది.

"ఏదీ చూద్దాం ....ఇటివ్వు!" కర్పూరిక కళ్యాణినుద్దేశించి అన్నది. నవ్వుతూ ఆమె చేతికందించింది.

"ఇదిగో... చూడవే!" సుమలత తొందర చేసింది. "ఏమిటి?" ఆశ్చర్యంగా చూసింది కళ్యాణి.

"ఏంలేదు! మన క్లాస్‌మేట్ నళిని వ్రాసిన కథ పడిందికదా! అది చదవమని చెప్తున్నానులే" విసుగు నటించింది సుమలత.

కళ్యాణి భావగర్భితంగా నవ్వి వూరుకుంది. కర్పూరిక క్యూరియాసిటీగా పేజీలు తిరగేస్తున్నది.

"మనకుకూడా లాస్ట్ అవర్లో ఇస్తారటలే! ఈ బుక్ ఇచ్చేసెయి. ఇది మన లేడీస్ రిప్రజెంటేటివ్‌ది. చూసిస్తానని అడిగితే ఇచ్చింది. మరలా తనేమైనా అను



కుంటుంది" కళ్యాణి కర్పూరిక దగ్గరినుండి పుస్తకాన్ని అందుకుంటూ అంది.

"మన లేడీస్' రిప్‌దేకదా; కొంపలేమీ అంటుకుపోవులే!" హేళనగా అంది సుమలత. "కొంపలంటుకు పోకపోయినా అది సభ్యత కాదు." సీరియస్‌గా చెప్పి పుస్తకం తీసుకొని వెళ్ళిపోయింది ఆ అమ్మాయికివ్వటానికి.

కళ్యాణి మాటలు తప్పనిపించలేదుగానీ మాగ్జయిన్ పూర్తిగా చూడలేక పోయానే అన్న నిరాశ కల్గింది కర్పూరికకు.

లాస్ట్ అవర్లో కర్పూరికా వాళ్ళకుకూడా మాగ్జయిన్స్ పంచారు. ఎప్పుడెప్పుడు ఇంటికిచేరి మాగ్జయిన్ చదువుదామా అని వుంది కర్పూరికకు! పైకి ఆ కోరికను బహిర్గత పరచకపోయినా, ఆమె అంతర్గత కోరికను గ్రహించి, మనస్సులో గుంభనంగా నవ్వుకుంది కళ్యాణి.

"ఉట్టి పెంకిపిల్ల! వాస్తవాన్ని ఒప్పుకోటానికి ఏదో అహం అడ్డొస్తున్నదంతే" మనస్సులో అనుకుంది కళ్యాణి.

కర్పూరిక ఆశించినట్లే ఆరోజు సిటీబస్సు చాలా త్వరగా వచ్చింది. ఇంటికి చేరి, కాళ్ళకూడా సరిగ్గా కడుక్కోకుండానే మాగ్జయిన్ తీసుకొని పందిరిమంచం ఎక్కింది. ఆత్రంగా లలిత్ వ్రాసిన 'గీతిక' చదవసాగింది.

లలిత్ వ్రాసిన ఆ విరహగీతిక చదివి, కర్పూరిక మనస్సు కొద్దిసేపు మెత్తబడింది, మనస్సు లోలోపల ఏవో సరిగమలు! "అతని ఆరని ఆవేదనకు కారణం ఎవరు ....? అసలు ఆ ఆరని ఆవేదన నిజమేనా? లేక అదీ ఒక స్టంటా?" ఆలోచిస్తోంది కర్పూరిక.

మరలా కళ్యాణి మాటలు చెవుల్లో ప్రతిధ్వనించాయి. "అది అన్నట్లు నిజంగానే తను క్రూరంగా బిహేవ్ చేస్తున్నదా? అతనంటే తన కెందుకసలు ద్వేషం? ఆ ద్వేషానికి సరియైన కారణం తను చూపించగలదా ....?"

ఇంతలో —"ఆరోజు షాపులో కన్పించినతను మీ క్లాస్‌మేటా?" కుతూహలంగా అడిగింది పెద్ద చెల్లి కావ్య.

"ఊఁ..." విసుగ్గా పలికింది కర్పూరిక. "అక్కా! అతను బాగా ధనవంతుడా? మరలా అడిగింది. "నీ కెందుకా వెధవ ప్రశ్నలన్నీ?" కోపంగా అంది కర్పూరిక.

"నీ కన్నీ వెధవ ప్రశ్నలుగానే కన్పిస్తాయి! నువ్వొక్క దానివే తెలివిగల దానివి?" విసురుగా మాట్లాడి, అక్కడి నుండి లేచి వెళ్ళిపోయింది కావ్య.

కర్పూరిక ఆశ్చర్యపోయింది .... "దీని అసాధ్యం కూలా ఎంత నోరు పెరిగింది!" మనసులో అనుకుంది.

"అక్కా! నీ కోసం కళ్యాణక్క వచ్చింది" బాత్రూము తలుపుల మీద చిన్నంగా చప్పుడు చేస్తు చెప్పింది రెండో చెల్లి శిల్ప.

"త్వరగా వస్తా! కూర్చోమని చెప్పు! ఇదిగో, అమ్మను 'టీ' పెట్టమను"

బాత్రుములోనుండి కేకేసి చెప్పింది.

"అట్లాగేలే! తొందరగా రా!" చెప్పి, కళ్యాణి దగ్గర వచ్చి కూర్చుంది కర్పూరిక.

జుట్టు ముడి విప్పుకుంటూ వచ్చి కూర్చుంది కర్పూరిక. "ఫ్రెష్‌గా తెల్ల రోజాలా వున్నావే...! ఆ వచ్చేవాడెవడో గాని, వెరీలక్కీ!" కొంటెగా అంది కళ్యాణి.

"నీకీ మధ్య నోరు పెరిగింది!" ప్రేమగా కసురుకుంది" లలిత్ ఆర్టికల్ చదివావా? చాలా బాగుంది కదూ!" కర్పూరిక మొఖంలోని భావాలను పరిశీలిస్తూ అడిగింది

"ఇప్పుడది అడగటానికే వచ్చావా?" వ్యంగ్యంగా అంది కర్పూరిక.

"అందుకే వచ్చానని నేననలేదే? ఏం ...ఒకవేళ అందుకే వస్తే నాతోమాట్లాడవా?" నవ్వుతూ అంది కళ్యాణి.

"మాట్లాడను! నేనతన్ని అసహ్యించుకుంటానని నీకు తెల్సుగా!" రెక్లెస్‌గా మాట్లాడింది.

"ఐలైక్‌హిమ్ వెరీమచ్!" పెంకిగా అంది కళ్యాణి. "నేనిందాక వాడిన పదాన్ని మళ్లా రిపీట్ చేసే ఓపిక నాకు లేదిప్పుడు ...." కసిగా ఉచ్ఛరించింది కర్పూరిక.

"అదే ఎందుకూ అని అడుగుతున్నాను?" రెట్టించింది కళ్యాణి.

"అబ్బ! ఇంటి కొచ్చికూడా ఆ దరిద్రుడి గొడవెందుకే? హాయిగా 'టీ' త్రాగి కబుర్లు చెప్పుకోక?"

"క....ర్పూ...రికా!" ఆడపులిలా గర్జించింది కళ్యాణి. ఆ గర్జనకు కర్పూరికతోపాటు, ఇంట్లోనివారుకూడా అదిరిపడ్డారు.

"సారీ! చాలా ఆవేశంగా అరిచాన్కదూ! వెళ్తున్నా" అని లేచింది కళ్యాణి ఆవేశాన్ని అదుపులో పెట్టుకుంటూ.

"ఎక్కడికే?" ఖంగారుగా అడిగింది కర్పూరిక.

"ఇంటికి" ముభావంగా పల్కింది.

"మరెందుకొచ్చినట్లు?" నిష్ఠూరం ధ్వనించింది కర్పూరిక కంఠంలో.

"వచ్చినందుకు బాగానే బుద్ధిచెప్పావుగా!" బాధగా అంది కళ్యాణి.

"నువ్వు పిచ్చిమేళానివో, మంచి మేళానివో నాకర్థంగావటంలేదు: అతన్నేదో అంటే నీవు బాధపడతావు దేనికే?" విస్తుపోతూ చూసింది.

"ఏ కారణం లేకుండా ఎవర్ని విమర్శించినా, ఎవర్ని హేళన చేసినా నేను బాధపడతాను కర్పూరికా! ఎవరినైనా ద్వేషించేముందు ఒక కారణం కన్పించాలి. అంతేగాని ఎట్టి కారణం లేకుండా, ఒక మంచి మనిషిని ద్వేషించటం పరమ మూర్ఖత్వమవుతుంది: మనలో లేకపోయినా, ఎదుటి వ్యక్తిలోని టాలెంట్‌నైనా గుర్తిస్తే అది సంస్కారమనిపించుకుంటుంది. నేను అతని రచన గురించి అడిగానుకదా! అది నచ్చిందో, లేదో ఫ్రాంక్‌గా చెప్పు. అంతవరకే. మధ్యలో అతన్ని దూషించటం



దేనికి? చాలా విషయాల్లో సంస్కారంగా ప్రవర్తించే నువ్వు ఈ ఒక్క విషయంలో ఎందుకో మూర్ఖంగా బిహేవ్ చేస్తున్నావు? నిజాన్ని నిర్భయంగా అంగీకరించనప్పుడు కనీసం మౌనంగా ఉండటమైనా నేర్చుకోవాలి" గంభీరంగా చెప్పి, కర్పూరిక 'టీ' త్రాగి వెళ్ళమని చెప్తున్నా విన్పించుకోకుండా చర చర ఇంటికి నడిచింది.

అలా వెళుతున్న కళ్యాణిని గుడ్లప్పగించి చూడసాగింది కర్పూరిక. కావ్యకూడా వాళ్ళ సంభాషణ వినటంమూలాన, ఆ పిల్లకుకూడా అక్కమీద గొంతుదాకా కోపం వచ్చింది.

* * * *

ఒక వారంరోజులపాటు కళ్యాణి కర్పూరికతో అసలు మాట్లాడలేదు. చివరికి కర్పూరికే కళ్యాణిని పలకరించింది. కళ్యాణికూడా నవ్వుతూ మాట్లాడింది.

"నేను లాస్ట్ అవర్ ఉండను. కాస్త నోట్సు జాగ్రత్తగా వ్రాయండి. రేపు వ్రాసుకుంటాను" ఇంటికి వెళ్ళబోతూ అంది కళ్యాణి.

"ఎందుకని ఉండవే?" అనుమానంగా అడిగింది సుమలత.

"లలిత్‌ని చూడటానికి వెళుతున్నాను" సాధారణంగా చెప్పింది. అది వినటంతోనే కర్పూరిక ముఖం మాడిపోయింది. సుమలత 'అదోలా' చూసింది కళ్యాణిని.

"పాపం! అతనికి యాక్సిడెంట్ అయ్యి గాయాలయ్యాయట. అందరూ వెళ్ళి చూసివస్తున్నారు" బాధగా చెప్పింది కళ్యాణి.

"నిన్నెవరూ సంజాయిషీ అడగలేదులే!" వ్యంగ్యం ధ్వనించింది సుమలత స్వరంలో. సుమలత వైపు కాస్త కంపరంగా చూసింది కళ్యాణి. కర్పూరిక మనస్సులో ఏముందో ఏమోగాని మౌనంగా వూరుకుంది. కర్పూరిక మనోభావాల్ని సూక్ష్మంగా పరిశీలించాలని అనుకుంది మనస్సులో. కానీ అంతు చిక్కని ప్రశ్నలా అన్పించింది కళ్యాణికి.

స్నానం చేసి, 'టీ' త్రాగి స్నేహితురాలింటికి వెళ్తున్నానని తల్లితో చెప్పి, లలిత్‌ని చూడటానికి బయల్దేరింది కళ్యాణి. కళ్యాణిని చూడగానే ఆనందంతో విచ్చుకున్నాయి లలిత్ కన్నులు. అతని కళ్ళల్లోని మెరుపు చూసి .... కళ్యాణి స్త్రీ హృదయం ఒక్క క్షణం 'లయ' తప్పింది. మరలా వెంటనే మామూలుగా అయిపోయింది.

"మీరొక్కరే వచ్చారా?" అతని ప్రశ్నకు కళ్యాణి మనస్సులో కాస్త నొచ్చుకుంది. "నే నొక్కదాన్ని రాకూడదా?" నిష్ఠూరంధ్వనించిందామె గొంతులో.

"ఛా...! నా ఉద్దేశ్యం అది కాదు!" ఖంగారు పడ్డాడు లలిత్.

"కంగారు పడకండి!" నవ్వుతూ అంది కళ్యాణి. "మోటర్ సైకిల్ యాక్సిడెంటా?" అతని గాయాలవైపుచూస్తూ అడిగింది.

"అవునండీ!"

"ఒక వెహికిల్ మీద ముగ్గురు, నల్గురు చొప్పున కూర్చొని షయిర్లు కొడుతుంటే, యాక్సిడెంట్ కాక ఏమవుతుంది చెప్పండి?" ప్రేమతో కూడిన మందలిం

చిది. తిన్న బుద్ధుకున్నట్లనిపించాడు కళ్యాణికి.

"నేను అతి చొరవ తీసుకుంటున్నానేమో కదూ ?" బిడియంగా అంది.

"కాదు ; అభిమానంతో హెచ్చరిస్తున్నారు ; నా శ్రేయస్సు గురించి ప్రేమగా మందలించిన మొదటి వ్యక్తి మీరు. అందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను!" లలిత్ స్వరం ఉద్వేగంగా వుంది.

"నేనే కాదు ; ఎవరైనా ఇలాగే హెచ్చరిస్తారు !" నవ్వుతూ చూసింది కళ్యాణి. "నాదొక సలహా, మీరేమీ అనుకోరుగా" సంకోచంగా అంది.

"అనుకోవడమా ..." ఆశ్చర్యపోయాడు లలిత్.

"ఏంలేదు! మీరు మంచివారే కావొచ్చు! కానీ....మీ చుట్టూవున్న 'సర్కిల్' ని చూసి చాలామంది అపోహపడే ప్రమాదముంది, దాని వలన వాళ్ళకు లాభం చేకూరుతున్నా, మీరేమో నష్టపోతున్నారు. ఆర్థికంగా నష్టమే అయితే ఫర్వాలేదు ! కాని మున్ముందు మీ 'క్యారెక్టర్' మీద కూడా 'మచ్చ' పడే ప్రమాదం ఎదురవ్వొచ్చు. ఇంతకంటే ఇంకెలా చెప్పాలో నాకు అర్థంగావటంలేదు ? దయచేసి మీరు అపార్థం చేసుకోరు కదూ !"

"యూ ఆర్ రైట్ ! ఐ ఎన్‌టైర్లీ అగ్రీ విత్ యూ!" సంతోషంతో పలికాడు లలిత్, ఆమె కళ్ళల్లో వెన్నెల పుష్పాలు విరగబూశాయి.

"ఇకవస్తానండీ!" మర్యాదగా శెలవు తీసుకొని ఇంటికి చేరిందికళ్యాణి. ఇంటికి చేరినాకూడా ఏవో సౌగంధాలు ఆమెని వదిలిపెట్టలేదు.

* * * *

పెద్ద చెల్లికి, చిన్న చెల్లికి ఎగ్జామ్స్ జరుగుతుండటంతో పేరంటానికి కర్పూరిక ఒక్కతే వెళ్ళవల్సి వచ్చింది. అక్కడ బాగా లేటయింది. సుమలతకూడా ఆ పేరంటానికి వచ్చింది.

"పోనీ ఆ సందు చివరదాకా తోడురానా కర్పూరీ ?" ఒక్కతే పొద్దుపోయి వెళ్తున్నదని అడిగింది సుమలత.

"వద్దులేవే ! నువ్వెళ్ళు ! నీక్కూడా బాగా ప్రొద్దుపోయిందికదా ; ఆ సందు చివరకెళితే రిక్షాలుంటాయిగా ; భయం లేదులే ! నువ్వెళ్ళు. మీ ఇంటి ప్రక్కవాళ్ళు మరల వెళ్ళిపోతారు" అని ఒక్కతే బయల్దేరింది.

స్పీడుగా అడుగులు వేయసాగింది. ఇంతలో ఎక్కడినుండి వచ్చారో నల్గురు వ్యక్తులు చుట్టుముట్టి, నోరు మూశారు. భయంతో కెవ్వుమంది.

'వదలమని' అనటానికికూడా వీల్లేకపోయింది. బలమంతా ఉపయోగించి పెనుగులాడ సాగింది. ఒకప్రక్క దుఃఖం తన్నుకొస్తోంది. మరోప్రక్క భయం వణికిస్తున్నది.

"త్వరగా దీన్ని అవతలకి తీసుకెళ్ళాలిరా" ఆ నల్గురిలో ఒకడు అసభ్యంగా మాట్లాడుతున్నాడు. నల్గురూ బాగా త్రాగి వుండటంతో ... ఆ వాసనకు కర్పూరికకు



కడుపులో తెములుతున్నట్లుగా వుంది.

ఇంతలో అటు ఒక మోటారు సైకిలు వస్తూ కన్పించింది. ఆనందంతో ఏదో అరవబోయింది. కానీ నోరు తెరవనిస్తేగా వాళ్ళు ?

"అరేయ్ ! త్వరగా పదండిరా" వాళ్ళు ఖంగారుగా కర్పూరికను లాక్కొని పరిగెత్త సాగారు.

"హెల్ప్ .... ! హెల్ప్ .... !" అరిచింది కర్పూరిక.

ఆ కేకలకు ఆ మోటారుసైకిలు ఆగిపోయింది. దాని మీదనున్న ఇద్దరు వ్యక్తులు క్రిందకు దూకి వాళ్ళనుండి కర్పూరికను విడిపించారు. భయం నుండి తేరుకోగానే వాళ్ళను పరీక్షగా చూసిన కర్పూరిక ముఖం మ్లానమైపోయింది.

మోటారుసైకిలు ఆగటంతోనే కర్పూరికను వదిలి, వాళ్ళు కాళ్ళకు బుద్ధి చెప్పటంతో, కర్పూరికలో ఏదో అనుమానం బయల్దేరింది.

"ఇలా ప్రొద్దుబోయి ఒంటరిగా తిరగటం అంత మంచిది కాదు!" గంభీరంగా హెచ్చరించాడు లలిత్. కర్పూరిక మాట్లాడలేదు.

"ఒరేయ్ మురళీ ! నువ్వు నడిచిరా ; నేను వారిని ఇంటి దగ్గర డ్రాప్ చేసి వస్తాను !" చిన్నగా అన్నాడు.

"అవసరంలేదు ! వాళ్ళు మీరు పంపిన రౌడీలేకదా ! వేరే రౌడీలెవ్వరూ నా వెంట పడరు. ఆ విషయం నాకు బాగా తెల్సు ! ప్లాను చాలా చక్కగా వేశారే ;" కర్పూరిక మాటల్లో హేళన, నిరసన, ధ్వనించాయి.

"కర్పూరికా .... !" అది పిలుపులా లేదు. గర్జనలావుంది. అవమానంతో అతని ముఖం జేవురించింది. అప్పటికప్పుడే కళ్ళు మండుతున్న అగ్నిగోళాల్లాగా తయారయ్యాయి. అయినా పొగరుగా తలెగరేసింది కర్పూరిక.

కోపాన్నిక కంట్రోల్ చేసుకోలేకపోయాడు లలిత్. "యూ...స్టుపిడ్....!" అంటూ ఆమె రెక్కపట్టి గుంజ బోయాడు.

"లల్లీ ...! ఆవేశపడకు. ఆమె మూర్ఖంగా ప్రవర్తిస్తున్నదని మనమూ ప్రవర్తిస్తే ప్రయోజనమేముంది ; పద ! మన దారిన మనం పోదాం !" లలిత్‌ని నడిపించి, మోటార్‌సైకిలు స్టార్ట్ చేశాడు మురళి.

"హుం !" కోపంతో బుసలుకొడుతూ వచ్చి వెనకాల కూర్చున్నాడు లలిత్.

"గుడ్‌నైట్" కసిగా చెప్పి మోటారుసైకిల్ని పరిగెత్తించాడు మురళి. వెనక్కి తిరిగికూడా చూడలేదు లలిత్. అతని హృదయం అవమానంతో భగ్గుమంటున్నది.

"ఇంత మొండి ఘటాన్ని నేనెక్కడా చూడలేదురా" మురళి డ్రైవ్‌చేస్తూనే అన్నాడు. "ఆ డెవిల్ గురించి ఇక మాట్లాడకు" కోపంగా కసిరాడు లలిత్.

"బాగుందిరా నీ వరస ..." నవ్వుతూ లలిత్‌ని అతని ఇంటిదగ్గర డ్రాప్ చేసి, వెహికిల్‌నికూడా వదిలి నడుచుకుంటూ తన ఇంటికి వెళ్ళిపోయాడు మురళి.

భయం, భయంగానే రిక్షాలో ఇంటికి చేరింది కర్పూరిక.

"ఆదేంటే? జుట్టు అలా రేగిపోయిందేంటి?" కర్పూరిక తల్లి ఖంగారుగా అడిగింది.

"రేగిపోలేదే..." విసుగ్గా చెప్పి బాత్రూములో దూరింది. తల్లి మౌనంగా వూరుకుంది. బాత్రూములోనుండి బయటకు రాగానే తల్లి భోజనానికి పిలిచింది.

"త్వరగా తినెళ్ళి చదువుకో" సౌమ్యంగా హెచ్చరించింది తల్లి. భోంచేసి ముగ్గురూ పుస్తకాలు పట్టుకొని కూర్చున్నారు. కానీ... చిన్నపిల్ల శిల్ప ఒక్కతే చదువుమీద మనస్సును లగ్నం చేయగల్గింది. మిగతా ఇదరి ఆలోచన్లు వేరేచోట్ల వున్నాయి. అయితే ఆ ఇద్దం ఆలోచన్లకు 'కేంద్రబిందువు' ఒకటేనని వాళ్ళకు తెలియదు.

* * * *

"ఒసే, కర్పూరీ! ఈరోజేనట ఎలక్షన్స్‌లో పోటీచేసే అభ్యర్థులు నామినేషన్స్ దాఖలు చేసేది" గేటులోకే ఎదురొస్తూ హుషారుగా చెప్పింది సుమలత.

"అలాగా!" అని వూరుకుంది కర్పూరిక.

"ఏమిటీ అంత నీరసంగా పలుకుతున్నావ్? ఎంత హుషారుగ్గా వుండాలి?" నవ్వుతూ అంది.

"మనకెందుకొచ్చిన గొడవే? మనమేమన్నా పోటీ చేస్తున్నామా?" విసుగ్గా అంది.

"మనం పోటీ చేయకపోతే ఉత్సాహంగా వుండకూడదా? ఎంత సందడి! ఎంత అల్లరి! ఓహ్!" సంబర పడుతూ అంది. నవ్వుతూ చూసింది సుమలతను.

"మరో ముఖ్య విషయమే కర్పూరీ! లలిత్ ప్రెసిడెంట్‌గా పోటీ చేస్తున్నాడట. ఆ మురళీమో సెక్రటరీగానట. ఇకచూస్కో నా సామిరంగా..." హుషారుగా 'ఈల' వేసింది సుమలత.

"ఛా....! నోర్మూసుకో! ఆ ఈల వెయ్యొద్దని నీకెన్నిసార్లు చెప్పాను? ఒకటీ ఆడ లక్షణం లేదు!" చనువుగా కసురుకుంది కర్పూరిక.

"ఆడలక్షణం లేకపోయినా.... ఆడతనం పుష్కలంగా వుందికదా!" చిలిపిగా తన ఎత్తయిన గుండెల్ని చూపిస్తూ అంది సుమలత. "ఛీ...ఛీ....! బొత్తిగా సిగ్గు లేకుండా చస్తున్నావ్!" తిడుతూ, క్లాసు రూములోకి నెట్టుకొచ్చింది.

క్లాసులో కూడా ఎవరి నోటి వెంట విన్నా, ఎలక్షన్స్ సంగతే! అందులోనూ లలిత్ 'ప్రెసిడెంట్' గా పోటీ చేయటం వలన, ఆ ఎలక్షన్స్‌కి అంత ప్రాధాన్యత వచ్చినట్లు గ్రహించింది కర్పూరిక.

సరిగ్గా అప్పుడే ఆమె ఊహించని విధంగా అక్కడకు లలిత్, అతని ఫ్రెండ్స్ వచ్చారు. వాళ్ళు రావటం చూసి ముఖం చిట్లించుకుంది కర్పూరిక. అతనికి తగిలిన గాయాలింకా పూర్తిగా మానలేదు. ఆ గాయాల్ని చూడగానే రాత్రి తనకు ఎదురైన



దుర్ఘటనను తలుచుకోగానే కర్పూరిక మనసు ఒక్క క్షణం మెత్తబడింది. కాని మరు క్షణమే ఆమె మనస్సులో ఏదో ప్రవేశించింది.

చప్పున అక్కడినుండి వెళ్ళబోయింది. "ప్లీజ్! కర్పూరికా! వెళ్ళిపోకండి! ఒక్క నిమిషం ఓపిక పట్టండి! నేను ప్రెసిడెంటుగా పోటీ చేస్తున్న సంగతి మీకు తెలిసే వుంటుంది అవునా కళ్యాణిగారూ?" మర్యాదగా అడిగాడు లలిత్.

"తెలుసండీ; మేమే మిమ్మల్ని అభినందించటానికి రావాలనుకుంటున్నాం; మీరే వచ్చారు" అతన్ని అభిమానంగా చూస్తూ చెప్పింది కళ్యాణి. 'మేమే' అని చెప్పినందుకు కర్పూరికకు కోపం వచ్చి, కళ్యాణి వైపు గుర్రుగా చూసింది.

"మీ అందరి ప్రోత్సాహంతోనే నేను రంగంలోకి దిగవల్సి వచ్చింది. కనుక మీరంతా నా విజయానికి కృషి చేయమని సవినయంగా కోరుకుంటున్నాను. చేస్తారుకదూ!" కర్పూరికవైపు చూస్తూ గమ్మత్తుగా నవ్వాడు. ఆ నవ్వు చూసి మనస్సులో తిట్టుకుంది కర్పూరిక.

"అలాగేనండీ; తప్పక మీ విజయానికి కృషిచేస్తాం. మీరు ధైర్యంగా వుండండి" నవ్వుతూ చెప్పింది కళ్యాణి.

"మీరు గెలిస్తే ఏంచేస్తారు?" సుమలత అడిగింది.

"మీరేమిచేయమంటే అదే" నవ్వుతూ చెప్పి అక్కడినుండి వెళ్ళిపోయాడు లలిత్ మిత్రబృందం అతన్ని అనుసరించారు.

"ఇక పదండి" కసురుకుంది కర్పూరిక. "నేను శశిధర్‌నే సపోర్ట్ చేస్తాను" కర్పూరికవైపు ఓరగా చూస్తూ అంది సుమలత, కళ్యాణి చివ్వున తలత్రిప్పి సుమలత వైపు కోపంగా చూసింది. కర్పూరిక మౌనంగా వూరుకుంది.

"నీ అమూల్యమైన ఓటు పోయినంత మాత్రాన అతనేమీ ఓడిపోడులే" వ్యంగ్యం చేసింది కళ్యాణి. గమ్మత్తుగా నవ్వుతూ "నువ్వో కర్పూరీ?" కల్యాణి అడిగింది. సుమలత కళ్యాణివైపు విసురుగా చూసింది.

"ఆ వెధవ పాలిటిక్స్ గురించి నన్నడక్కు" చిరాగ్గా చెప్పింది. మనస్సులో నవ్వుకుంది కళ్యాణి. సుమలత మొహం మాడిపోయింది.

"ఆఁ బుద్ధిగా ఉండవే!" నవ్వుతూ అంది కళ్యాణి. ఎవరి ఆలోచన్లతో వారు ఇళ్ళకు చేరారు.

"అక్కా! మీ కాలేజీలో ఎలక్షన్స్ జరుగుతున్నాయా? ఆరోజు నిన్ను పలకరించారే..., ఆ లలిత్‌గారుకూడా పోటీ చేస్తున్నారటగా! నేనుకనుక మీ కాలేజీ స్టూడెంట్‌నైతే ఏంచక్కా ఆ లలిత్‌గారినే సపోర్ట్ చేసేదాన్ని" ఉత్సాహంగా మాట్లాడింది కావ్య.

* * *

ఎలక్షన్స్ గొడవ అయ్యాక, కాస్త చదువులో పడ్డారందరూ. ఒకరోజు-సుమలత ఖంగారుగా కర్పూరిక దగ్గరకు పరిగెత్తుకొచ్చి -"కర్పూరీ -! లలిత్‌ని ఎవరో కొట్టారట; దెబ్బలు తగిలాయట - మన కాలేజి వాళ్ళంతా చూడటానికి వెళ్తున్నారు"

చెప్పింది.

"పిచ్చి వేషాలు వేస్తుంటే తన్నకేమి చేస్తారు?" కసిగా అంది. "నువ్వు చెప్పింది కూడా కరెక్టే!" చిన్నగా అని ఇంటికి వెళ్ళిపోయింది.

ఆ మరునాడు కాలేజీలో ఇంకా అసెంబ్లీ ప్రారంభము కాలేదు. అందు వలన గుంపులు, గుంపులుగా నుంచొని కబుర్లు చెప్పుకుంటున్నారు. అందరూ ఎక్కువగా లలిత్ గురించిన కబుర్లే చర్చించు కుంటున్నారు. సుమలత, కళ్యాణి ఇంకా కాలేజీకి రాలేదు. కర్పూరిక ఒక్కతే ముందు వచ్చింది, కళ్యాణి కూడా ఒక పది నిమిషాల కొచ్చింది.

కళ్యాణి రాగానే ఒకమ్మాయి ఆత్రంగా పరిగెత్తుకొచ్చి "కళ్యాణీ! లలిత్‌ని నువ్వు చూసొచ్చావా? పాపం! ఎవరో బాగా కొట్టారటగా?" సానుభూతిగా అంది.

"అవును" బాధగా అంది. "ఎవరో అమ్మాయి విషయంలో... అలా ఘర్షణ పడ్డారని విన్నాను" అప్పుడే అక్కడకు వచ్చిన సుమలత అంది. సుమలత వైపు కోపంగాచూస్తూ... "పచ్చ కామెర్ల రోగికి లోకమంతా పచ్చగానే వుంటుంది. అతనెప్పుడో మానవత్వంతో రౌడీల బారినుండి ఒక అమ్మాయిని రక్షించాడు. ఆ కక్ష పెట్టుకొని వాళ్ళు ఒంటరిగా వెళ్తున్న లలిత్‌ని కొట్టారు. ఆ అమ్మాయి వలన అతనింత నష్టపోతే కనీసం ఆ అమ్మాయి కృతజ్ఞతలు తెలియచేయకపోగా... అనం దిస్తున్నదట" కసిగా అంది. కర్పూరిక ఉలిక్కి పడింది.

"అదేం అన్యాయం?" కళ్యాణిని అడిగిన ఆ అమ్మాయి అంది.

"అదే న్యాయంమరి! అహంకారంతో కళ్ళు మూసుకుపోతుంటే న్యాయం గురించి ఎలా తెలుస్తుంది? ఆరోజు దైవంలా అతనాదుకోకుండా వుంటే, తిక్క బాగా కుదిరేది. ఆ రౌడీల చేతుల్లో ఎంగిలి విస్తరాకులా అయ్యేది బ్రతుకు. అహం కారం అంతా బాగా అణిగేది. ఆ పిచ్చిలలిత్ రక్షించి, పైపెచ్చు మాటలు పడ్డాడు. ఇప్పుడు దెబ్బలూ తిన్నాడు" కసిగా అంది కళ్యాణి.

"ఏమన్నదట?" మరలా సందేహంగా అడిగింది ఆ అమ్మాయి.

"ఏమంటుంది? అతనే ముందు రౌడీలను పంపించి ఆ తర్వాత వచ్చి రక్షించి నట్లు నాటకమాడాడని దూషించిందట. ఈ వెధవ సినిమాలుచూసి, అతనుకూడా సిని మాలోలాగా తన ప్రేమను పొందటానికి వేసిన ప్లానని భావించింది. ఆతనికేంఖర్మ? సినిమా ట్రిక్స్ ఉపయోగించటానికి. ఇక ఆమెకంటే అందగత్తెలే లేరావేం ఈ ప్రపంచంలో?" హేళనగా అంది.

కళ్యాణి మాటలకు కర్పూరిక ముఖం రక్తం లేనట్లు పాలిపోయింది. గుండెల్లో ఏదో అలజడి ప్రారంభమైంది. వాళ్ళ ఎదురుగా నిలబడే శక్తి లేనట్లు, మౌనంగా క్రింద కూలబడి, పుస్తకం తిరగేస్తున్నట్లు నటించింది.

"ఏమిటి? కర్పూరిక ఏమీ మాట్లాడటంలేదు?" ఆ అమ్మాయి అంది "ఇలాంటి కబుర్లంటే దానికి తలనొప్పిలే! అందులోనూ నేను మాట్లాడుతుంటే మహా



చిరాకు" కళ్యాణి మాటల్లో హేళన ధ్వనించింది.

"స్టాపిట్!" అరిచింది కర్పూరిక. "నీకు, నీ చదువుకు అంతరాయం కల్గు తుందనుకుంటే క్లాసు రూములోకెళ్ళి చదువుకో! ఇది కాంపౌండ్" నిర్లక్ష్యంగా అంది కళ్యాణి. కళ్యాణివైపు కోపంగా చూసి, స్పీడుగా నడుచుకుంటూ వెళ్ళింది క్లాసు రూములోకి.

"ఆ అమ్మాయి కర్పూరికా ఏమిటి?" కుతూహలంగా అడిగింది సుమలత. సుమలతవైపు గమ్మత్తుగా చూస్తూ... "కాదు! మన కర్పూరిక అంత మూర్ఖురాలనా ఏమిటి నీ ఉద్దేశం? ఎవరో డి.ఎస్.పి. కూతురట ఆ అమ్మాయి" చెప్పింది కళ్యాణి. "డి.యస్.పి. కూతురా?" నమ్మలేనట్లు చూసింది సుమలత.

"అవును!" ఒత్తి పలికి అసెంబ్లీకి దారితీసింది. దిమ్మెర పోయినట్లు అయింది సుమలత. "మరో గమ్మత్తు ఏమిటంటే?... లలిత్‌కి ఆ అమ్మాయంటే తగని యిష్టమట. ఎలాగైనా ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాడని కూడా విన్నాను." అలాంటి షాక్ న్యూస్ చెప్పి, నిశ్చింతగా నుంచున్నది కళ్యాణి. సుమలత దిమ్మెరపోయి, పిచ్చిచూపులు చూడసాగింది.

* * * *

ఆరోజు కాలేజీ 'ఇనాగరేషన్' ఫంక్షన్. అందరూ ఎంతో సంబరంగా తిరుగు తున్నారు. అక్కతో ఆ ఫంక్షన్‌కి తనుకూడా రావాలని చాలా రోజులనుండి సంబర పడుతున్నది కావ్య. కానీ... పాపం! సరిగ్గా ఆ టైముకు నూటనాలుగు డిగ్రీల జ్వరంతో బాధపడుతూ మంచంలోనే ఉండిపోవల్సి వచ్చింది. అందువలన కర్పూ రిక ఒక్కతే వచ్చింది.

చీఫ్‌గెస్ట్, మరికొందరు ఆహ్వానితులు సరియైన టైముకే రావడంతో, ఫంక్షన్ చాలా ఉత్సాహంగా ప్రారంభమైంది. మొదట చీఫ్‌గెస్ట్ ఉపన్యాసం, ఆ తర్వాత స్టూడెంట్స్ యూనియన్ లీడర్సు పరిచయం... ఆ తర్వాత ప్రిన్సిపాల్‌గారు కాలేజీ అభివృద్ధి గురించి నాలుగు ముక్కలు మాట్లాడటం, ఇదంతా జరిగిపోగానే అందరూ స్టేజీదిగి వచ్చారు.

వెంటనే సాంస్కృతిక కార్యక్రమాలు మొదలయ్యాయి. అందరూ ఉత్సా హంగా తిలకిస్తున్నారు. కళ్యాణి భరతనాట్యం వేయబోతున్న ఒకమ్మాయికి మేకప్‌లో సహాయపడటానికి గ్రీన్ రూములోకి వెళ్ళింది. ఇకపోతే సుమలత ఆరోజు ఫంక్షన్‌కి రాలేదు. ఎందుకని రాలేదో కర్పూరికకూ అర్థం కాలేదు, కళ్యాణికీ అర్థం కాలేదు.

క్లాస్‌మేట్స్ ప్రక్కన కూర్చొని చూస్తోంది కర్పూరిక. ప్రక్కన ఫ్రెండ్స్ ఇద్దరూ లేకపోవటం ఏదో వెలితిగా వుంది. సరదాగా కబుర్లు చెప్పుకుంటూ చూస్తున్నా రందరూ. కానీ... కర్పూరిక మౌనంగా చూస్తోంది. అప్పుడప్పుడూ కాస్త గొడవ పడినా ప్రక్కన కళ్యాణి వుండి సరదాగా మాట్లాడుతుంటేనే ఎంతో బాగుంటుంది కర్పూరికకు. ఆరోజు ఇద్దరూ లేకపోవటంతో చాలా 'డల్‌గా' వుంది

బాగా చివరి లైన్లదగ్గర కూర్చుంది కర్పూరిక. ఆ వెనుక అబ్బాయిలు నిల బడి చూస్తున్నారు. వాళ్ళకు కూర్చునే ప్లేసులేక నిలబడి చూస్తున్నారు. ప్రోగ్రామ్స్ చూస్తూ, సరదాగా జోక్స్ వేసుకుంటూ ఆనందిస్తున్నారు వాళ్ళు. అక్కడినుంచి లేచి వెళ్ళి ముందు కూర్చోవాలని చూసింది. కానీ ... ఎక్కడా ప్లేస్ కన్పించక వూరు కుంది. ఎందుకో ప్రక్కకు తల తిప్పి చూసిన కర్పూరికకు లలిత్ ఫ్రెండ్స్ కొస్త దూరంలో నుంచొని కన్పించారు. వాళ్ళు తననే గమనిస్తున్నట్లు ఫీలయింది. "మరి ఆ మహానుభావుడెక్కడ ఊరేగుతున్నాడో?" మనస్సులో కోపంగా అనుకుంది.

"ఎక్కడ ఊరేగితే తనకెందుకు? అసలైనా అస్తమానం అతని ఊసెందుకు తనకు?" తనను తనే విసుక్కుంటూ ప్రోగ్రామ్ చూడటంలో నిమగ్నమైంది కర్పూ రిక.

ఇంతలో సడన్‌గా కరెంట్ ఫెయిలయింది. చుట్టూ గాడాంధకారం. "అమ్మో! కరెంటు పోయిందే..." అని అందరూ అనుకునేలోపే .... ఏదో 'కలకలం' బయల్దే రింది. ఉన్నట్లుండి ఆ వాతావరణమంతా ఒక్కసారిగా మారింది. అరుపులు, ఆర్త నాదాలు, కేకలు ... ఆ ప్రాంతమంతా ప్రతిధ్వనించాయి. వచ్చిన అతిధులుకూడా ఆ భీభత్స వాతావరణానికి భయకంపితులయ్యారు. ఎవరో కావాలనే కరెంట్ ఫెయిల్ చేశారని అర్థమైంది.

కర్పూరికకూడా ఖంగారుగా ఆ చీకట్లో పరిగెత్తుతూంది. ఒక బెంచీ అడ్డొచ్చి తూలి పడింది మరలా. ఇంతలో ఎవరో కర్పూరిక మొహంమీద పెన్‌టార్చి వేసి, ఆమె పైకి లేవటానికి సాయపడ్డారు.

"కమాన్! త్వరగా అవతలికి రండి! ఇక్కడుండటం ప్రమాదంగా అన్పి స్తోంది" ఆ వ్యక్తి ఖంగారుగా కర్పూరిక చేయి పట్టుకొని అవతలకి పరిగెత్తాడు. అంత భయంలోనూ, అంత ఖంగారులోనూ, ఆ స్వరం విని నిటారుగా అయింది.

"ప్లీజ్ కర్పూరికా! సందేహించకండి. ఇది యోచన చేసే సమయం కాదు. మృగాల్లా ప్రవర్తిస్తున్నారు. ఈ చీకట్లో ఎవరినీ కంట్రోల్ చేయలేం. ఇది ఎవరో కావాలనే చేసిన దుర్మార్గం. ప్లీజ్! నా చేయి పట్టుకొని త్వరగా పరిగెత్తండి!" ప్రేమగా, ప్రాధేయపూర్వకంగా, వేడికోలుగా హెచ్చరించాడు లలిత్.

"భగవాన్! ఇటువంటి సమయంలోకూడా ఇతను తనను వదలలేదే?" మన స్సులో అనుకుంటూ "నన్ను వదలండి! నా చేయి ముట్టుకోకండి! మీరంటే నా కసహ్యం .... ! ఇదంతా మీరే .... మీరే కావాలని చేశారు. మీకు ఓటు వేయలేదన్న కక్షతో ఈ అకృత్యానికి పాల్పడ్డారు. ఐ హేట్ ... యూ ... ఐ హేట్...." యూ ఒక ప్రక్క రోదిస్తూనే నిందించింది.

"ఉష్ ... ! నోర్మూసుకొని నావెంట రండి. ఇదంతా ఆ శశిగాడి దుర్మార్గం. ఎవరు ఎవరిని ఏమిచేస్తున్నారో తెలియని విధంగా పశువుల్లా ప్రవర్తిస్తున్నారు. ఎలా కంట్రోల్ చేయాలోకూడా అర్థంగావటంలేదు. మీరు గుర్తుకు రాగానే భయంతో ఇలా



పరిగెత్తుకొచ్చాను. ప్లీజ్! నన్ను విశ్వసించి అలా దూరంగా వెళ్దాం పదండి. క్విక్!"

"వదులు దుర్మార్గుడా! వదులు. నీదంతా నాటకం ... నన్నొదులు" కర్పూ రిక పిచ్చిపట్టిన దానిలా ఏకవచన సంబోధనలోకి మారింది. ఆ విషయం గ్రహిం చాడు లలిత్. అందుకు కోపం రాలేదుకానీ ...., ఆమె మూర్ఖత్వానికి విపరీతంగా కోపం వచ్చింది.

"వై డు యు ఛాటర్? హోల్డ్ యువర్ టంగ్" ఈడ్చి చెంపమీద కొట్టి ఒక్కలాగు లాగాడు. ఆ ఘర్షణతోనే అప్పటికే కాలేజీ గార్డెన్ వెనక భాగానికి చేరారు. అక్కడికికూడా కాంపౌండ్‌లో జరుగుతున్న గొడవ వినపడుతూనేవుంది.

"యూ ఈడియట్! నన్ను కొడ్తావా?" అతని చేతిని రక్కి పరిగెత్త బోయింది. చప్పున అతను కాలు అడ్డం పెట్టటంతో క్రింద పడిపోయింది. ఆ విసు రుకు అతనుకూడా తూలి ఆమెమీద పడిపోయాడు. అనుకోకుండా ఇద్దరి పెదాలు కలిశాయి. ఆమె శరీర స్పర్శ అతనిని ఉన్మత్తుణ్ణి చేసింది. అతని నిగ్రహమంతా 'ధూళి'లో కల్సిపోయింది. కర్పూరిక ఎంత పెనుగులాడినా లాభం లేకపోయింది. ఆమె మొండితనమే ఆమె జీవితాన్ని సర్వనాశనం చేసింది.

అతని ఆవేశం చల్లారి, కళ్ళు తెరిచేసరికి .... కాలేజీ అంతా వెలుగు కనబడు తోంది! జరిగింది తలుచుకునేసరికి లలిత్ భయంతో వణికి పోయాడు. శవంలా పడి వుంది కర్పూరిక. ఆమె కళ్ళు తెరిచే చూస్తోంది, అయితే .... ఆ చూపుల్లో 'జీవ కళ' లేదు. ఆమె కళ్ళల్లోకి చూడలేకపోయాడు. తలొంచుకొని - "ఐ యామ్ వెరీ సారీ కర్పూరికా! యిట్ యీస్ డన్ యిన్ అడ్వర్‌టెంట్‌లీ ...." బాధగా చెప్పాడు లలిత్.

కర్పూరిక ఒక్క చూపు చూసింది. ఆ చూపుకు లలిత్ దెబ్బతిన్న పిట్టలా విల విల్లాడి పోయాడు.

"ప్లీజ్ కర్పూరికా ...! లేవండి! వీలయినంత త్వరలో ఇక్కడి నుండి బయట పడటం మంచిది." అంటూ చేయందించి లేపాడు. నీరసంతో అడుగు వేయ లేకపోయింది. ఆ స్థితిలో నున్న కర్పూరికను చూస్తూంటే .... లలిత్‌కి తన మీద ఏ నాడూ కల్గనంత జుగుప్స, అసహ్యం కలిగాయి. తనే ఆమె బట్టల్ని, జుట్టుని సవ రించాడు.

"నువ్వు ఎటువంటి శిక్ష విధించినా ... ఆనందంగా భరిస్తాను. ప్లీజ్ ...అలా చూడకు! ఇలా జరుగుతుందని కలలో గూడా అనుకోలేదు. నిజం కర్పూరికా!" వేడి కోలుగా చూశాడు లలిత్.

అసలా మాటలు విననట్లే తూలుతూ నడవ సాగింది కర్పూరిక. "ప్లీజ్ .... కర్పూరికా! అటు వెళ్ళొద్దు. దయచేసి ఈ ఒక్కసారి నా మాటవిను"! కర్పూరిక చేయిపట్టి ఆపాడు. చప్పున నడుము పట్టుకొని ఎత్తి భుజాన వేసుకొని, స్పీడుగా నడిచాడు ఎటువంటి గొడవ చేయలేదు కర్పూరిక.

కాలేజీ వెనక భాగానవున్న పొలాలగుండా మెయిన్‌రోడ్ మీదకుచేరి, అప్పుడు క్రిందకు దించాడు కర్పూరికను.

ఒక ఆటోని పిలిచి, అందులో కర్పూరికను కూర్చోమని చెప్పి, ఆమె కూర్చున్న తర్వాత డ్రైవర్‌కి 'సైగ' చేశాడు.

"దిగు కర్పూరీ!" కర్పూరిక ఇంటిముందు ఆటో ఆగగానే, ప్రేమగా హెచ్చరించాడు లలిత్.

కామ్‌గా ఆటో దిగింది కర్పూరికకూడా. అప్పటికే కర్పూరిక తల్లి, తండ్రులు చెల్లెళ్ళు ఖంగారుగా ఎదురు చూస్తున్నారు.

"తనకు కొంచెం వేడి వేడిగా 'టీ' ఇవ్వండి. నేను రేపు ఉదయాన్నే వచ్చి మీతో మాట్లాడతాను" గంభీరంగా చెప్పి, ఒక్కక్షణం కర్పూరికను ఆర్తిగా చూసి మరలా ఆ ఆటోలోనే వెళ్ళిపోయాడు. ఒకరి నొకరు పిచ్చిచూపులు చూసుకుంటూ నుంచున్నారు. ముందుగా తేరుకున్నది కర్పూరిక నాన్నగారైన శంకరంగారు.

"పదమ్మా!" కూతురి భుజంచుటూ చేయివేసి లోపలకు నడిపించుకెళ్ళి తమ బెడ్రూములో కూర్చోబెట్టి ఇవతలకు వచ్చి 'టీ' తయారు చేయమని భార్యను హెచ్చరించారు ఆమె వెంటనే ఆ ప్రయత్నంలో పడిపోయింది.

మంచంమ్మీద వాలిపోయి శూన్యంలోకి చూడసాగింది కర్పూరిక. అప్పుడు ఉప్పొంగాయి ఆమె నయనాలు మహా జలపాతాల్లాగా. కావ్య, శిల్పలు కుతూహలంగా ఆ గదిముందు తచ్చాడటం చూసి, వారిని సున్నితంగా మందలించి ఇవతలకు తీసుకొచ్చింది తల్లి.

భార్య చేతిలోని 'టీ' కప్పు అందుకుంటూ - "ఇదిగో దాన్ని ఎటువంటి మాటలతో విసిగించకండి! రాజారావుగారు ఫోన్ చేసిన విషయం పొరబాటునకూడా దానికి తెలియనివ్వకండి. ఏం జరగనట్లే ప్రవర్తించండి!" సీరియస్‌గా హెచ్చరించి 'టీ' కప్పుతో కూతురి గదిలోకెళ్ళారు శంకరం.

తండ్రిని చూసి చప్పున కళ్ళు తుడుచుకుని సరిగ్గా కూర్చుంది. "'టీ' త్రాగి రెస్ట్ తీసుకోమ్మా! బాగా వర్రీ అయివుంటావు" లాలనగా కూతురి తల నిమిరి 'టీ' కప్పు చేతికందించి ఇవతలకొచ్చేశారు.

తెల, తెల వారుతుండగాతలుపుల మీదఎవరో చప్పుడు చేస్తున్నట్లనిపించి, అనుమానంగా లేచి వెళ్ళి తలుపులుతీశారు కర్పూరిక నాన్నగారు శంకరంగారు. ఎదురుగా ఎన్నో లంఖణాలు చేసిన వాడిలా నిలబడివున్నాడు లలిత్. అంతకు ముందు అతన్నెప్పుడూ చూడకపోయినా, రాత్రి కర్పూరికను వదిలి వెళ్ళినప్పుడు చూడటం వలన, వెంటనే గుర్తుపట్ట గలిగారు. ఆ సమయంలో అతనలా రావటం ఏదో అనుమానాన్ని 'భయాన్ని' కల్గించిందాయనలో.

"రండి" ... ప్రక్కకు తప్పుకుంటూ, ఆహ్వానించారాయన. "నేను మీ



కంటే బాగా చిన్నవాడ్ని. మన్నించండి!" నమ్రతగా పలికి, ఆయన వెంట లోపలకి నడిచాడు. ఆ అలికిడికి కర్పూరిక తల్లికూడా లేచింది. కర్పూరిక నిద్రపోనేలేదు. అనీజీగావుండి, లేచి హాల్లోకి వచ్చింది. సరిగ్గా అప్పుడే లోపలకి వస్తున్న లలిత్‌ని చూడగానే ఆమెలో ఆవేశం బుసలు కొట్టింది! కక్ష, కార్పణ్యాలతో, నిలువెల్లా కంపించి పోయింది.

"యూ ... ఈడియట్ ... ! నువ్వా ... ?నువ్వు...ను ... వ్వు....ఇక్కడికెందుకొచ్చావ్? ఇంకా ఏం సర్వనాశనం చేయాలని దాపురించావ్? పో ...! వెళ్ళిపో!" పిచ్చి పట్టిన దానిలా అరిచింది. ఆ గోలకు కావ్య, శిల్పలు కూడా నిద్ర మొహాలతో అయోమయంగా చూడసాగారు.

లలిత్ స్థిరంగానే నిలబడి వున్నాడు. అతనేమాత్రం చలించినట్లు కన్పించలేదు.

"ఫస్ట్ యు గెటవుట్! గెటవుట్" అరుస్తూ, అతన్ని సమీపించి రెండు చేతులతో అతని మెడను గట్టిగా బిగించి, పిసకసాగింది. ఏమాత్రం అడ్డు చెప్పకుండా పళ్ళబిగువున బాధను ఓర్చుకుంటూ ... మౌన మునిలా నిలబడ్డాడు లలిత్.

కర్పూరిక తల్లిదండ్రులు, కావ్య ఖంగారుగా కర్పూరికను సమీపించి "ఇదేం పని తల్లీ?" అంటూ ఆపారు. ముగ్గుర్నీకూడా నెట్టిపారేసి, మరలా లలిత్ గొంతు పట్టుకుంది. ఈసారికూడా ఏమాత్రం తొణక్కుండా నిల్చున్నాడు లలిత్. "శిక్ష విధించమన్నట్లు" తల వంచి నిల్చున్న అతన్ని చూస్తుంటే కర్పూరిక తల్లిదండ్రులకు చాలా ఆశ్చర్యం వేసింది.

అక్క ప్రవర్తన చాలా వెగటుగా అన్పించింది కావ్యకు. అతనివైపు దిగులుగా చూసింది.

"కర్పూరీ! ముందతన్ని వదులు." రెక్కపట్టి బలంగా ఒక్కలాగు లాగారు కర్పూరిక నాన్నగారు. "నన్నాపకండి నాన్నా! ఈ పశువును చంపి నేను చావాలి" రౌద్రంగా వుంది కర్పూరిక అవతారం.

"నోర్ముయ్!" కర్పూరిక చెంపమీద కొట్టారు శంకరం.

"నా ... న్నా!" కర్పూరిక కళ్ళలో ఆశ్చర్యం, బాధ! ఆ దెబ్బ తనకే తగిలినంతగా విలవిల్లాడిపోయాడు లలిత్.

"ప్లీజ్! ఆమెనేమీ అనకండి. తప్పంతా నాదే, ఆమె బాధ తీరిపోయేదాకా నన్ను చిత్రవధ చేయనివ్వండి" వేదనగా పలికాడు లలిత్.

"మీరంత మెతగ్గా ఉండబట్టే ఆమె అట్లా ఆడుతోంది" కోపంగా అంది కావ్య. కావ్యవైపు అందరూ విస్తుపోయి చూశారు.

"ఏమిటే? నువ్వు కూసేది!" చెల్లెలిమీదకు చేయెత్తింది కర్పూరిక. "మర్యాదగా దించు" గర్జించింది కావ్య. "కావ్యా!" ఆశ్చర్యంతో గొణిగాడు లలిత్.

"నువ్వు లోపలికిరా బాబూ!" లలిత్‌ని చప్పున అంతవరకూ కర్పూరిక

పడుకొనివున్న గదిలోకి లాగి తలుపులు బిగించారు కర్పూరిక నాన్నగారు. దిమ్మెర పోయినట్లు చూసింది కర్పూరిక.

రాత్రి కావా

లని నేనలా ప్రవర్తించలేదు. లోగడకూడా ఆమెనెప్పుడూ విపరీతంగా ప్రేమిస్తూ వచ్చానేతప్ప, ద్వేషించలేదు. నేనామెపట్ల అనుచితంగా ప్రవర్తించాననటానికి ఒక్క కారణం చూపమనండి. అందుకామె ఏ శిక్ష విధించినా ఆనందంగా భరిస్తాను. అంతే కాని... నన్ను ... నా ప్రేమనుమాత్రం కించ పరచవద్దని చెప్పండి. నేను రెండు చేతులూ ఎత్తి ప్రార్థించేదదే..."

లలిత్ గొంతులోని బాధను, ఉద్వేగాన్ని చూసి చలించిపోయారు కర్పూరిక నాన్నగారు. అతను ఎవరి కుర్రాడో తెలిశాక, మరీ విచలితులయ్యారు. అంత ధన వంతుల కుర్రాడై వుండికూడా, తను అనుకోకుండా చేసిన తప్పుకు అలా క్షమాపణలు కోరుతున్నాడంటే ఆయనకెంతో ఆశ్చర్యంగానూ, ఆనందంగానూ వుంది. "ఈ రోజుల్లో లలిత్‌లాంటి కుర్రాళ్ళు అసలుంటారా ?" అనే అనుమానం వచ్చిందాయనకు.

బిడ్డ అదృష్టవంతురాలనే చెప్పాలి. రాత్రి ఆ సమయంలో నువ్వు కాకుండా వేరే ఇంకెవరైనా అయితే మా ఖర్మ ఎలా ఉండేదో ? ఊహించటానికే భయంగా వుంది. అది నీపట్ల ఎందుకంత మూర్ఖంగా బిహేవ్ చేస్తున్నదో నాకూ అర్థంగావటంలేదు ? దాని మనస్తత్వం ఏమిటో ఒక్కోసారి తల్లిదండ్రులమైన మాకే తెలియదు. నేను లాల నగా నచ్చజెప్పి చూస్తాను. ఎందుకంటే ? ఇది .... దాని భవిష్యత్తుకు సంబంధించి నది కదా ?" గంభీర స్వరంతో అన్నారు.

"మీ సహృదయతకు ఎంతో కృతజ్ఞుడ్ని. ఒక ఆడపిల్ల తండ్రిగా మీ నోటి నుండి ఎన్ని దూషణలు వినవల్సి వస్తుందోనని భయపడుతూ వచ్చాను. అంతేకాదు, మీరేశిక్ష విధించినా భరించటానికికూడా సిద్ధపడే వచ్చాను. కానీ .... మీ మంచితనం నన్ను కదిలించి వేస్తోంది" బొంగురు స్వరంతో చెప్పాడు లలిత్.

లలిత్ మాటలకు ఆయనలోని పితృవాత్సల్యం ఉప్పొంగింది. "బాబూ !" గద్గద స్వరంతో లలిత్‌ని ఆలింగనం చేసుకున్నారు. ఇద్దరికళ్ళూ చెమ్మగిల్లాయి.

"ఇక వస్తానండీ ! నా అదృష్టాన్ని మీ చేతుల్లో పెడుతున్నాను" దిగులుగా చెప్పి బయల్దేరాడు లలిత్. తలుపులు తీసిన చప్పుడు వినపడగానే త్రుళ్ళిపడ్డారు తల్లీ కూతుళ్ళిద్దరూ. అతనివైపు చూడటమే మహాపాపమన్నట్లు తల ప్రక్కకు తిప్పుకుంది కర్పూరిక. లలిత్ హృదయం గిలగిల్లాడింది.

పూర్తిగా తెల్లవారగానే కర్పూరిక నాన్నగారు స్నానంచేసి, కాఫీ త్రాగి, బయ ల్దేరారు. ఆయన కాళ్ళు కళ్యాణి ఇంటివైపు దారితీశాయి.

"అసలీపని ఎవరు చేసి వుంటారమ్మా ?" కళ్యాణివైపు చూస్తూ అడిగారు కర్పూరిక నాన్నగారు.



"ఇంకెవరు ? ఆ శశిగాడు, వాడి ముఠాయే చేసి వుంటుంది. ఎలక్షన్స్‌లో వాడు గెలవలేదన్న కోపంతో ఈ ఘాతుకానికి తలపడ్డాడు. పైపెచ్చు లలిత్‌మీద నేరం మోపుతున్నాడట. కరెంట్ రాగానే పోలీస్ స్టేషన్‌కి 'రిపోర్ట్' చేశారు ప్రిన్సి పాల్. పోలీసులు వెంటనే ఎంక్వయిరీకి వచ్చారు. అప్పటికే కొన్ని జీవితాలు బుగ్గి పాలయ్యాయి" వేదనగా చెప్పింది కళ్యాణి.

"ఎవరినీ అరెస్ట్ చేయలేదా ?" కర్పూరిక నాన్నగారు సందేహంగా అడిగారు.

"బలమైన ఎవిడెన్స్ లేకుండా వాళ్ళేంచేయగలరు ? కానీ ... దురదృష్టవశాత్తు

అప్పుడక్కడ లలిత్‌గారు లేరు. అనుమానం వారిమీదకు పోయింది. ఆ తర్వాత కొద్దిసేపటికే వారొచ్చారు. ఎక్కడికెళ్ళిందీమాత్రం వారు చెప్పలేదు. నేనప్పుడే అనుకున్నా ... బహుశా కర్పూరికను ఇంటిదగ్గర డ్రాప్ చేయటానికే వెళ్ళివుంటారని" కళ్యాణి గొంతులో రవ్వంత 'ఈర్ష్య' ధ్వనించింది.

"ఎలా వూహించావ్ ?" కళ్యాణి ముఖకవళికల్ని బాగా పరిశీలిస్తూ అడిగారు.

"అతనెక్కడున్నా .... ఎలాంటి పరిస్థితిలోవున్నా అతని మనస్సులో కర్పూ రికే వుంటుందని నాకు బాగా తెల్సు. అందులోనూ ఆటువంటి ఆపద సమయంలో కర్పూరిక గుర్తురాకపోవడమేమిటి ? ప్చ్ ... కానీ .... ఏంలాభం ? అతనంతగా ప్రేమ చూపిస్తున్నా కర్పూరిక మూర్ఖత్వాన్ని ప్రదర్శించటం నిజంగా చాలా విచా రించదగిన విషయం....."

"నిజంగానాఅమ్మా !" శంకరంగారు సంబరంగా అడిగారు.

"నిజమంకుల్ ! మన కర్పూరిక చాలా మూర్ఖంగా బిహేవ్ చేస్తోంది. అతని

కోసం ఎంతమంది ఆడపిల్లలు వల పన్నారో, ఎంతమంది మనస్సులోనే గుప్తంగా ఆరాధిస్తున్నారో, కర్పూరిక గ్రహించివుంటే అలా బిహేవ్ చేయదు. గ్రహించికూడా అలా మొండిగా బిహేవ్ చేస్తున్నదని నా అనుమానం. ఎందుకంత అకారణంగా అతన్ని ఈసడించుకుంటున్నదో బుర్ర బద్దలు చేసుకున్నా నాకర్థంగావటంలేదు" బాధగా పలికింది కళ్యాణి.

* * * *

శంకరంగారు ఇంట్లోకెళ్ళబోతుంటే ప్రక్కింటి రెడ్డిగారు –"ఏమిటండీ... ?

రాత్రి మీ అమ్మాయి చదువుతున్న కాలేజీలో ఏదో 'ఘోరం' జరిగిందట. అందరూ చెప్పుకుంటున్నారు" క్యూరియాసిటీగా అడిగాడు. కొంతమందికి ఇటువంటి విషయా లలో చాలా ఉత్సాహం ! ప్రక్కవాళ్ళు సమస్యల వలయంలో ఇరుక్కుపోయి నరక యాతన అనుభవిస్తుంటే ... అది చూసి వినోదించటం ఆదొక 'హాబీ'గా పెట్టు కుంటారు. ఆవతలివాళ్ళ కళ్ళు రక్తాన్ని స్రవిస్తుంటే వీళ్ళ అంతరంగాలు పరవశించి పోతుంటాయి. ఆ కోవకు చెందిన వ్యక్తే రెడ్డిగారు కూడా.

"అవునండీ !" అని ముభావంగా లోపలకు తప్పుకోబోయారు శంకరం.

"మన అమ్మాయి క్షేమంగా చేరిందికదా !" ప్రేమ, ఆదుర్దా ... నటించాడు.

ఆ. అమ్మాయి చాలా ముందేవచ్చింది! చెప్పి లోపలకు వచ్చారు. ఆలా అబద్ధ మాడటం ఒక ఆడపిల్ల తండ్రిగా ఆయన బాధ్యత. అంతకంటే ఏ తండ్రి అయినా ఏం చెప్పగలడు ?

ఎదురొచ్చిన భార్యతో -" అమ్మాయి మొహం కడుక్కొని కాఫీ త్రాగిందా?" గంభీరంగా అడిగారు. 'కాఫీయా ? దాని బొందా ?' కావ్య అంటుంటే తేలిగ్గా కొట్టే శాము గానీ ... దానంత మొండి ఘటం ఈ పపంచములో మరొకటుండదని అన్పి స్తున్నదండీ !

కళ్యాణి చెప్పినదంతా నిజమేననిపించింది. "తమాషా ఏమిటోగాని ?" ఆయనకసలు లలిత్ మీద కోపం రావటంలేదు. ఎందుకని రావటంలేదో కూడా ఆయనకీ అర్థంగావటంలేదు. బహుశా, చేసిన తప్పును తనంతట తనేవచ్చి స్వయంగా ఒప్పు కోవటం వలన కావొచ్చు !

అందువలనే భార్య చెప్పిన మాటలు విని ఆయన మండిపడ్డారు.

"ఏదది ?" కోపంగా అడిగారు.

"బాత్రూములో స్నానం చేస్తోంది" బెంబేలు పడుతూ చెప్పింది కర్పూరిక తల్లి శాంతాదేవి. పచార్లుచేస్తూ తిరిగారు శంకరంగారు.

కూతురు స్నానంచేసి రాగానే గదిలోకి పిలిచి తలుపులు బిగించారు. మూసు కున్న ఆ తలుపులవైపు శాంతాదేవి, కావ్య, శిల్పలు భయం, భయంగా చూడసాగారు.

"అమ్మ చెబుతున్నది నిజమేనా ?" కర్కశంగా అడిగారు. ఆయన కూతు రితో అలా మాట్లాడటం అదే మొదటిసారి. తల వూపింది కర్పూరిక.

"నీకెంతధైర్యం ? మతి వుండే మాట్లాడుతున్నావా ?" కోపంగా అన్నారు.

"మతి ఇంకా పోలేదుకనుకనే ఒక దుర్మార్గుణ్ణి చట్టానికి అప్పగించాలనుకుంటు న్నాను నాన్నగారూ !" ఏమాత్రం తొణక్కుండా చెప్పింది కర్పూరిక.

"నోర్మూయ్ ! అతన్ని చట్టానికి అప్పగించిన తర్వాత నీ గతి ఏమవుతుందో ఆలోచించావా ?" మాట్లాడలేదు కర్పూరిక.

"మాట్లాడవేం ?" శంకరంగారు రెట్టించారు కూతుర్ని. తండ్రివైపు గమ్మ త్తుగా చూస్తూ "ఏమీకాదు !" నవ్వుతూ అంది.

"ఏమీ ఎందుకు కాదు ? నీ బ్రతుకు కుక్కలు చింపిన విస్తరవుతుంది. నీ లాంటి దౌర్భాగ్యురాలికి జన్మనిచ్చినందుకు మేము ఆ అవమానం భరించలేక, ఏ నది లోనో దూకి చావాల్సి వస్తుంది. ఇక ఆ ఇద్దరాడపిల్లలు జీవితాంతము నీకు పడే ఏడ వాల్సి వస్తుంది. నువ్వు మాత్రం బండరాయిలా అందరి ఆనందాన్ని హరించి, నిత్తే పంలా బ్రతుకుతావ్" కసిగా అన్నారు.

కర్పూరిక తండ్రివైపు విభ్రాంతిగా చూస్తూ -"మీరు ... మీరు ... మీరేనా నాన్నగారూ ఇలా మాట్లాడుతున్నది ?" అడిగింది. ఆమెకు మాటలు కూడా తడ బడ్డాయి.



"ఎందుకంత ఆశ్చర్యం .... ? నేనే మాట్లాడుతున్నాను. నీ అతి తెలివికీ, మూర్ఖత్వానికి, ఎవరైనా ఇలాగే మాట్లాడుతారు."

ఆయనంత కఠినంగా మాట్లాడగలరని ఏనాడూ వూహించని కర్పూరిక నిశ్చేష్టురాలైంది. ఆమె కళ్ళు జల, జల. వర్షించాయి.

* * * *

లలిత్ కర్పూరిక దగ్గరకు ఆశగా బయల్దేరే సమయాన మామ్మ కళ్యాణి విషయం ప్రస్తావించేసరికి నిశ్చేష్టుడయ్యాడు.

"క్షమించుమామ్మా ! కళ్యాణి అంటే నాకలాంటి అభిప్రాయం లేనేలేదు. ఏనాడూ ఆ అమ్మాయినలాంటి దృష్టితో చూడలేదు. కళ్యాణి నాకొక అపురూపమైన మిత్రురాలు. ఆ అమ్మాయి యిష్టపడితే ఆ నోటితో 'అన్నయ్యా' అని పిల్పించు కోవాలని ఉంది" చిన్నగా చెప్పాడు.

మామ్మ చాలా నిరుత్సాహ పడిపోయింది. "అలా దిగులు పడకు మామ్మా ! నీకు కళ్యాణికన్నా అందమైన అమ్మాయిని మనుమరాలిగాతెస్తానుండు !" ఉత్సా హంగా అన్నాడు.

"నిజంగానా ?" అన్నట్లు చూసిందామె. "నమ్ము నమ్ము మామ్మా !" నవ్వుతూ అని వెంటనే కర్పూరిక దగ్గరికి బయల్దేరాడు.

లలిత్‌ని చూడగానే సాదరంగా ఆహ్వానించారు శంకరంగారు, శాంతాదేవి. అతని కళ్ళు కర్పూరికకోసం వెదకటం గమనించి "కూర్చోబాబూ ! అమ్మాయి బాత్రూములో వుంది" ప్రేమగా చెప్పింది కర్పూరిక అమ్మగారు.

శంకరంగారికెదురుగా కూర్చున్నాడు. కావ్య హాలు అవతల నుంచొని లలిత్‌ని దొంగచాటుగా చూస్తోంది ! శంకరంగారు భార్యకు సైగ చేయగానే కాఫీ కప్పుతో తిరిగొచ్చిం దామె. త్రాగాలని లేకున్నా వాళ్ళ సంతృప్తికోసం త్రాగాడు లలిత్.

అతనొచ్చిన విషయం తెలియక బాత్రూమునుండి మామూలుగా హాల్లోకొచ్చింది కర్పూరిక. స్వచ్ఛమైన శ్వేత గులాబీలా వున్న ఆమెను చూడగానే లలిత్ గుండె వేగంగా, చిత్రంగా స్పందించింది. లోగడ ఆమె ముఖం చిట్లించుకోగానే మనస్సు గాయపడి, అవతలి కెళ్ళిపోయేవాడు. కానీ ... ఆ సంఘటన జరిగి, ఇద్దరిమధ్యా ఒక విచిత్రమైన అనుబంధం ఏర్పడిన తర్వాత ఆమె అసహ్యించుకున్నా, తిట్టినా బాధని పించటంలేదు. ఆమె పరాయిగా అన్పించటంలేదు. తన స్వంత మనిషి తనను చనువుగా మందలిస్తున్నట్లు ఫీలవుతున్నాడు లలిత్. ఆనాటిరాత్రి ఆమె 'స్పర్శ' అతని అణువణువునా నిండి పులకరింపజేస్తోంది. ఆమె శరీర మృదుత్వం, గులాబి రంగును అతిశయింపజేసే ఆ చేతులు, తేనెలూరించిన ఆమె అధరాలు, అతడ్ని ప్రతిక్షణం వివశుణ్ణి చేస్తున్నాయి. స్పందించే అతని ఎద తీరాలలో ఎగిసే భావ కెరటాలెన్నెన్నో .... ?

అతనినక్కడ సడన్‌గా చూడగానే సర్పద్రష్టలాగా ఆగిపోయింది కర్పూరిక. ఎందుకో తెలియదు గానీ, లలిత్ లేచి నిలబడ్డాడు. అతనెప్పుడైతే లేచి నిలబడ్డాడో, అప్పుడే చివ్వున వెనుదిరిగింది కర్పూరిక.

"ప్లీజ్ ! కర్పూరికా ! ఇటొచ్చి కూర్చోండి ; మీతో కాస్త మాట్లాడాలి..."

ప్రాధేయ పూర్వకంగా కోరాడు లలిత్. "మీరు వెళ్ళిపోవటం మంచిది !" ఛీత్కారం చేసింది. లలిత్ మొఖం బాధతో కమిలిపోయింది.

"ప్లీజ్ ... కర్పూరికా !" మరోసారి జాలిగా అడిగాడు లలిత్.

"సిగ్గు, లజ్జ, ఉన్న మనిషికి ఒకసారే చెప్పేది" పొగరుగా అంది.

కూతుర్ని ఎప్పుడు సమీపించారో ... ఏమో ? చెంప ఛెళ్ళుమనిపించారు శంకరంగారు.

చెంప పట్టుకొని పిచ్చిదానిలా చూడసాగింది కర్పూరిక. "మీరు చాలా త్వరపడ్డారు" బాధగా అన్నాడు లలిత్. అతన్ని కాల్చివేసే చూపులతో చూసింది కర్పూరిక.

"ఇదంతా నావలనే, నన్ను క్షమించు కర్పూరికా !" పశ్చాత్తాపంగా చెప్పాడు లలిత్. "మనందరం ఇలా మాట్లాడితే, దానికి కాళ్ళు తెచ్చాం !" కోపంగా అన్నారు శంకరం. తండ్రి వైపు రోషంగా చూసింది కర్పూరిక.

"బుద్ధిగా కూర్చొని, అతను మాట్లాడేది విను ... నీకూ, మాకూ క్షేమంగా ఉంటుంది" గంభీరంగా హెచ్చరించింది తల్లి. "ఊఁ ... కూర్చో !" శంకరం గారు కూడా గదిమారు. ఇక కూర్చోక తప్పలేదు కర్పూరికకు,

కర్పూరికకు ఆ క్షణాన ఆడజన్మంటేనే రోత అన్పించింది. ఎంత పెద్ద చదువులు చదివినా, ఎంతగా విజ్ఞానాన్ని సంపాదించినా .... ఆడది అబలగానే మిగిలిపోతున్నది. తల్లిదండ్రులు, సమాజంకూడా ఆమెను ఒక ఇనుపచట్రంలో బిగించి ఆనందిస్తున్నారుతప్ప, ఆమెకూ ఒక మనస్సుంటుందని, ఆ మనస్సుకూ కొన్ని నిర్దుష్టమైన ఆశలు, ఆశయాలు ఉంటాయని ఎందుకనుకోరు ? తోలుబొమ్మ నాడించినట్లు ఆడిస్తారెందువల్ల ? ఇలా పరిపరివిధాల ఆలోచిసోంది కర్పూరిక.

కర్పూరికనలా శాసించినట్లు కూర్చోబెట్టటం లలిత్‌కి బాధనిపించింది.

ఒక్కక్షణం అతని వైపు ప్రసన్నంగా చూసింది కర్పూరిక.

ఆ ఒక్కక్షణం చాలు, లలిత్‌లో ధైర్యం పుంజుకోవటానికి. ఆక్షణం అలా చూడకపోతే లలిత్ అంత ధైర్యం చేసేవాడు కాదేమో ?

"మిమ్మల్ని వివాహం చేసుకోవాలనుకుంటున్నాను కర్పూరికా ! మీ మీదున్న నా అపూర్వమైన ప్రేమను నిరూపించటానికని అనండి, లేక, చేసిన తప్పును సరిదిద్దుకోవటం అనండి .... మీరేదైనా భావించండి ! నా మనస్సులోని మాటను చెప్పాను. తొందరేంలేదు. బాగా ఆలోచించుకునే చెప్పండి. మీరు పైకి నన్నెంత ద్వేషిస్తున్నా మీ మనస్సు రహస్య అరల్లో నాకొక్కరికే చోటుంది. ఆ విషయాన్ని మీరు ఒప్పు



నేను గ్రహించాను.
కోకపోయినా అది పచ్చి నిజం. ఎవరు గ్రహించలేకపోయినా, నేను చదువుతున్న సైకాలజీ నాకు కొన్ని జీవిత సత్యాలను నేర్పటమేకాక నా హృదయ రాజీ అంతర్యాన్నికూడా తెలియజెప్పింది. ఎవరి సహనానికైనా కొన్ని హద్దులంటూ ఉంటాయి. ఆ విషయాన్ని గుర్తుంచుకుని నా హృదయ కుసుమాన్ని దయచేసి కరుకు రాతికేసి విసిరిగొట్టకండి. అది తుత్తునియలైపోయిన తర్వాత, నాతోపాటు మీరుకూడా విచారించవల్సి వస్తుంది." చాలా గంభీరంగా చెప్పి అక్కడినుండి స్పీడుగా బయట పడ్డాడు.

కూర్చున్న కుర్చీలోనే శిలలా బిగుసుకుపోయింది కర్పూరిక చాలా సేపు గడిచిన తర్వాత కానీ, ఆమె మామూలు మనిషి కాలేకపోయింది.

* * *

ఒకరోజు కర్పూరిక ఒక భయంకర నిజాన్ని తెల్సుకొని చిగురుటాకులా వణికిపోయింది. అసలానిజాన్ని ఎలా జీర్ణించుకోవాలో ఆమెకర్థం కాలేదు.

ఎంత దారుణమైన
"తను లలిత్ బిడ్డకు తల్లి కాబోతున్నదా ? ఓ ... మైగాడ్ !
స్థితికి నన్ను రప్పించావు తండ్రీ ... ? ఏ వ్యక్తినైతే ద్వేషిస్తానో, అవ్యక్తిద్వారానే నా యవ్వనపు శాలిరేకుల్ని చిదిమివేయించావు. అది చాలదన్నట్లు ఆ దుర్మార్గుడి ప్రతిరూపాన్నికూడా మోయమని శాసిస్తున్నావా ? నీవెంత క్రూరుడివి ? ఇన్నాళ్ళూ నిన్ను చాలా గ్రుడ్డిగా పూజించాను. నేను నీకంటే క్రూరురాల్ని ! ఆ విషయం గుర్తుంచుకో ! ఈ పాపాన్ని నేను ఛస్తే భరించలేను ! ఆ దుర్మార్గుడి నీడకూడా నామీద పడటానికి వీల్లేదు !" కసిగా పళ్ళు కొరికి, ఒక్క ఉదుటున లేచింది. ఆమెకాళ్ళు ఒక నర్సింగ్‌హోమ్‌వైపు స్థిరంగా పడ్డాయి.

"నో .... డాక్టర్ ... !
టెస్ట్‌చేసిన లేడీడాక్టరు నాలుగు చీవాట్లు పెట్టింది.
ఎంత ప్రమాదమైనాసరే ... ఫర్వాలేదు కానీ ఈ విషాన్ని నా రక్తంలో మాత్రం కలిపేదిలేదు. ఏదో విధంగా నన్ను విముక్తిరాల్ని చేయండి ! మీకు చేతులెత్తి ప్రార్థిస్తాను" .... నిలబడే శక్తిలేక, క్రింద కూలబడి రోదిస్తూ అడిగింది కర్పూరిక.

"నువ్వు చాలా రాంగ్‌గా
కర్పూరిక భుజంమీద లాలనగా చేయివేసి పైకిలేపి-
ఆలోచిస్తున్నావు. నీ అభిప్రాయాన్ని మార్చుకొని వెళ్ళిపో" ...! గంభీరంగా హెచ్చరించిందా డాక్టరు. నిద్రలో లేచి నడుస్తున్నదానిలా తూలుతూ నడవసాగింది.

కర్పూరిక హాస్పిటల్ నుండి బయటకు రావటం... అప్పుడే అటు స్కూటర్ మీద వెళుతున్న లలిత్ కళ్ళబడింది. తుళ్ళిపడి స్కూటర్‌ని ఆపి, దిగి లోపలికెళ్ళాడు.

ఎంతో ఆత్రంగా కర్పూరిక గురించిన వివరాలు చెప్పి, డాక్టర్‌నడిగాడు. అతనూహించింది. ఆమె మొదట సందేహించినా .... తర్వాత అసలు విషయం చెప్పింది. తీరా అడిగాక ఆమె చెప్పిన విషయం విని.... వేరు ...! వింటున్నది వేరు ..., నోటమాట రాలేదతనికి. ఆ చలించిపోయాడు. అసలు ఒక అయిదు నిమిషాలపాటు

అయిదు నిమిషాల తర్వాత.... ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అయ్యాడు. ఆ తర్వాత మరలా ఉగ్రనర్సింహమూర్తిలా మారాడు.

"రాస్కెల్...! ఎంతకు తెగించింది? ఎవ్వరికీ చెప్పా, పెట్టకుండా ఒక్కతే హాస్పిటల్ కొచ్చి 'అబార్షన్' చేయించుకోవాలని ప్లానా....? ఎంత ధైర్యం....? అసలు ఆడదేనా....?
తన బిడ్డ తనకు దక్కాలంటే ఏంచేయాలి...? ఆ రాక్షసి ఆట ఎలా కట్టించాలి"?
ఎన్నడూ కూడా కర్పూరిక అంటే అంత కోపం, అసహ్యం, కల్గలేదు లలిత్‌కి. ఆవేశంతో అతని పిడికిళ్ళు బిగుసుకున్నాయి.

వెంటనే స్కూటర్ స్టార్ట్‌చేసి శంకరంగారు పనిచేసే ఆఫీసుకొచ్చాడు. జేవు రించిన లలిత్ ముఖాన్ని చూసి, ఆయన బాగా కలవరపడిపోయారు! మరో ప్రశ్నకు తావివ్వకుండా, వెంటనే ఆయన్ని స్కూటరెక్కించుకొని పబ్లిక్ పార్కుకు తీసుకెళ్ళి కూతురు చేసిన ఘనకార్యం చెప్పాడు. అతని గొంతులో ఎప్పుడూ ధ్వనించని కరుకు దనాన్ని చూసి విస్మయం చెందారు శంకరంగారు. అంతేగాదు....! కూతురిమీద వెర్రికోపం వచ్చింది.

లలిత్ చెప్పగానే.... ఆయన కూడా వెంటనే ఆవేశంగా లేచారు. ఏం మాట్లాడకుండా ఆయన్ని మరలా స్కూటరెక్కించుకొని, వాళ్ళింటిముందు ఆపి—
"మీరు మీ అమ్మాయికి మంచిగానే చెప్పుకుంటారో, చెంపలు వాయించే చెప్పు కుంటారో, అది మీ ఇష్టం! కానీ.... మీ అమ్మాయిని ఒక్క విషయం మాత్రం బాగా గుర్తుంచుకోమని చెప్పండి...! నేను తెలిసే చేశానో, తెలియకే చేశానో.... ఏదైనా నా వలన ఒక తప్పు జరిగిపోయింది! అందుకు శిక్ష అనుభవించటానికి రడీ గానే వున్నాను. ఆమె పొట్టలో, పెరుగు తున్న నా ప్రతిరూపానికి ఎటువంటి 'హాని' జరిగినా నేను భరించలేనని నా మాటగా చెప్పండి! ఏ మాత్రం 'హాని' తలపెట్టినా నాలో మనిషినికాక మృగాన్ని చూడవల్సి వస్తుందని చెప్పండి....! నా సహనానికి అంతం చూడాలన్న ఆమె ప్రయత్నాన్ని మానుకోమని చెప్పండి"....! సీరియస్‌గా హెచ్చరించి, వెళ్ళిపోయాడు. శంకరం గారు కూడా అతని గొంతులోని కఠినత్వానికి భయపడిపోయారు! తడబడుతున్న అడుగులతో ఇంట్లోకిచేరి, కూలబడి, మంచినీళ్ళు తెమ్మనమని చెప్పటానికి కూడా నోటమాటరాక, భార్యకు 'సైగ' చేశారు. ఆమె ఖంగారుపడుతూనే మంచినీళ్ళ గ్లాసు తెచ్చి, భర్త చేతి కందించింది.

* * * *

కర్పూరిక తల్లి భోంచేసి, నిద్రకుపక్రమించ బోతుండగా—
"ఆ పెద్దదాన్నిటు పిల్చుకురా..."! గంభీరంగా చెప్పారు శంకరం.
"ఇప్పుడా..."? మరలా ఏం ఉపద్రవం వచ్చి పడిందోనని? గాభరా పడుతూ వెళ్ళి కూతుర్ని పిలుచుకొచ్చిందామె.



"కూర్చో...."! ఆయన గొంతులో ఎటువంటి ఆప్యాయతాలేదు. మౌనంగా
కూర్చుంది కర్పూరిక.
"నీకు చాలా తెలివితేటలున్నాయని మాకు తెల్సు. కానీ.... కడుపు తీయించు
కోవటం కూడా బాగా తెల్సని... మాకు తెలియదు....!" ఎట్టి ఉపోద్ఘాతం లేకుం
డానే శంకరంగారు సూటిగా అన్నారు. ప్రక్కన బాంబు పడ్డట్లు అదిరిపడింది
శాంతాదేవి. కర్పూరిక కూడా విస్తుపోయింది.
"ఏమిటే ఆ దెయ్యపు చూపులు...? నాన్నగారు అంటున్నది నిజమేనా...?"
కూతుర్ని గద్దించి అడిగింది. కర్పూరిక మాట్లాడకుండా చూస్తోంది.
"నిజమే!" తల్లికి నిర్లక్ష్యంగా జవాబిచ్చింది.
"ఎంత నిర్లక్ష్యంగా చెబుతున్నదో చూడు" శంకరంగారు కోపంగా అన్నారు.
"మీరు .... మీరే ... నన్నిలా తయారు చేశారు! కన్నబిడ్డను పరాయిదాని
లాగా చూస్తున్నారు. కన్నబిడ్డ శీలాన్ని మంట గలిపిన రాక్షసుడ్ని నెత్తినెక్కించుకొని,
పూజిస్తూ, నన్ను ద్వేషిస్తున్నారు. భేష్! ఇలాంటి తల్లిదండ్రులే అందరూ అయితే
ఆడపిల్లల బ్రతుకులు ఇంకెంత అధ్వాన్నంగా వుండేవో ...?" రోషావేశాలతో పలి
కింది కర్పూరిక.
"నోర్ముయ్! ఇంకా పేలుతున్నావా?" సీరియస్‌గా హెచ్చరించి
భార్యను వెంటబెట్టుకొని, అక్కడినుండి చర చర వెళ్ళిపోయారు శంకరంగారు.

* * * *

"ఏమాలోచించుకున్నావ్?" ఆఫీసుకెళ్ళబోతూ అడిగారు శంకరం. తండ్రి
వైపు నిర్భయంగా చూస్తూ "మీకు కావాల్సింది మీ పరువు మంటగల్సి పోకుండా
ఉండటమేకదా? నా మనస్సు, సుఖం, మీకు అక్కరలేనప్పుడు ... ఆ పశువునే
కట్టుకోవటం ఎందుకు? మీ పరువు పోకుండా ఎవరో ఒక మగాడ్ని కట్టుకుంటాను.
తీసుకురండి. అయితే ఒక విషయం! నా విషయం తెల్సి, నన్ను స్వీకరించటానికి
సిద్ధపడాలి! అంతేకాని నా బొందిలో ప్రాణముండగా ఆ లలిత్‌నిమాత్రం కట్టుకునేది
లేదు! నేను మీకంటే మొండిదాన్నని గుర్తుంచుకోండి!" చెప్పి చర చర వెళ్ళి
పోయింది. శంకరంగారు కూతురి మాటలకు నిశ్చేష్టులయ్యారు.
ఆ తర్వాత వెంటనే ఆయన లలిత్ దగ్గరికి బయల్దేరారు. ఆయన చెప్పిన
మాటలు విని ఉగ్రుడయ్యాడు. అతనిలోని శాంతం, వివేకం, తమాషాగా ఎగిరిపోయి
వాటిస్థానంలో క్రౌర్యం, ప్రతీకారం చోటుచేసుకున్నాయి.
"నా ప్రయత్నం నేను చేసుకుంటాను, మీ ప్రయత్నం మీరు చేసుకోండి. ఆ
రాక్షసి కడుపులో పెరుగుతున్న నా బిడ్డ క్షేమంగా ఉన్నంతవరకే, ఎవరినైనా నేను
క్షమించేది" గంభీరంగా అన్నాడు లలిత్. కాళ్ళీడ్చుకుంటూ ఇంటికి చేరారు శంకరం
గారు.

ఆయన మనస్సు కూతురి హెచ్చరిక, లలిత్ హెచ్చరికల గురించే ఆలోచించసాగింది. అలా ఆలోచించగా, ఆలోచించగా ఆయన మనస్సులో ఒక మంచి ఆలోచన మెదిలింది. ఉత్సాహంగా పైకి లేచి కలాన్ని, కాగితాన్ని చేతిలోకి తీసుకున్నారు.

చివరి పరీక్ష రాసి ఇంటికొచ్చి 'టీ' త్రాగుతోంది కర్పూరిక. శంకరంగారు ఏం మాట్లాడకుండా ఒక లెటర్ని కర్పూరిక చేతిలో పెట్టి. అవతలికెళ్ళిపోయారు ఆశ్చర్యంగా దాన్ని విప్పి చదవసాగింది.

"గౌరవనీయులైన శంకరం మాష్టారికి !"

'కుమార్' నమస్కరించి వ్రాయునది! మీ లెటరు చేరింది. విషయాలు తెలిశాయి. ఇప్పటికైనా నేను గుర్తొచ్చినందుకు ఎంతో కృతజ్ఞుడ్ని. మీరుణం అసలు తీర్చుకోలేనేమోనని ఎప్పుడూ బాధపడుతుండేవాడ్ని. కానీ .... ఇప్పుడా అవకాశం వచ్చినందుకు చాలా సంతోషిస్తున్నాను. మీరు నన్ను వేడుకోవటం ఏమిటి మాష్టారూ ? ఆజ్ఞాపించాలిగానీ.

"అనాడు మీరు నా చదువుకు సాయం చేయకపోతే నేను ఏస్థితిలో ఉండేవాడినో ...? అనాడు నా భావి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయటమేకాక, మరలా ఈనాడు మీ బిడ్డను నాకు భార్యగా ప్రసాదిస్తూ నన్నెంతో అదృష్టవంతుడ్ని చేస్తున్నారు. కర్పూరిక గురించి మీరేమీ భయపడకండి. ఆమెను నేను మనస్ఫూర్తిగా స్వీకరిస్తాను. ఆమె గతం నాకనవసరం. నన్నొక భర్తగా గౌరవించి, ప్రేమిస్తే నాకంతేచాలు. యవ్వనంలో తెలియక ఒక తప్పటడుగు వేసినంత మాత్రాన జీవితాన్ని సంపూర్ణంగా ఆస్వాదించటానికే అనర్హులంటే నేనొప్పుకోను. ఎట్టి శంకలూ లేకుండా మా వివాహ మహోత్సవానికి కర్పూరికను రడీగా ఉండమనండి ! నేనిలా నిర్ణయించుకోవటం తొందరపాటూ కాదు, మీపట్ల నేను చూపిస్తున్న కృతజ్ఞతాకాదు. నా కోసం, నా సుఖంకోసం, నా స్వార్థంకోసమే కర్పూరికను స్వీకరిస్తున్నాను. అనాడే ఆ చిన్నారి కర్పూరిక నా మనస్సులో చోటు చేసుకుంది. అయితే అర్హత ఉన్నదో, లేదోనని, ఇన్నాళ్ళూ సందేహించాను. కానీ, ఈనాడు మీరే ఆ అవకాశం ఇస్తున్నారు కనుక సంతోషంగా నా ఆమోదాన్ని తెలియచేస్తున్నాను."

"నా ఫొటో ఒకటి ఇందులోపెట్టి పంపిస్తున్నాను! తనకు నచ్చితే నాకు తెలియచేయండి చాలు....! ముహూర్తం టైముకి మీ ముందుంటాను! నేను జాబ్ చేస్తున్నది ప్రైవేట్ ఫర్మ్‌లో కనుక, ఎక్కువ శెలవులు వేస్ట్ చేయటానికి వీలవదుకదా! ఒకవేళ కర్పూరిక నన్ను కల్సి ముఖాముఖీ మాట్లాడాలని రూలు పెడితే రావటానికి ప్రయత్నిస్తాను ! ఇంకేం వ్రాయను"...?

"అమ్మగారికి నా నమస్కారములు ! చిరంజీవులు కావ్య శిల్పలకు నా శుభాకాంక్షలు"....

మీ

'కుమార్'



ఆ ఉత్తరం చదివి చాలా ఆశ్చర్యపోయింది కర్పూరిక. "ఎవరీ కుమార్ ? నాన్నగారెప్పుడూ చెప్పలేదే ? ఒక ఉత్తరం రాయగానే ఇలా ఒప్పుకున్నాడంటే, అతన్నేలా అర్థం చేసుకోవాలి ? అదంతా నాన్నగారి మీదున్న భక్తా...? లేక, తన సంస్కార హృదయాన్ని చాటి చెప్పుకోవడమా ? లలిత్ క్రుళ్ళి వీధ్వటమే కదా తనక్కావల్సింది. నా మొహం ! అతనితో మాట్లాడేదేముంటుంది ? ప్రస్తుతం తన డ్యూటీ తల్లి, దండ్రుల పరువు కాపాడటమేకదా ! ఆ పరువు నిలవటానికి కుమారైతేనేమి...? మరొకరైతేనేమి ? తను వివాహం చేసుకొని తన పంతం నెగ్గించుకుంటుంది... ఇలా వెర్రి మొర్రిగా ఆలోచిస్తోంది కర్పూరిక.

"లెటరు సాంతం చదివావా"? ప్రశాంతంగానే అడిగారు శంకరంగారు. తల వూపింది "మరేమంటావ్?"

"మీరెప్పుడు లగ్నం పెట్టిస్తే, అప్పుడె తలొంచుతాను" హేళనగా చెప్పింది.

"అతన్ని రప్పించమంటావా ?"

"అవసరంలేదు" గట్టిగానే ఉచ్చరించింది. ఆయన కూతురి మొఖంవైపు పరీక్షగా చూస్తు, జాలిగా నిట్టూర్చారు. ఆ అమ్మాయికి అంత మూర్ఖత్వం ఎలా అలవడిందా అని, ఆయన తల బ్రద్దలు కొట్టుకోసాగారు ?

* * * *

ఎట్టి ఆర్భాటం లేకుండా కర్పూరిక వివాహం తిరుపతిలో ముగించుకు రావాలని నిశ్చయించుకున్నారు శంకరంగారు. కర్పూరిక మాత్రం నిర్లిప్తంగా వుండిపోయింది ! కర్పూరిక వెంట తల్లి, దండ్రులు, చెల్లెళ్ళు, ఒకరిద్దరు ముఖ్య బంధువులు, కళ్యాణి తప్ప, మరెవ్వరూలేరు.

"అమ్మా ... కళ్యాణీ !" వాళ్ళు కూర్చున్న చోటుకొచ్చి ఖంగారుగా పిలిచారు శంకరంగారు. "ఏం లేదంకుల్ ! కర్పూరి వూరికే పడుకుంది" సర్ది చెప్పింది.

"అమ్మాయిని త్వరగా తయారు చేయండమ్మా ! మరలా అప్పుడు హడావుడిగా వుంటుంది" సున్నితంగా హెచ్చరించి బయటికెళ్ళిపోయారాయన.

శరీరం అప్పగించి కూర్చున్నది కర్పూరిక. తన అభిరుచుల కనుగుణంగా కర్పూరికను పెళ్ళికూతురి ముస్తాబు చేసింది కళ్యాణి. పెళ్ళికూతురి ముస్తాబులో మెరిసిపోతున్న కూతుర్నిచూసి చాటుగా కళ్ళు తుడుచుకుంది శాంతాదేవి.

"అబ్బ ! ఎంత ముద్దొస్తున్నావే ? ఆ కుమార్ చూడకుండా చేసుకుంటున్నా కూడా వెరీ లక్కీఫెలో" చిలిపిగా బుగ్గ గిల్లుతూ అంది కళ్యాణి. కర్పూరిక చిరుకోపంగా చూసింది.

"ఇక బయల్దేరాలమ్మా కళ్యాణీ ! మీ ఆంటీనికూడా తొందరచేయి. కావ్యాకావల్సినవన్నీ జాగ్రత్తగా కారులో పెట్టు !" శంకరంగారు హడావుడి చేశారు.

ఆయన చెప్పినట్లే ... వెంటనే బయల్దేరి అందరూ కళ్యాణ మండపానికి చేరారు. వివాహ వేదికమీదకు తల వంచుకొని నడిచి, తల్లి కూర్చోబెట్టినచోట ఒద్దికగా

కూర్చుంది కర్పూరిక. పెళ్ళి అలంకరణలో మెరిసిపోతున్న పెళ్ళికొడుకుని, అతని అందాన్ని చూసి కావ్య, శిల్పలు ఏదో పెద్దగా అనబోయి, తండ్రి తమవైపు తీక్షణంగా చూడటంతో చప్పున నోళ్ళు మూసుకున్నారు. కళ్యాణి అతనివైపుచూసి స్నేహపూర్వకంగా నవ్వింది. పెళ్ళి కొడుక్కి, పెళ్ళికూతురికి మధ్య ఒక తెరవుంది. అందువలన ఒకరి నొకరు చూసుకునే అవకాశం రాలేదు. బ్రాహ్మణుడు తనపని తాను కానిస్తున్నాడు.

బ్రాహ్మణుడు హెచ్చరించటంతో అప్పటివరకూ తెర పట్టుకున్న యువతి తెరను తీసింది. ఒకరెదురుగా ఒకర్ని కూర్చోబెట్టి, పురోహితుడు ఏదో తతంగం జరుపుతున్నా .... కర్పూరిక మనస్సు అక్కడ లేదు. రాతిబొమ్మలా వుంది.

మంగళసూత్రధారణ జరగబోతోంది. వరుడు మాంగల్యాన్ని పట్టుకొని లేచి నిలబడ్డాడు. వాయిద్యాల హోరు పెరిగింది. తలెత్తబోయింది. అప్పటికే ఆమె మెడలో రెండుముళ్ళు పడిపోయాయి.

పూర్తిగా తలెత్తి చూసిన కర్పూరిక భయంతో అవమానంతో, క్రోధంతో, కంపించిపోయింది. "ను .... వ్వా .... ? మోసం ! దగా !" పెద్దగా అరుస్తూ, విసురుగా లేచింది. అప్పటికే ఆమె మెడలో మూడోముడికూడా పడిపోయింది.

* * * *

"నన్ను ....నన్ను ...ఎంత మోసం చేశావ్ ? నువ్వు మనిషివికావు, కుక్కవు మీరు నాకు తల్లిదండ్రులుకారు. పాపాత్ములు !" ఆవేశంతో అరవసాగింది కర్పూరిక. కర్పూరికవైపు చూడలేనట్లు మోహం చాటుచేసుకున్నారు శంకరం, శాంతాదేవి. కళ్యాణికూడా బాధగా చూస్తోంది. కావ్య, శిల్పలుకూడా అయోమయంలో పడిపోయారు. కానీ ... లలిత్‌మాత్రం విజయగర్వంతో చూస్తున్నాడు.

"నా మెడలో మూడుముళ్ళు వేసినంతమాత్రాన నువ్వు నా భర్తవు కాలేవు నువ్వొక మృగానివి. మోసంచేసి నన్ను కట్టుకున్నంత మాత్రాన...విజయగర్వంతో విర్రవీగకు. ఆఫ్టరాల్ .... నువ్వు బిగించిన ఈ నూలుపోగు నన్ను బంధిస్తుందని కలలోకూడా అనుకోకు. ఇదెంత ? దీని విలువెంత ? దీన్నిప్పుడే నీ కళ్ళముందే తెంచి పారేయకపోతే చూడు !" రెచ్చిపోతూ చప్పున దాన్ని పట్టుకొని తెంచబోయింది కర్పూరిక.

"ఆగు ...." బలంగా కర్పూరికను లాగి చేతులు విరిచి పట్టుకున్నాడు లలిత్

"వదులు ! అరుస్తోంది కర్పూరిక.

"నీలాంటి రాక్షసిని కట్టుకొని నేను సుఖపడగలనని కలలోగూడా అనుకోలేదు! అనుకోనుకూడా. కానీ ... నీలోని పొగరుని, అహంకారాన్ని అణచివేయాలనుకున్నాను, అణచివేశాను, దట్సాల్ ....! లేకపోతే నీకు అహంకారమా ? నీ గర్భంలో పెరుగుతున్న నా బిడ్డను జాగ్రత్తగా కాపాడి, నాకందించక పోయావో .... నీ స్థితి మరింత అధ్వాన్నమవుతుందని గుర్తుంచుకో ! అండర్‌స్టాండ్ ?" కర్పూరిక గడ్డాన్ని



గట్టిగా పైకెత్తి, ఆమె కళ్ళల్లో కళ్ళుపెట్టి చూస్తూ అన్నాడు. అప్పుడుకనుక కర్పూరిక ఏమాత్రం బెదిరిపోయినట్టు కనిపించినా తను చేసిన మోసానికి లలిత్ క్రుంగి పోయేవాడు. కానీ .... అలాకాక కర్పూరిక శివంగిలా మీదకు రావటంతో, లలిత్ ఇంకా ఇంకా రెచ్చిపోయాడు. అందరూ గుడ్లప్పగించి చూస్తున్నారుతప్ప ఏ ఒక్కరూ నోరెత్తటంలేదు. వాళ్ళిద్దరూ భార్యాభర్తలు కదా ! వాళ్ళ విషయంలో మనం తలదూర్చటమెందుకన్నట్లుగా మౌనం వహించారు. కళ్యాణికూడా మౌనంగానే వుండిపోయింది.

"నా బొందిలో ప్రాణముండగా నన్ను తీసుకెళ్ళలేవు !" ఆడ పులిలా గర్జించింది కర్పూరిక.

"నీ బొందిలో ప్రాణముండటం ఇకనుండీ నీ ఇష్టంకాదు. నా యిష్టం. నువ్వు ప్రాణం ఎలా తీసుకుంటావో నేనూ చూస్తాను. చెప్పానుగా ... నా బిడ్డను నాకు సక్రమంగా అప్పగించేంతవరకూ నీ ఆటలేవీ సాగవు. బి ... కేర్ !" బెదిరించాడు లలిత్.

"నువ్వు మనిషివికాదు. పశువ్వి ! రాక్షసుడివి !" పిచ్చిదానిలా అరవసాగింది కూతుర్ని అలా చూస్తుంటే, శంకరం దంపతులకు బాధగావున్నా,మౌనం వహించారు. అందువలనే, లలిత్ చేస్తున్న మోసంలో సహకరించారు.

"అవును ... నేనిప్పుడు రాక్షసుణ్నే ! మృగాన్నే ! పశువునే ! కాదనను. కానీ నన్నీస్థితికి దిగజార్చింది ఎవరు ? నువ్వేకదూ ? నా ప్రేమకు, నా సహనానికి అంతం చూడాలని ప్రయత్నించి, నువ్వే నన్నిలా మృగాన్ని చేశావు. నువ్వు చేసిన దానికి నువ్వే బాధ్యత వహించక తప్పదు. మగవాడి ఓర్పును పరీక్షిస్తే, ఆడదాని బ్రతుకేమవుతుందో .... నీకు తెలియాలి. ఆ అనుభవాన్ని నువ్వు ఎదుర్కోక తప్పదు. నీలాంటి బండరాయిని ప్రేమించిన నేరానికి నేనుకూడా నీతో సమానంగా ఏడుస్తూ కూర్చోక తప్పదు." ఎంత దాచాలని ప్రయత్నించినా ... లలిత్ స్వరంలో చివరకు దుఃఖము తొంగిచూసింది. అతను ఎంతో ప్రయత్నంమీద దుఃఖాన్ని ఆదిమిపడుతున్నాడని గ్రహించిన కళ్యాణి హృదయం బరువెక్కింది.

* * * *

ఏడుస్తూ పడుకొనివున్న కర్పూరికను సమీపించి, ఓదార్పుగా భుజంమీద చెయ్యేసింది కళ్యాణి. ఆ చేతిని విసిరి కొట్టింది కర్పూరిక.

"పో ....! ఇక్కడినుండి వెళ్ళిపో ! నన్ను విసిగించకు. అందరూకల్సి నన్ను వంచించారు ...!" కోపంతో అరిచింది.

"ఎవ్వరూ నిన్ను వంచించలేదు. వంచించరుకూడా. నిన్ను నువ్వే వంచించుకుంటున్నావు. లేకపోతే ప్రాణాధికంగా ప్రేమించే ఒక ప్రేమమూర్తిని చేజేతులా దూరం చేసుకుంటారా ? ఒక వ్యక్తంటే ప్రేమ లేకపోవచ్చు. ప్రేమించలేకపోవచ్చు. కానీ ... ఒక బలమైన కారణం లేకుండా ఎవ్వరూ ఎవ్వరినీ ద్వేషించరుకదా ...?

"నీ ఉపన్యాసం కట్టిపెట్టి, నా ముందునుండి వెళ్ళిపో! ప్రేమికుడ్ని త్యాగం చేశానని గొప్పగా ఫీలవుతున్నావేమో? నేను ... నీలాంటి త్యాగమూర్తిని కాదల్చుకోలేదు. ఒక రాక్షసుడ్ని మనిషిగా చూడలేను, ప్రేమించలేను" గట్టిగా అరిచింది కర్పూరిక.

"నువ్వు లలిత్‌నే రాక్షసుడిగా భావించి, మనిషిగా చూడలేనంటే ... నువ్వసలు ఏ మగాడ్ని మనిషిగా చూడలేవు, ప్రేమించలేవు. నీకసలు ప్రేమంటే అర్థమే తెలియదనుకోవాలి. నీలో ఏమాత్రం 'స్త్రీత్వం' లేదని నా భావన. ఉంటే . . ఇలా ప్రవర్తించేదానివి కాదు." కోపంగా అంది కళ్యాణి.

"షటప్ ...!" గర్జించింది కర్పూరిక. "నా నోరు మూయించగలవుగానీ... ఈ లోకం నోరు మూయించగలవా?" వ్యంగ్యం చేసింది కళ్యాణి. కర్పూరికెందుకో ఒక్కక్షణం మౌనం వహించింది.

కళ్యాణి మాటలకు మరొకరికైతే తల తిరిగిపోవల్సిందే! కానీ .... కర్పూరిక మామూలుగానే వుంది. కాస్త తల తిరిగినా, తిరగనట్లు నటించింది. కర్పూరికను చూసి, కళ్యాణి జీవితంలో ఏనాడూ ఆశ్చర్యపోనంతగా ఆశ్చర్య పడింది.

"దీనికేమన్నా దెయ్యం పట్టలేదుకదా?" మనస్సులో అనుకుంది.

కళ్యాణి ఎదురుగా ఉన్నంతవరకూ మొండిగా రెట్టించి, విసిగించి, లెఖ్ఖలేనట్టు ప్రవర్తించినా, ఆమె అసహ్యంగా చూసి అవతలికెళ్ళిపోగానే ఒంటరితనంతో క్రుంగిపోతూ, దిండులో తలదూర్చి బావురుమంది కర్పూరిక "అదొక రకమైన దిక్కుతోచని, నిస్సహాయస్థితి! కాని ఆ నిస్సహాయస్థితిని చేజేతులా కల్పించుకుంది ఆమేగా? స్వయంగా అనర్థాన్ని కొని తెచ్చుకొని విచారిస్తే ప్రయోజనమేముంది? ఆ దైవం మాత్రం ఎలా విచారించగలడు?"

"మీరు ఎటువంటి దిగులు పెట్టుకోకండి మామయ్యా!" కర్పూరికను నా ప్రాణంగా చూసుకుంటాను. కర్పూరిక గుర్తించేరోజు త్వరలోనే వస్తుందని మీ అందరితోపాటు, నేనూ అదృష్టవంతుడ్ని అవుతానన్న ఆశ నాకుంది" లలిత్ చివరి వాక్యం ఉచ్ఛరించేటప్పుడు అతని గొంతు చాలా బరువుగా, విషాదంగా, ధ్వనించింది.

"బా... బూ...!" శంకరంగారు శాంతాదేవి ఖంగారుగా చూశారు. "నా గురించి మీరు బాధపడటం మాని, మీ బిడ్డ మారాలని ఆ దైవాన్ని ప్రార్థించండి...."

"మనం సాహసం చేశామేమో బాబూ? అది అసలు మారేటట్టులేదు; అనవసరంగా నువ్వు కూడా నీ బంగారు భవిష్యత్తును పాడు చేసుకున్నావు. దాని ఖర్మ, మా ఖర్మ ఎట్లాగో తెల్లవారేది" బాధగా పల్కారు శంకరం.

"ఛా! అలా అనకండి మామయ్యా! కర్పూరికలో తప్పక మార్పు వస్తుంది. ఆ మార్పును తీసుకురాగలనన్న నమ్మకం కూడా, నా కుబాగా ఉంది; ఒక ఆడదాని హృదయాన్ని గెల్చుకోవటం కష్టమే! కాదనను. కానీ.... నా సామర్థ్యం తెలి



ఆతనివైపు ఆశ్చర్యంగా చూశారు శంకరం దంపతులు.

"కర్పూరిక తన జీవితంలో ఒకే ఒక్క 'మగాడ్ని' ప్రేమించింది మామయ్యా....!"

లలిత్ అలా అనగానే ఒక్కసారిగా త్రుళ్ళిపడ్డారు శంకరంగారు, శాంతాదేవి కూడా.

"ఆమె మనస్సులో అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ కూడా, ఒకే ఒక్క 'మగాడు' కాపురముంటాడు. కాని ఈ నిజాన్ని ఆమె ధైర్యంగా పైకి ఒప్పుకోదు; అహంకారం, అతిశయం, ఆమెను మొండిదాన్ని, మూర్ఖురాల్ని చేశాయి" గంభీరంగా చెప్పాడు లలిత్.

అప్పటివరకూ కర్పూరిక ప్రేమించిన మనిషి ఎవరా? అని విస్తుపోయిన శంకరం దంపతులు లలిత్ గొంతులోని కసిని వ్యంగ్యంతో కూడిన ఆ నవ్వును చూడగానే ఆ వ్యక్తి ఎవరో గ్రహించి కాస్త, స్థిమితపడ్డారు.

"ఎప్పుడో ఒకసారి ఏదో ఒక 'షాక్' ట్రీట్‌మెంట్ ఆమెకు తగిలితే తప్ప, ఆమెలోని అతిశయం, ఆ అహంకారం, దిగజారవు; అప్పటివరకూ తను కూడా ఒక మగవాడ్ని ప్రేమించిందని కానీ, ఆ మగవాడ్ని నేనేనని కానీ ఆమె బహిరంగంగా ఒప్పుకోదు! అప్పటివరకూ 'ఓర్పు'గా ఎదురు చూడవల్సిందే మామయ్యా! తప్పదు" గంభీరంగా అన్నాడు లలిత్. నోటమాటరానట్లు చూస్తున్నారాయన.

అప్పుడు లలిత్‌ని చూస్తుంటే, శంకరంగారికి "మహాగ్నిగోళంలా నిప్పులు రగిలించిన సూర్యుడు ప్రతాపం చల్లబడి పడమటి కొండ దిగిపోతూ పొందే వేదనకు ఇతను పొందుతున్న వేదనకు, చాలా దగ్గరి 'సారూప్యం' కన్పించి, ఆయన హృదయం బరువెక్కింది.

శాంతాదేవిగారికైతే లలిత్ మాటలు కొన్ని అర్థం కూడా కాలేదు. అతనివైపు దిగాలుపడి చూస్తోంది.

* * * *

తిరపతినుండి వస్తూ సరాసరి తన ఇంటికే తీసుకెళ్ళాడు లలిత్ కర్పూరికను. కర్పూరిక బాగానే పేచీ పెట్టింది. కానీ ఆమె ఆటలు సాగనివ్వలేదు లలిత్. అతనికి సపోర్టుగా తల్లి, తండ్రులుకూడా ఉండటంతో అతన్ని అనుసరించక తప్పలేదు.

"ఎందుకొచ్చిన గొడవ? డెలివరీ అయ్యేవరకూ ఎలాగో కళ్ళు మూసుకొని అతనింట్లో పడివుండి, ఆ మాయదారిబిడ్డను అతనికే అప్పగించి, ఇక ఆ తర్వాత తేలిగ్గా బయటపడొచ్చు! అతనడుగుతున్నది కూడా అదేకదా...!" మనస్సులో ఇలా నిర్లక్ష్యంగా అనుకునే, అతనితో అతనింటికి చేరింది కర్పూరిక. అలా పెడత్రోవన ఆలోచిస్తు, తనకు తానుగా ఎంత పోగొట్టుకొంటున్నదో ఆమెకర్థం గావటం లేదు.

ఇల్లు ఇంక కొద్ది క్షణాలలో రాబోతున్నదనగానే కర్పూరికను మరోసారి గంభీరంగా హెచ్చరించాడు లలిత్.

"నువ్వు నా యింట్లో ఎట్టి అఘాయిత్యానికి పూనుకున్నా నిన్ను క్షమించేది లేదు! ఆ విషయం బాగా గుర్తుపెట్టుకో...! అంతేకాదు, మరో విషయం కూడా. 'ఇతను నన్నేం చేస్తాడులే'? అని సాహసించావో, ఆ మరుక్షణాన నాలో సజమైన రాక్షసుడ్ని చూడవల్సి వస్తుంది నువ్వు. నువ్వు చావటానికి ప్రయత్నించటం అటుంచి, నిన్ను నేనే నా చేతులారా చంపి, నీ శవాన్ని కూడా అడ్రసు లేకుండా చేసి, నువ్వు ఎవరితోనో వెళ్ళిపోయావని ప్రచారం చేస్తాను.

...కారు లలిత్ ఇంటివైపు సాగిపోతుంటే, మౌనంగానే కళ్ళు తుడుచుకున్నారు శంకరం దంపతులు, కానీ ఆ తర్వాత కళ్యాణిని చుట్టుకుపోయి, బిగ్గరగా రోదించారు వాళ్ళలా బాధపడుతుంటే కళ్యాణికి కూడా దుఃఖము ఆగలేదు. ఎలాగో దుఃఖాన్ని కంట్రోలు చేసుకొని, వాళ్ళను ఊరడించి, ఇంటిదగ్గర దింపి, తను ఇంటికి చేరింది.

• • •

తనకు కేటాయించిన గదినుండి, మెల్లిగా, పిల్లిలా అడుగులో, అడుగు వేసుకుంటూ బయటకొచ్చి అటు, ఇటు కాస్త భయం, భయంగాచూసి, ఇక ఆ తర్వాత నెత్తిమీదకు కొంగు లాక్కొని, చక, చక అడుగులువేస్తు గేటు దగ్గరకు చేరి, 'అమ్మయ్య' అనుకొని ఉత్సాహంగా గేటు తీసింది. బయటకు ఒకడుగు వేసి... భయంతో బిగుసుకుపోయింది.

అక్కడ చేతిలో కాలుతున్న సిగరెట్టుతో రౌద్రాకారంతో నిలబడి వున్నాడు లలిత్. ఆ సిగరెట్టు లాగానే అతని హృదయం కూడా కాలిపోతోంది! అతని కళ్ళల్లో ఎర్ర జీరలు భయంకరంగా కనబడుతున్నాయి.

అతను ఏమీ మాట్లాడక పోవటంతో, కర్పూరిక మరీ భయపడింది. విసురుగా గడ్డం పైకెత్తి, ఆమె మొహంలో మొహంపెట్టి, ఒక రెండు నిముషాలుచూసి, మరలా వదిలేశాడు. అతనినలా చూస్తుంటే స్పృహ తప్పుతున్నట్టుగా వుంది కర్పూరికకు. అది గమనించినట్లుగా, అమాంతము కర్పూరికను రెండు చేతులమీదుగా ఎత్తుకొని, స్పీడుగా నడిచి, ఆమె గదిలోని మంచము మీద కూలేశాడు. నోరు మెదపాలంటేనే ధైర్యం చాలటంలేదు కర్పూరికకు. అతనేమీ మాట్లాడకపోవటం ఆశ్చర్యాన్ని, భయాన్ని, కల్గిస్తున్నది కర్పూరికకు.

"నిన్ను ముందే హెచ్చరించాను. ఇలాంటి పిచ్చివేషాలు వేయొద్దని. నా కళ్ళనుండి నువ్వు ఎప్పుడూ తప్పించుకోలేవని గుర్తుపెట్టుకో....! నీ రెటమతాన్ని భరించటానికి నేనిప్పుడు నీ భర్తను, ఈ విషయం అసలు మర్చిపోవొద్దు" కర్పూరికవైపు కసిగా చూస్తు హెచ్చరించాడు లలిత్. అప్పుడు కూడా అంతకుముందు లాగానే భయంగా, జాలిగాబిహేవ్ చేస్తే వదిలేశేవాడే కర్పూరికను. కానీ...అలా కాకుండా రోషంగా, పొగరుగా తలెగరేయటంతో అతనికి పెద్దకోపం వచ్చింది.



చప్పున ఆమె కూర్చున్న మంచముమీద కూర్చొని, ఆమె మొఖాన్ని రెండు చేతులలో బిగించి, కర్పూరిక గింజుకుంటున్నా వదలకుండా, పెదవులమీద పదే పదే గాఢంగా చుంబించాడు. నిస్సహాయురాలిలా ఉండిపోయింది కర్పూరిక. లలిత్ పైకి లేచి, ఆమెవైపు విజయగర్వంతో చూస్తూ ... నా ఆజ్ఞను అతిక్రమించినందుకు ఇది తీయటి నా మొదటిశిక్ష! ఇకముందుకూడా ఇలాంటి తీయటి శిక్షలు వేయించుకోవాలని కోరిగ్గావుంటే .... ఇక అది నీయిష్టం! కానీ ... ఒక్క విషయం. ఇకముందు శిక్షలు ఇలా సింపుల్‌గానే ఉండవ్. నీ ఒంట్లోని రక్తాన్ని మరిగించి నీకునువ్వే సిగ్గుపడేలా ఉంటాయి. "నాకు నువ్వు కావాలి!" అని నువ్వే నన్ను అడిగేలా ఉంటాయి. అలా అడుగుతున్నప్పుడు కుంచించుకు పోతున్న నీ మోమును చూస్తూ నేను పడిన ఆవేదనసంతా మర్చిపోవాలి."

లలిత్ ఉత్సాహంగా ఇంకా ఏదో చెప్పబోతున్నాడు. "స్టాపిట్! స్టాపిట్!" కోపంతో పెద్దగా అరిచింది కర్పూరిక. ఆమె మొహం కందగడ్డలా ఉంది. అయితే లలిత్ ఏమాత్రం తొణక్కుండా .... "భేష్! నీలోనూ చాలా పౌరుషం ఉందే ....? ఈ పౌరుషాన్ని చివరంటా ఇలాగే నిలబెట్టుకో .... బాగుపడతావ్. లేదా నా 'గెలుపు' ఖాయం" నవ్వుతూ అన్నాడు లలిత్.

"నో ... అలా ఎన్నటికీ జరగదు. నీ కలలు కల్లలవుతాయి." ఆడపులిలా గర్జించింది కర్పూరిక.

"భేష్! ఆ పట్టుదలమీదనే ఉండు. నీ శరీరాన్ని పువ్వులా కాపాడుకోవచ్చు. నా బిడ్డనూ నాకు సలక్షణంగా అందించవచ్చు" చెప్పి తన గదికెళ్ళిపోయాడు లలిత్.

తన గదిలోకి వెళ్ళగానే లలిత్‌ని నిలువెల్లా నీరసం ముంచెత్తింది. మంచానికడ్డంగా పడిపోయాడు. తలనరాలు చిట్లిపోతున్నంత బాధగా వుంది. మగవాడు కనుక పైకి దిగులు కన్పించకుండా ధీరువులా కర్పూరిక ఎదుట నటిస్తున్నాడేతప్ప, ఆమె దగ్గరనుంచి ఆవతలకి రాగానే నిలువెల్లా నీరసం, దుఃఖం, అతన్ని బాధిస్తున్నాయి. తన బ్రతుక్కి అర్థం ఏమిటో అర్థంగాక, సతమతమవుతున్నాడు.

ఒక బండరాయికి, ఒక మూర్ఖురాలికి, తన హృదయాన్ని అర్పించి ఎంత పోగొట్టుకోవల్సి వస్తున్నదో అర్థమై కుమిలిపోతున్నాడు.

"అసలు కర్పూరిక ఉద్దేశ్యం ఏమిటి? ఆమెలో అసలు మార్పు వస్తుందా? లేక తన ప్రయత్నాలన్నీ వృధాయేనా? డెలివరీ అయ్యేవరకూ తను కఠినంగా ప్రవర్తించితే ఆ తర్వాత బిడ్డనుచూసి ఆమే మారుతుందని ఆశ పడ్తున్నాడు. తన ఆశ ఫలిస్తుందా? అప్పుడుకూడా కర్పూరిక మారకపోతే .... తనేంచేయాలి? తనసలు బ్రతగ్గలడా?" కణతలు నొక్కుకుంటూ అనుకోసాగాడు. ఎంత నిగ్రహించుకున్నా ఆగకుండా, అతని కళ్ళు ధారాపాతంగా వర్షించసాగాయి. అలా ఎన్నో కన్నీళ్ళు ఖర్చయి పోయాకగానీ... అతని మనస్సు శాంతించలేదు. నిద్రాదేవి

వరించలేదు అతన్ని.

ఉదయం టిఫిన్ పెడుతూ ... జ్యోతుల్లాంటి కళ్ళతో ఉన్న మనుమడ్నిచూసి "ఏమిట్రా నానీ? కళ్ళిలా ఉన్నాయేం? ఒంట్లో బావుందా అసలు?" అడిగింది లలిత్ నానమ్మ.

"బాగానేవుంది మామ్మా!" నీరసంగా జవాబిచ్చాడు.

"ఏంబాగో ఏమో?" బాధగా గొణుక్కుంటూ మనుమడి నుదురు తాకి చూసింది. కొంచెం వేడిగా ఉందంతే.

"నువ్వు చాలా తెలివితక్కువగా ప్రవర్తించావని అన్పిస్తున్నదిరా నానీ! అంత ఇష్టంలేని పిల్లను దేవురించి పెళ్ళిచేసుకునేఖర్మ నీకేంపట్టిందిచెప్పు? లేనిపోని బాధలు కొని తెచ్చుకున్నావు. నేను నిన్నిలా చూడటానికా బ్రతికున్నది?" ఆమె గొంతులో బాధ, నిష్ఠూరం, రెండూ విన్పించాయి. ఆమె పలికిన చివరి వాక్యానికి లలిత్ కన్నుల నుండి రెండు కన్నీటి చుక్కలు టప, టప రాలి టిఫిన్ ప్లేటులో పడ్డాయి.

అప్పుడే అక్కడికెందుకో రాబోయిన కర్పూరిక కళ్ళబడిందాదృశ్యం. మనుమడ్ని చూసి బాధగాఅన్న మామ్మ మాటలుకూడా కర్పూరిక చెవులబడటంతో, ఒక్క క్షణం కర్పూరిక మనస్సు మెత్తబడింది. ఆ వృద్ధురాలు అలా బాధపడుతుంటే గిల్టీగాకూడా ఫీలయింది. కానీ... మరుక్షణంలోనే ఏదో దెయ్యం ప్రవేశిస్తు ఉంటుం దామెలో.

"ఏమ్మా! ఏంకావాలి? రా! అక్కడే ఆగిపోయావేం? నీ భర్తకు నువ్వొచ్చి వడ్డించుకుంటే నాకిశ్రమ తప్పుతుంది. ఇంకా ఎంతకాలం ఈ ముసిల్ది చాకిరి చెయ్య గలదు చెప్పు?" కర్పూరిక నుద్దేశిస్తూ అంది మామ్మ. కర్పూరిక మాట్లాడలేదు. విసురుగా ప్లేటులో చేయి కడుక్కొని వెళ్ళిపోయాడు లలిత్. అతనలా అసహ్యంగా వెళ్ళిపోవటం తనను అవమానించినట్లే భావించింది. కర్పూరిక.

కర్పూరిక ముఖం బాధతో కమిలిపోవటం గమనించి "పిచ్చిపిల్లా! అలా బాధపడటం దేనికిచెప్పు. ఇది నీఇల్లు, నీ సంసారం! వాడిలో నీకు నచ్చని గుణమేదైనా ఉంటే, మెడలొంచయినా సరే, వాడ్ని నీకనుగుణంగా మార్చుకో...! దాన్ని ఎవ్వరమూ కాదనం. అంతేకాని ఇలా బద్ధశత్రువులుగా ఉండటం ఏం బాగోలేదు తల్లీ! లాలనగా నచ్చజెప్పబోయింది మామ్మ.

"అసలు ఆ మనిషంటేనే ఇష్టం లేనప్పుడు ఎలా మార్చుకోను? ఏది మార్చుకోను? నాకసలు పెళ్ళి అంటేకూడా ఇష్టంలేదు." కోపంగా చెప్పింది కర్పూరిక.

"ఎందుకని?" కాస్త విసుగ్గా అడిగింది మామ్మ. దానికిమాత్రం సమాధానం చెప్పలేకపోయింది కర్పూరిక. "నీకసలు తెలిస్తేగా నువ్వు చెప్పటానికి" గంభీరంగా పలికి అక్కడినుండి వెళ్ళిపోయింది మామ్మ. ఆమెమీద కోపం రాకపోయినా ... ఎందుకో కోపం వచ్చి .... చర చర తన గదిలోకి వెళ్ళి దిండు గలీబు లాగి, బ్లేడుతో పనిగట్టుకొని మరీ చించి, దానిలోని దూదినంతా కసిగా ఆ గదంతా విసిరేయసాగింది.



"అది నీ బాబుగాడి సొమ్మనుకుంటున్నావా? అలా చేస్తున్నావ్" గుమ్మంలో లలిత్ స్వరం వినబడి నిటారుగా అయింది.

"సిగ్గులేకపోతేసరి! అన్నీ వెధవ పనులే. ముందాదూదంతా జాగ్రత్తగా ఎత్తు." ఘాటుగానే హెచ్చరించాడు లలిత్.

"నేనెత్తను!" పొగరుగా అంది కర్పూరిక

"ఎత్తవూ ....?" రెట్టించాడు.

"ఎత్తను!"

"నువ్వసలు మంచిగా మాట వినవు. నాకుతెల్సు. పనిష్‌మెంట్ ఇస్తేతప్ప ఎత్తవా?" కోపంగా అన్నాడు. అయినాసరే! నిర్లక్ష్యంగానే చూసింది కర్పూరిక

ఒక్కొక్క అడుగే వేస్తూ సమీపించాడు. "రాత్రి ఇచ్చిన తీయటి ముద్దులిస్తానని భ్రమ పడుతున్నావేమో? ఇలాంటి వెధవ పనికి అలాంటి ముద్దులు వేస్ట్‌చేయను. ఆ విషయం బాగా గుర్తుపెట్టుకో. ఇప్పుడది బుద్ధిగా ఎత్తకపోతే ఏం చేస్తానో తెల్సా?"

"ఏంచేస్తావేం?" అన్నట్లు పొగరుగా తలెగరేసింది కర్పూరిక. "ఇదిగో! దీనితో నీ తాట వలిచి, ఇంక కొద్దిరోజుల్లో నీ గర్భంనుండి బయటపడే నా బిడ్డకు చెప్పులు కుట్టించుకుంటాను." బెదిరింపుగా అన్నాడు. అతనివైపుచూసి భయంతో కంపించింది.

అతను పాంట్‌కి పెట్టుకున్న బెల్టును ఊడదీస్తు కన్పించాడు. అతనిని చూస్తుంటే అతనన్నంతపనీ చేసేలా ఉన్నాడని భయపడి, మనస్సులో శాపనార్థాలు! పెడుతూనే గబ, గబ, దూదంతా ప్రోగుచేసింది. లలిత్‌కి నవ్వొచ్చినా కంట్రోల్ చేసుకున్నాడు.

అంతా ప్రోగుచేసి, అవమానభారంతో ముక్కుపుటాలు ఎగరేస్తు లలిత్‌ని చుర, చుర చూస్తు నిల్చుంది, ఆవేశంతో ఆమె గుండెలు కూడా ఎగిసిపడ్తున్నాయి. పల్చని నైలాను పమిటలోనుంచి అందమైన, ఎత్తయిన ఆమె వక్షస్థలం లలిత్‌ని రెచ్చగొడ్తోంది! అలాగే ఇంక కొద్ది క్షణాలు అక్కడే ఏం చేసేవాడో కాని వెంటనే అక్కడినుండి తప్పుకున్నాడు.

ఆ రాత్రికి మామ్మ ఎంత బ్రతిమాలినా భోంచేయకుండా పడుకుంది కర్పూరిక. లలిత్ బాగా ప్రొద్దుపోయిన తర్వాత ఇంటికొచ్చాడు. భార్య భోంచేయలేదన్న విషయాన్ని మామ్మ ద్వారా విని-వెంటనే కర్పూరిక దగ్గరికొచ్చాడు. ఏదో పుస్తకం చదువుతోంది. కర్పూరిక.

"భోంచేయలేదట?" విసుగ్గా అడిగాడు. జవాబివ్వలేదు. "మాట్లాడవేం? అన్నంమీద అలిగేవాళ్ళంటే నాకసహ్యం! బుద్ధిగా వచ్చి భోంచేయి. నువ్వు పస్తుండి కోరి, కోరి నీ ఆరోగ్యం పాడుచేసుకుంటే ఇక్కడ బాధపడేవాళ్ళు ఎవరూ లేరు. కానీ ఆ పని నా బిడ్డను నాకందించిన తర్వాతచేయి. అప్పుడు మేమెవ్వరం నిన్ను తినమని బలవంతం చేయం" కోపంగా అన్నాడు లలిత్.

నాకక్కరలేదు"! ఎందుకో కాస్త దూకుడు తగ్గించింది కర్పూరిక.

"మాట్లాడవేం ? ఎందుకులేదు" ? మరోసారి రెట్టించాడు "ఏమో"? చిసుగ్గా చెప్పింది కర్పూరిక.

"నీకొకటి తెల్సి ఏడ్చింది కనుకనా ?" హేళనచేసి- "మర్యాదగా వెంటనే వచ్చి భోంచేయి. లేదా నేనే నీ నోట్లో కూరవల్సివస్తుంది జాగ్రత్త. అలా మోజుగా ఉంటే చెప్పు. అలాగే చేస్తాను" అతను గంభీరంగా అనాలని ప్రయత్నించినా, అతని గొంతులో కాస్త చిలిపిదనం తొంగి చూసింది. రుస, రుసలాడుతూ డైనింగ్ హాల్లోకి వచ్చింది.

"నాక్కూడా పెట్టు మామ్మా...! ఈవిడగారు బెట్టు తీస్తే తప్ప, ఏ పనీ సక్రమంగా చేయదు" కుర్చీలో కూర్చుంటూ అన్నాడు. మామ్మ నవ్వుకుంటూ అక్కడినుండి అవతలికి వెళ్ళిపోయింది ఏదో పని ఉన్నట్లుగా. అన్నీ టేబులుమీదనే ఉన్నాయికదా! వాళ్ళే వడ్డించుకు తింటారులే! అని ఆమె ఉద్దేశ్యం.

"నేనూ తీయగలను!" రోషంగా అంది కర్పూరిక. "ఏమిటి... నువ్వా బెట్టు తీస్తావా ? ఆఁ... తీయాల్సిందే పమిటను" వెక్కిరించాడు. అప్పుడెందుకో చప్పున తన పమిటవైపు చూసుకొని, సిగ్గుతో కుంచించుకుపోయింది. నైలాను పమిట జారిపోయి వక్షస్థలం నగ్నంగా ఉంది. లలిత్ చిలిపిగా నవ్వుతూ వడ్డించుకోసాగాడు. పమిట సరిజేసుకొని విస, విసలాడుతూ ఒకేసారి అన్నికలిపి ముద్దచేసుకొని ఉక్రోషంగా తినసాగింది కర్పూరిక. లలిత్ ఇల్లెగిరిపోయేలా నవ్వాడు. అతని నవ్వుకు సర్వెంట్, మామ్మ కూడా, అక్కడకు పరిగెత్తుకొచ్చి, విస్తుపోయారు.

"ఛీ ..! దెయ్యాలకొంప...!" చేయి కడుక్కొని చిర, చిరలాడుతూ తన గదిలోకి వెళ్ళిపోయింది కర్పూరిక. వాళ్ళను చూడగానే లలిత్ నవ్వు తక్కున ఆగిపోయింది. క్షణంలోనే గంభీరంగా మారిపోయిన అతని మోమునుచూసి, పలకరించటానికి ధైర్యం చాలక మామ్మ, ఆమెవెంట సర్వెంట్ కూడా మౌనంగా నిష్క్రమించారు.

* * * *

కర్పూరికను చూడటానికి తల్లి, దండ్రులు, చెల్లెలు కావ్య కూడా ఎంతో సంబరంగా వచ్చారు. వాళ్ళను కనీసం మర్యాదకోసమైనా పలకరించకపోగా... ఏవేవో మాటలతో తూలనాడింది. శంకరంగారి మొహం రక్తం లేనట్లు పాలిపోవటం చూసిన లలిత్ ఉగ్రుడై, భార్యమీద చేయి చేసుకోబోయాడు.

"అలాంటి రాక్షసిమీద చేయి చేసుకొని, నీ చేతులనెందుకు పాడుచేసుకుంటావ్ బావా ?" హేళనచేస్తు మాట్లాడింది కావ్య. ఆ అమ్మాయి అలా అంటుందని ఏ ఒక్కరూ ఊహించలేదు. అందుకే నోట మాటరానట్లు ఉండిపోయారు.

"పదండి నాన్నగారూ ! ఇలాంటి కూతుర్ని కన్నందుకు మీరు-ఇలాంటి భార్య దొరికినందుకు బావ సిగ్గుపడటం లేదేమో కానీ... ఇలాంటి తోబుట్టువు



మాకుందని చెప్పుకోటానికి మాకు మాత్రం చాలా సిగ్గుగా ఉంది...!" మొహమంతా అసహ్యాన్ని నింపుకొని మాట్లాడి, అక్కడినుండి స్పీడుగా వెళ్ళిపోయింది కావ్య.

పాలిపోయిన మొహాలతో వెనుదిరిగారు కర్పూరిక తల్లి దండ్రులు. వెళ్తున్న వాళ్ళను దిగులుగా చూశారు లలిత్, మామ్మలు. వాళ్ళు వెళ్ళగానే ముసుగుదన్ని పడుకొంది కర్పూరిక.

భార్యమీద విపరీతమైన కోపం వచ్చింది లలిత్‌కి. ఎంతో శాంతమూర్తి అయిన మామ్మకు కూడా ఆరోజు కర్పూరిక ప్రవర్తన ఎంతో వెగటుగా అన్పించి భోజనానికి రమ్మనమని కూడా పిలవలేకపోయింది.

ప్రతిరోజూ మూడు పూటలా టిఫిన్‌కీ, భోజనానికీ కూడా పిలవందే ఆ గది నుండి బయటకురాదు కర్పూరిక. ఆ రోజు కూడా అలాగే పిలుస్తారని ఆశించిన కర్పూరికకు చాలా ఆశాభంగమైంది.

ఎవరూ పిలవకుండా కామ్‌గా భోంచేసి పడుకున్నారు. ఉక్రోషంతో అలాగే పస్తు పడుకుంది కర్పూరిక. ఆరోజేకాదు ! ఆ మరునాడు కూడా ఎవరూ పిలవలేదు. కర్పూరికకు ఆకలి దంచేస్తున్నది. కానీ వెళ్ళి తినటానికి రోషం అడ్డొచ్చి అలాగే నిస్త్రాణగా పడుకొంది.

"ఈ పూటనైనా పిలిచేద్దాం ? అది పంతంగా ఊరుకుందని, మనమూ ఊరుకుంటే ఎలా....? అసలే కడుపుతో ఉన్న పిల్ల. ఆ పాపం మనకెందుకురా తండ్రీ" మనస్సును కంట్రోల్ చేసుకోలేక, మనుమడితో అంది మామ్మ.

"ఏం ఫర్వాలేదు ! తినకపోతే చస్తుందిలే దానికిలేని పాపం మనకు మాత్రం ఎక్కడినుండి వస్తుంది ? పోతే పోనీయ్ ! ఆ బిడ్డను కూడా. ఈ మహాతల్లి బుద్ధులే వస్తే.... అప్పుడింకా జుట్టు పీక్కోవల్సి వస్తుంది నేను" అతని మాటలు విని అవాక్కయిపోయింది మామ్మ. పెద్దగా అనడంవలన అతను మాట్లాడిన ప్రతిమాట, కర్పూరిక చెవులకు కూడా సోకింది. అతని గొంతులోని బాధను కక్షను అర్ధం చేసుకొని గాఢంగా నిట్టూర్చింది మామ్మ.

ఇక మూడోరోజు- మామ్మ మరీ వత్తిడి చేయటంతో భార్యను పిలవక తప్పలేదు లలిత్‌కి. 'నాకొద్దని' రాష్‌గా చెప్పటంతో, రెండోసారి బ్రతిమాలకుండా పంతంగా ఇవతలికొచ్చేశాడు. అతను రెండు మూడుసార్లు పిలుస్తాడని అప్పుడు వెళ్ళొచ్చని బింకంగా ఉన్న కర్పూరిక పని ఇరకాటంలో పడిపోయింది.

ఒక ప్రక్క ఆకలి ! మరోప్రక్క పంతం ! పగలంతా ఎలాగో నిగ్రహించుకున్నా, ఇక ఆ రాత్రికి ఆకలికసలుండలేక పోయింది.

అందరూ నిద్రపోయాక నిర్ధారించుకున్నాక మెల్లగా డైనింగ్ టేబుల్ దగ్గరకుచేరి, డిష్‌లోని అన్నాన్ని ఏమీ కూర కలుపుకోకుండానే... ఆత్రంగా తిని, రెండు అరిటిపళ్ళు కూడా అవురావురుమంటూ తిని, ఒక వాటర్ బాటిల్ ఎత్తి పట్టుకొని గడ, గడ త్రాగేసి, తలెత్తిచూసి నిశ్చేష్టురాలైంది !

ద్వారం దగ్గర నిలబడి, కర్పూరికవైపే చూస్తూ గమ్మత్తుగా నవ్వుతున్నాడు లలిత్. అతనలా చాలాసేపటినుండి చూస్తున్నాడని ఊహించలేక పోయింది కర్పూరిక.

"దాహంవేస్తే వచ్చాను!" తడబాటును సరిచేసుకొని, నిర్లక్ష్యంగా చెప్పింది. లలిత్ పక, పక నవ్వుతూ "నీ అబద్ధం చాలా అందంగా ఉంది. ఆ అన్నం, అరటి పళ్ళు పిల్లి తిన్నదా? తిండితిన్నావులేగాని, ఇప్పటికైనా అతని విలువ గ్రహించావా? మొండితనంతో, అర్థంలేని మూర్ఖత్వంతో, బ్రతకటానికి ప్రయత్నంచేస్తే ఇలాగే దెబ్బతింటావ్. ఇప్పుడెలా అయితే ఆకలికి తట్టుకోలేక దొంగతనంగా తిన్నావో ... ఇక ఏదైనా ఇంతేనని బాగా గుర్తుపెట్టుకో!" గూడార్థంగా పలికాడు లలిత్.

"నేనేమీ దొంగతనంగా తినలేదు. నా ఇంట్లో నా ఇష్టమొచ్చినప్పుడు తింటాను" ఆమెకు తెలియకుండానే చప్పున అనేసింది.

"ఓహ్ ...! ఇది నీ ఇల్లా? భలే గమ్మత్తుగా వుందే! ఇది నీ ఇల్లనుకొని, 'వీడు' నీ భర్తనుకొని బాలా లక్షణంగా సరసారం చేస్తున్నావ్‌కదూ?" వ్యంగ్యంగా మాట్లాడాడు లలిత్. సమాధానం చెప్పలేక, కోపంతో చిందులు వేస్తూ తన గదిలోకి వెళ్ళి పడుకుంది.

తెల్లారాక లలిత్ డైనింగ్ హాల్లోకొస్తూ కర్పూరికకు వినపడేలా "మామ్మా! రాత్రుళ్ళు చాలా జాగ్రత్తగా ఉండండి. మన ఇంట్లో ఒక పెద్ద పిల్లి తయారై, అన్నీ తినేస్తోంది!" పెద్దగా అన్నాడు మామ్మతో. మనుమడి నవ్వుచూసి, ఆమెకంతా అర్థమైపోయింది.

"నీలాంటి అల్లరి ఎలుకని పట్టటానికే అది వస్తున్నదేమోరా?" సరదాగా అంది మామ్మ.

"అదుగో! అందుకే నాకో్కపం వచ్చేది" చిరుకోపంగా అన్నాడు లలిత్. మామ్మ నవ్వింది.

టిఫిన్ చేస్తుండగా కళ్యాణి వచ్చింది. ఏదో మొక్కుబడిగా కర్పూరికను పలకరించి, ఆ తర్వాత లలిత్ గదిలో దూరింది. ఒకటే కబుర్లు! ఒకటే నవ్వులు! ఆ ఇంట్లో ఎవరూ లేనట్టే వాళ్ళిద్దరూ ప్రవర్తిస్తుంటే, కర్పూరికకు వళ్ళంతా కారం రాసుకున్నట్లుగా అన్పించింది.

"పరాయి మగాడితో అలా ప్రవర్తించటానికి కళ్యాణికి సిగ్గేలాలేదు? ఆ లలిత్‌కిమాత్రం ఆవేంబుద్ధులు? మనస్సులో అనుకుంది. కానీ ... వెంటనే "నీలాంటి భార్యను కట్టుకుని అతనేం సుఖపడుతున్నాడు? అందుకే అతనిదారి అతను వెదుక్కుంటున్నాడు. అందులో తప్పేముంది?" అంతరాత్మ మందలించేసరికి చెవులు, నోరుకూడా మూసుకొని పడుకుంది.

* * * *

"అందరికళ్ళుగప్పి, చాలా జాగ్రత్తగా వెళ్ళిపోగలుగుతున్నానన్న ఆనందంతో



కర్పూరిక ఉత్సాహంగా ట్రైనెక్కి కూర్చుంది. "త్వరగా బయల్దేరితే బాగుండు!" ననుకుంటూ తలెత్తి చూసిన కర్పూరిక రాయిలా బిగుసుకుపోయింది. తనవైపే తీవ్రంగాచూస్తూ నిలబడిన లలిత్‌ని చూసి, నోరు తడిచేసుకోవల్సి వచ్చింది! తన చుట్టూ వున్న ప్రయాణీకుల్ని చూసి, కాస్త ధైర్యం తెచ్చుకుంది. మనస్సులో ఒక ఉపాయం చటుక్కున మెరిసింది.

"ఊఁ.... దిగు!" గర్జించాడు. కర్పూరిక తనను కాదన్నట్లు చూసింది. రెక్కబట్టి లాగాడు లలిత్. "నేను రాను....! ఇతనెవరో రౌడీ! నన్ను వెంబడిస్తున్నాడు. దయచేసి నన్ను కాపాడండి!" అందరివైపు చూస్తూ దిగులుగా చెప్పింది.

"ఏయ్! ఆ అమ్మాయిని వదులు!" ఒకరిద్దరు కర్పూరికను సానుభూతిగా చూస్తు లలిత్‌ని హెచ్చరించారు. మిగతావారు ఆదొక చోద్యంగా చూస్తున్నారు.

"ఎందుకు వదలాలి? ఆమె నా భార్య" కోపంగా అన్నాడు లలిత్. "అంతా అబద్ధం! అతనెవరో నాకు తెలీదు. నన్ను కాపాడండి!" రుద్ధస్వరంతో చెప్పింది.

"ఏయ్! ఏమిటా దౌర్జన్యం? ఆ అమ్మాయిని వదులు!" ఒక యువకుడు కోపంగా అన్నాడు.

అప్పటికి ఆ పెట్టెలోని ప్రయాణీకులందరూ ఇలాటి సీనుల గురించి రక, రకాలుగా వాఖ్యానిస్తున్నారు.

"వదలకపోతే?" నిర్లక్ష్యంగా పలికాడు లలిత్. "వదలకపోతే పోలీసుల చేతుల్లో ఒళ్ళు హూనమవుతుంది...." ఆ యువకుడు హేళనగా అన్నాడు.

"ఈ ఫొటోలు పోలీసులకు చూపిస్తే, ముందు ఆమె ఒళ్ళు, ఆ తర్వాత నీ ఒళ్ళు హూనమవటం ఖాయం!" జేబులోని ఫోటోలని తీసి చూపిస్తు అన్నాడు లలిత్. ఆ ఫొటోలవైపు చూసిన కర్పూరిక ప్రైప్రాణాలు పైనే ఎగిరి పోయాయి. లలిత్ చేతిలోని ఫొటోలని చూసి అక్కడున్నవారందరూ కర్పూరికను తిట్టి పోయసాగారు.

"తాళి గట్టిన భర్తను పట్టుకొని రౌడీ అంటానికి నీకు బుద్ధెక్కడ లేదమ్మాయ్ ఫో! భర్తతో బుద్ధిగా వెళ్ళు! చదువుకున్న పిల్లలా కూడా కన్పిస్తున్నావ్! ఇవేం చేష్టలు?" ఒక వృద్ధుడు కర్పూరికను తీవ్రంగా మందలించాడు.

తిరపతిలో తీయించుకున్న తమ పెళ్ళి ఫొటోలని నవ్వుకుంటూ జేబులో పెట్టుకొని "ఊఁ.... దిగు...!" చేయిపట్టి క్రిందకు దించి స్టేషన్ బయటకు నడిపించి, కారులో కూలేసి స్టార్టు చేశాడు. కారు ఇంటికి చేరేవరకూ ఏం మాట్లాడలేదు లలిత్. బితుకు, బితుకు మంటున్న గుండెలతో కూర్చుంది కర్పూరిక.

కారు ఇంటి ముందాగగానే ఖంగారుగా ఎదురొచ్చారు మామ్మ. కర్పూరిక తలొంచుకొని గబ, గబ తన గదిలోకెళ్ళి తలుపులేసుకుంది. ఏదో మాట్లాడాలని ప్రయత్నించిన మామ్మకు మాట్లాడవద్దని సైగచేసి, వెళ్ళి కర్పూరిక గది తలుపులమీద చప్పుడు చేశాడు.

భయం భయంగానే తలుపులు తీసింది. ఎదురుగా లలిత్ ! అతన్ని చూడగానే ఒళ్లు గుర్తొచ్చి గుండె వేగంగా కొట్టుకోసాగింది.

"ఇదంతా భయమేనా ? లేక నేను బహుమతి ఇవ్వబోతున్నందుకు కులుకా?" ఆమె ముక్కుమీదనుండి గొంతుదాకా చేత్తో సన్నగా రాస్తూ అన్నాడు. అతని పాంటుకి బెల్ట్ ఉందేమోనని గాభరాగా చూస్తోంది కర్పూరిక.

"మాట్లాడవేం ? నా హెచ్చరికలంటే నీకంత నిర్లక్ష్యమన్నమాట !" ఉన్నట్లుండి అతని గొంతులోకి కఠినత్వం వచ్చేసింది.

"నా కళ్ళుగప్పి ఎక్కడికి వెళ్ళాలని నీ ఉద్దేశ్యం ?" కర్పూరిక కళ్ళల్లో కళ్ళుపెట్టి క్రూరంగా అడిగాడు.

"ఇంకెప్పుడూ వెళ్ళను !" ఎప్పుడూ నొక్కి తగ్గని కర్పూరిక అతని నడుము కున్న బెల్టును చూడగానే ఖంగారుగా చెప్పింది. అందుకు లలిత్ గమ్మత్తుగా నవ్వుతూ "ఇప్పుడు దీన్ని ఉపయోగించనులే !" అన్నాడు. అతని మాటల్లోని శ్లేష అర్థంకాలేదు కర్పూరికకు.

"మంచము దగ్గరికి పద ...!"

"ఎందుకు ?" పెదాలు తడుపుకుంటూ అడిగింది. "రేప్ చేయటానికి" నింపాదిగా చెప్పాడు లలిత్.

"ఛీ... ! నీకు సిగ్గులేదూ ? నాకిష్టం లేదని చెప్పినా, నా వెంట పడటానికి."

"నాకెందుకు సిగ్గు ? అది నీకుండాలికాని .... అదీ పోగొట్టుకున్నావ్ ! అందుకే ఇలా బిహేవ్ చేస్తున్నావు. నీ 'ఇష్టమేమిటో' నాకొక్కడికే బాగా తెల్సు ! అయినా నీ ఇష్టంతో నాకు పనేంటి ?" అల్లరిగా నవ్వాడు.

"మరి దేనితో పనినీకు ?" హేళన చేసింది కర్పూరిక.

"దేనితోనంటే ... దీనితో ..." ఆమె పమిటను ఒక్కలాగు లాగాడు. నగ్న వక్షస్థలాన్ని రెండు చేతులతో కప్పుకుంది కర్పూరిక.

"ఇంత సిగ్గు ఉన్నదానివైతే ఆ పనిచేయవు !" కసిగా ఆమెను ముద్దాడాడు.

"నీ అధరాలు అదిరినా లాభంలేదు ! ఇలాగే నువ్వు చేసిన తప్పు ఒక్కొక్క దానికి ఒక్కోవిధంగా శిక్షిస్తూ నీలోని ఆవేశాన్ని, కోరికల్ని ఒకేసారి పూర్తిగా చల్లార్చకుండా కొస్త కొస్తగా నేను ఆస్వాదిస్తూ నిన్ను పూర్తిగా పిచ్చిదాన్ని చేసి ఆనందిస్తాను ! నేనెలాఅసంతృప్తితో ఫీలవుతున్నానో ... నువ్వు అంతకు రెట్టింపు అసంతృప్తితో ఫీలవ్వాలి. నాకేం మగాడ్ని ! కావాల్సిన సుఖం మార్కెట్లో దొరుకుతుంది. కానీ .... నువ్వో ....?"

నిస్సహాయంగా చూస్తూండిపోయింది కర్పూరిక. ఆమెతో నిమిత్తం లేకుండానే ఆమె కళ్ళనుండి నీళ్ళు కారసాగాయి. అతను వెళ్ళిన తర్వాతనైనా జాకెట్ బటన్స్ పెట్టుకోవాలని గానీ, పమిటనుకప్పుకోవాలనిగానీ ఆమెకుతట్టలేదు. పిచ్చిచూపులు చూస్తూ వుండిపోయింది. సత్తువంతా ఎవరో తోడేసినట్లుగా ఉందామెకు.



ఒంట్లోని రక్తం మరగుతున్నట్లు, నరాలు చిట్లిపోతున్నట్లు, తన శరీరం తన వశం తప్పుతున్నట్లు ఏవేవో బాధలు ఒంట్లో. 'ఫలానా' అని చెప్పలేని వింత నరకం! అలాంటి స్థితిలో గిలగిల్లాడడం కర్పూరికకదే మొదటిసారి !

నిట్టూర్పుల శోభలు, పొగిలి, పొగిలి రగులుతున్న పరితాప అగ్నికణాలు.

ఆమెనాస్థితిలో చూసిన లలిత్ హృదయం ఒక్కక్షణం ద్రవించింది, కానీ... కర్పూరిక తననవమానిస్తున్న తీరు గుర్తుకు రాగానే కాఠిన్యం ఆక్రమించింది.

"ఇకముందుకూడా ఇలాగే వుంటాయి నా పనిష్మెంట్లు. నీవందుకు ఇష్టపడితే, నాకేం అభ్యంతరంలేదు. కాకపోతే నాకు కాస్త శ్రమేకదా ?" తమాషాగా భుజాలెగరేసి ఠీవిగా ఆ గదినుండి నిష్క్రమించాడు.

అతను నిష్క్రమించాకకానీ పూర్తి స్పృహలోకి రాలేకపోయింది కర్పూరిక. వచ్చాక సిగ్గుతో, అవమానంతో ముడుచుకుపోయింది. జాకెట్ బటన్స్ పెట్టుకొని, పమిట వేసుకొని, మంచముమీద గువ్వలా ముడుచుకుని పడుకుంది.

గుండెనెవరో ఇనుప పిడికిళ్ళమధ్య నలుపుతున్నట్లు ఒకటే బాధ. అది ఛాతీలో నెప్పో, మనస్సులోని క్రూరమైన బాధో, తెలియనంతగా వుంది.

అప్పటికప్పుడు లలిత్‌ని సమీపించి, అతనిమీద రాక్షసిలా పడి అతని శరీరమంతా తన పంటిగాట్లతో గాయపరచాలని బాగా కోరిగ్గా ఉంది. కాని మంచములో నుండి లేచి, నడిచివెళ్ళే ఓపిక లేక అలాగే వుండిపోయింది.

కాసేపటికి లలిత్ పాలగ్లాసుతో తిరిగొచ్చాడు. "లే...! లేచి పాలుత్రాగు !" సున్నితంగానే హెచ్చరించాడు. "పెంకితనం చేయక లే ! వేడి లేకపోతే త్రాగాలని పించదు," భుజంపట్టి అన్నాడు. కర్పూరిక కళ్ళు తెరవలేదు.

"నాకు అనవసరంగా కోపం తెప్పించక లేచి త్రాగు, ఇంకా 'ముద్దులమోజు' తీరలేదా ?" మామూలు స్వరంతో అన్నాడు.

'ముద్దులమోజు' అనేమాట వినపటటంతోనే చప్పున లేచి కూర్చుని, గ్లాసందుకొని గడ,గడ త్రాగేసి పడుకుంది, ఆప్యాయంగా మూతి తుడిచి, బ్లాంకెట్ కప్పి ఇవతలికొచ్చాడు లలిత్.

"తానిలా ప్రతిక్షణం ఆతనికి సునాయాసంగా లొంగిపోతూ, కీలుబొమ్మలా బ్రతికేకంటే ... ఒకేసారి చావటం మేలు !" మనస్సులో అనుకొని, ఒక్కఉదుటున లేచింది. ఫాన్‌వైపు, తను కట్టుకున్న చీరవైపు చూసింది. కాని .... వెంటనే తను అనుకున్న పని సాధించాలన్న పట్టుదల మనస్సులోకి రావటంతో .... ఆ ప్రయత్నం విరమించుకుంది.

"అతని బిడ్డను అతనెలాగైనా చూసుకోకుండా చేయటమే తన ధ్యేయం ; అప్పటివరకూ తను బ్రతికేఉండాలి ! ఆ తర్వాతకూడా బ్రతికి అతన్ని సాధించాలి!" కసిగా అనుకొని తృప్తిగా నిద్రపోయింది కర్పూరిక.

"నానీ! రోజూ ఎవరో అమ్మాయితో, ఏదో ఒక టైములో కన్పిస్తూనే ఉన్నావట డాక్టరాంటీకి. ఎవరాపిల్ల?" కాస్త కోపంగానే అడిగింది మామ్మ.

"పలకవేంరా? అలా నవ్వుతావెందుకు?"

"ఇప్పుడావిషయం ఎందుకులే మామ్మా? బాగా ఆకలిగా ఉంది. త్వరగా వడ్డించు!" కాస్త విసుగ్గా అన్నాడు లలిత్.

"నీ వరస నాకేం నచ్చలేదురా!" కోపంగా అందామె.

"నా పెళ్ళాం వరస నచ్చుతున్నదా?" వెక్కిరింతగా అన్నాడు. ఆమె కామ్‌గా ఉండిపోయింది.

లలిత్ సుష్టుగా భోంచేసి, తన గదిలోకెళ్ళిపోయాడు. ఆమె నిట్టూరుస్తూ ఒక చోట కూలబడిపోయింది. ఈ సంభాషణంతా కర్పూరిక చెవులబడింది. కాని .... ఆ విషయం వాళ్ళకు తెలియదు. ఏదో తెలియని బాధతో, కసితో ఊగిపోయింది. ఈసారి చాలా పకడ్బందీగా ప్లాను సిద్ధం చేసుకుంది.

పనిమనిషిని తీసుకొని ఎప్పటిలా డాక్టర్ చెకప్‌కోసం హాస్పిటల్‌కి చేరింది. ప్రతి పదిహేను రోజులకొకసారి తప్పక డాక్టర్‌తో చెకప్ చేయించుకోవాలని లలిత్ హెచ్చరించాడు. అలాగే పనిమనిషిని తోడుతీసుకొని, ఇష్టం లేకపోయినా వెళ్ళి వస్తోంది, ఈరోజూ అలాగే పనిమనిషిని సాయం తీసుకొని హాస్పిటల్‌కి చేరింది. అలా అయితే అతననుమానించడని భావించింది.

లోపల డాక్టరు టెస్ట్ చేసేదాకా పనిమనిషి వరండాలోని బెంచీమీదనే కూర్చుంటుండెప్పుడు. అలాగే కూర్చుంది. ఎంతసేపు కూర్చున్నా కర్పూరిక బయటకు రాకపోవటంతో, అనుమానంగా లోపలకువెళ్ళి డాక్టరు కూర్చునే గదిలోకి తొంగి చూసి, ఆశ్చర్యపోయింది. ఆమె ఎవరో పేషంట్‌కి 'ప్రిస్క్రిప్షన్' రాస్తోంది.

"అమ్మా! కర్పూరిక అమ్మగారేరమ్మా?" మెల్లగా అడిగింది. "ఆమె వెళ్ళి అరగంటయింధిగా! నువ్వింకా బయటే ఉన్నావా? ఆమె నీకు కనిపించలేదా?" విస్తుపోతూ అడిగింది డాక్టరు.

"బయటి కసలు రానేలేదమ్మా! నేనక్కడే కూర్చుని ఉన్నానుగా! ఇంకా రాలేదేమిటా అని అనుమానం వచ్చి ఇప్పుడు మీ కాడకొచ్చాను."

"నీ మొహం! నువ్వెక్కడ నిద్రపోతున్నావో? అయినా ..., నీతోవచ్చి, నిన్ను కలవకుండా ఎలా వెళ్ళిపోతుందబ్బా? ఉండు ... అయినా ఒక్కసారి లోపలికెళ్ళి చూసి వస్తాను" అంటూ వెళ్ళి ఆమె చూసొచ్చి లేదని చెప్పింది. దాంతో పనిమనిషి గుండెల్లో రాయి పడింది. ఇంటికి తానొక్కతే వెళితే లలిత్‌బాబు ఏమంటాడో! భయపడింది. కాని .... కర్పూరిక విషయం డాక్టర్‌తో చెప్పటానికి సందేహించి, గిర్రున వెనుదిరిగి, బయటికొచ్చి ఆటోఎక్కి కూర్చొని అడ్రసు చెప్పింది. ఆమె గుండెలు భయంతో బిగుసుకు పోతున్నాయి.

ఎప్పటిలా ముందువైపుకు రాకుండా హాస్పిటల్ వెనుక వైపున ఉన్న మరో



ద్వారంగుండా కర్పూరిక బయటికి వెళ్ళటం పనిమనిషి గ్రహించలేకపోయింది. అలా వెళ్తుందేమోనని ఏమాత్రం అనుమానం వచ్చినా జాగ్రత్త పడేదే! డాక్టరుకూడా ఏమీ ఊహించక పోవటంవలన మామూలుగా టెస్ట్‌చేసి ఇవతలికొచ్చేసింది. బట్టలు సవరించుకొని ఆమే వస్తుందిలే అని డాక్టరు ముందుగా బయటికొచ్చింది.

ఇంటికి చేరగానే లలిత్‌తో ఖంగారుగా చెప్పేసింది పనిమనిషి. అప్పుడతను లక్కీగా ఇంట్లోనే ఉండటం అతని అదృష్టంగా భావించారు మామ్మ, పనిమనిషి కూడా.

ఆఘమేఘాలమీద కారులో బయల్దేరాడు లలిత్. చక్రంమీద అతని చేతులు కసిగా బిగుసుకుంటున్నాయి. కళ్ళల్లో ఎర్రజీరలు తొంగిచూస్తున్నాయి! మొహం క్రూరంగా మారింది. పట్టుదలతో బస్టాండ్, రైల్వే స్టేషను అన్నీ ప్రతి అంగుళం గాలించి, శోధించి వదిలాడు. కాని ... ఎక్కడా కర్పూరిక జాడలేదు. పోలీసు కంప్లైంట్ ఇద్దామని అనుకున్నాడు మొదట. కాని ... మరలా ఎందుకో సందేహించి పిచ్చి స్వరూపంతో ఇంటికి చేరాడు.

ఒంటరిగా వచ్చిన మనుమడ్ని చూసి -"అమ్మాయి కనిపించలేదా?" ఆత్రంగా అడిగింది మామ్మ. తల అడ్డంగా వూపి, పైకెళ్ళబోయాడు, ఆమె మనుమడ్ని కౌగలించుకొని బావురుమంది.

"ఊరుకో మామ్మా! ఒక పీడ విరగయిందని సంతోషించు ....!"

"నువ్వు మనస్ఫూర్తిగానే ఆ మాట అంటున్నావట్రా ....?" బాధతో కమిలిపోయిన అతని మోము వైపు చూస్తూ అడిగింది మాట్లాడలేకపోయాడు లలిత్.

"బాబూ! వాళ్ళ అమ్మా వాళ్ళింటికి, స్నేహితురాలింటికి కూడా వెళ్ళొచ్చావయ్యా?" జంకుగానే అంది పనిమనిషి.

అప్పుడు ఆ ఆలోచన వచ్చి, స్ప్రింగ్‌లా చెప్పకుండానే మామూలుగా వెళ్ళినట్టు వెళ్ళి పరిశీలించాడు. కాని... కర్పూరిక ఎక్కడా కన్పించలేదు, అర్ధరాత్రి దాకా పిచ్చివాడిలా వెదికి, వెదికి ఇంటికి తిరిగొచ్చాడు. మామ్మ భోంచేయమని బతిమాలినా వినిపించుకోకుండా, నిస్త్రాణగా పడుకుండిపోయాడు.

అతని ఆశల పల్లకి కూలిపోయింది. అలాగే ఒక పావుగంట నిరాశగా గడిపి, ఆ గదిలో ఊపిరాడనట్లనిపించి, టెర్రస్ మీదకు చేరాడు.

యధాలాపంగా టెర్రస్ ఒక మూలకు చూసిన అతని భ్రుకుటి ముడి పడింది. ఆ మూల ఏదో చాప చుట్టలా ఉండటం, మధ్యలో ఒకసారి కాస్త కదిలినట్లు అనిపించటంతో అనుమానంగా ఆ వైపుకు వెళ్ళాడు. ఆ చీకట్లో ఆ ఆకారం ఏమిటో అర్థం కాలేదతనికి, ఆ ఆకారాన్ని సమీపిస్తుంటే లలిత్ కాళ్ళు ఎందుకో కాస్త వణికాయికూడా. అలాగే మెల్లగా సమీపించాడు.

* * * *

బాగా దగ్గరికి వెళ్ళి చేయి వేసేసరికి ఆ ఆకారం ఏమిటో అర్థమై, అమితంగా ఆశ్చర్యపోయాడు, "ను....వ్వా....? నువ్వు.... ఈ చీకట్లో...ఇక్కడా...?" లలిత్ స్వరం తడబడింది కూడా.

ఆ చీకట్లో కర్పూరిక మోములోని మార్పులు కన్పించటం లేదుగానీ, ఆమె విపరీతమైన భయంతో కంపించిపోతున్నదని మాత్రం గ్రహించగలిగాడు లలిత్.

"మాట్లాడవేం...? ఇక్కడెందుకున్నావ్ ...? ఈ క్రొత్త నాటకం మరలా దేనికి నాంది ...?" కోపంగా అడిగాడు. కర్పూరిక గొంతు పెగలటంలేదు. అప్పటి వరకూ తను పడిన శ్రమంతా గుర్తొచ్చి, కోపంతో అతని పిడికిళ్ళు బిగుసుకున్నాయి.

"రాస్కెల్! నన్ను గాభరాపెట్టి, వినోదించటం మొదలెట్టావా? నన్నొక చవట వెధవ క్రింద జమ కట్టావన్నమాట! నిన్ను...నిన్ను...." ఆమె గొంతును తన రెండు చేతులతో బిగించాడు. వివేకం వెన్ను తట్టకపోతే ఆ మరుక్షణంలో కర్పూరిక శవంలా మారిపోయేదే. కానీ ... అతను కోపాన్ని కంట్రోల్ చేసుకో గలిగాడు.

క్రిందకు ఈడ్చుకొచ్చినట్లుగా మొరటుగా ఆమెను క్రిందకు నడిపించి, తన గదిలోకి తోసి, తలుపులు బిగించాడు. భయంతో బల్లిపిల్లలా గోడకు అతుక్కు పోయింది కర్పూరిక. శరీరం చెమటతో తడిసి, ముద్దయిపోతోంది.

ముందుగా ఆమె జుట్టుపట్టి తనగుండెల దగ్గరకి లాక్కున్నాడు. గింజుకో బోయిన ఆమె నోటిని మూస్తూ "అరిచావంటే....తాట వలుస్తాను జాగ్రత్త!" బెది రించాడు.

"చావనైనా చస్తాను కానీ....నీకు మాత్రం ఈ రోజు లొంగేదిలేదు!" మొండి ధైర్యం ప్రవేశించిందామెలో.

"నిన్ను లొంగదీసుకోవాలని నేనేమీ ముచ్చట పడటంలేదు. కాని ... ఇదిగో! ఇలా ... నిన్ను ముద్దను చేసేస్తానంటూ" కర్పూరిక శరీరాన్ని పూర్తిగా తన కౌగిట్లో బంధించి అందిన చోటల్లా కసిగా ముద్దులుపెడ్తూ, ఏమేమో చేస్తూ ఆమెలోని 'స్త్రీత్వం' మీద దెబ్బతీయసాగాడు. అలా ఒక పావుగంట తన ఇష్టం వచ్చినట్లు ఆమె శరీరాన్నంతటినీ ముద్దులతో ముంచెత్తి, ఆమె ఆ అలజడిని తట్టుకో లేనంతటి బలహీనురాల్ని చేసి, అప్పుడు పైకిలేచి, రెండడుగులు వేశాడు.

అతను ఊహించని విధంగా ఆడపులిలా అతని మీదకు లంఘించి, అతని గుండెలమీద పిడికిళ్ళతో గుద్దుతూ "నిన్ను ... నిన్ను మాత్రం .... ఊరికే వదులుతా ననుకుంటున్నావా? నిన్ను .... నిన్ను...నేనూ పాడుచేస్తాను. నీ నరాలు చిట్లిపోయేలా నిన్ను రెచ్చగొట్టి ... నా .... కోరి..."

"ఏం ఆగిపోయావేం? రా ... నన్నూ రేప్‌చేయి! నీ కోరిక అదేగా? నా కంటే ఏ విషయంలోనూ నువ్వూ తీసిపోకూడదనేగా నీ పట్టుదల. రా ...! మరి నీ ప్రతాపాన్ని నిరూపించుకో!" హేళనగా మాట్లాడుతూ, రెచ్చగొడ్తూ .... షర్ట్‌విప్పి



అవతలకి పడేశాడు. ఆ తర్వాత బనీను ... ఆ తర్వాత పాంట్ ...

కర్పూరిక గుండెలు ఆవేశంతో ఎగిసి పడ్తున్నాయి. మనిషి నిలువెల్లా ఊగి పోతున్నది. ఆమె ఏమైపోతున్నదో ఆమెకే తెలియని విచిత్రావస్థ ...!

కర్పూరికను గమ్మత్తుగా చూస్తూ .... "రా! ఇక నీయిష్టం వచ్చినట్లు చేసుకో! నీ 'కసి' ఎలా తీర్చుకుంటావో తీర్చుకో! సందేహించకు. పరాయివాడ్నేమీ కాదుగా! నీ భర్తనేగా ...! నువ్వు సుఖపడి, నన్నూ సుఖపెట్టు. ఆడది ఏదైనా చేయగలదని ఈ విషయంలో నువ్వే మొదటగా నిరూపించు. కమాన్!" అంటూ, అతని చేతులు అండర్‌వేర్‌ని కూడా క్రిందకు జార్చటానికి సిద్ధపడ్డాయి.

అప్పటికే అతని అర్థనగ్న శరీరాన్నిచూస్తూ, తనను తను కంట్రోల్ చేసుకో లేక, అతని అనురాగాన్ని, దాంపత్య జీవితంలోని మధురిమను అందించమని అడగ టానికి నోరురాకవుండ. గట్టిగా కళ్ళు మూసుకొని "గెటవుట్ ...! గెటవుట్ ఫ్రమ్ హియర్!" పెద్దగా అరిచింది.

లలిత్ గమ్మత్తుగా నవ్వుతూ విప్పిన బట్టల్ని ఒక్కొక్కటే వేసుకుంటూ "ఏం ... ఆగిపోయావేం? ఏదో చెయ్యాలని ముందుకొచ్చావుగా! ఇటు చూడూ! మగవాడికంటూ కొన్ని హద్దుల్ని, ఆడదానికంటూ కొన్ని హద్దుల్ని ... ఆ సృష్టే ఏర్పరిచింది. ఎవ్వరూ దాన్ని అతిక్రమించలేరు. అలా అనుకోవటం నీ అవివేకమే అవుతుంది. ఈ విషయం బాగా గుర్తుంచుకో! అంతేకాదు! మరోవిషయంకూడా బాగా గుర్తుంచుకో ...! నీ వయస్సుకనుగుణంగా, ప్రకృతి సహజంగా, నీలో ఉసలు కొడుతున్న కోరికల్ని బలవంతాన అణుచుకోవటం చాలా అనర్థాలకి దారి తీస్తుంది. నిన్ను నువ్వు గ్రహించాకకూడా, ఎందుకింత మూర్ఖంగా ప్రవర్తిస్తున్నావో నాకర్థంగావటంలేదు? నీ కీక్షణంలో కోరిక ఉధృతంగానే ఉంది. అవునా? అయితే కేవలం కామదృష్టితోనేనని నేననటంలేదుగానీ ... అలసంటూమాత్రం, నేను కావాలని ఉందికదూ?"

"షటప్ ...! పిచ్చిగా వాగకు. కండలు తిరిగిన నీ శరీరంకోసం నేనేమీ వెంపర్లాడటంలేదు. అలా భావించితే నీ తెలివితక్కువతనమే అవుతుంది" రోషంగా అంది కర్పూరిక.

"నాకు తెల్సు! ....; నీ ఓటమిని నువ్వు భరించలేవు, ఆ ఓటమిని భరించే శక్తి వచ్చేదాకా నీ 'ఖర్మ' అంతే! నీ ఖర్మ బాగుపడాలంటే ... నేనూ నా జీవిత కాలాన్ని చాలా కోల్పోవల్సి వస్తుందేమో? అయినా ఫర్వాలేదు. ప్రయత్నించి చూస్తాను" ఎంత గంభీరంగా మాట్లాడాలని ప్రయత్నించినా, అతని గొంతులో 'జీర' తొంగి చూసింది.

* * * *

సంఘటన తర్వాత మనస్సులో ఏమనుకుందో, ఏమోగాని, చాలా బుద్ధిగా ఉంటోంది కర్పూరిక. కర్పూరికలోని ఆ మార్పును చూసి, ముఖ్యంగా లలిత్ చాలా

సంతోషించాడు. పై సంఘటనకు సంబంధించిన అసలు విషయం తెలిస్తే లలిత్, కర్పూరిక విషయంలో అలా మెత్తబడి పోయేవాడు కాదేమో?

* * * *

ఆ రోజు హాస్పిటల్లో పనిమనిషి కన్నుగప్పి బయటపడి మామ్మ చూడకుండా ఇంటి టెర్రస్ మీదకు చేరింది కేవలం లలిత్‌ని 'రిస్క్' పెట్టాలని మాత్రమేకాదు! మరొక 'ప్లాన్' కూడా ఉంది.

హాస్పిటల్‌నుండి రహస్యంగా స్టేషన్ చేరినా, మరెక్కడకు చేరినా, వెంటనే ఆ విషయం అతనికి తెలుస్తుంది కనుక .... ఎలాగైనా తన 'జాడ' కనుక్కోగలడు. లలిత్ సామర్థ్యం మీద అలాంటి నమ్మకముంది కర్పూరికకు. అందుకే అలా చేయకుండా, అతనిని తప్పు దోవ పట్టించాలన్న యోచనతో, టెర్రస్ మీద ఒక మూల ముడుచుకొని కూర్చుంది. అతను వెదికి, వెదికి ఇంటికి చేరి, నీరసంతో పడుకున్న తర్వాత, అర్థరాత్రి సమయంలో జాగ్రత్తగా ఆ ఇంటినుండి పారిపోవొచ్చని ఆమె ప్లాను! అలా అయితే, తెల్లారేలోగా లలిత్ కళ్ళు గప్పి, సునాయాసంగా మాయం కావొచ్చని ఆశపడింది. కానీ, అనుకోని విధంగా లలిత్ టెర్రస్ మీదకు రావడంతో, ఆమె ప్లానంతా పూర్తిగా తల క్రిందులైంది! లలిత్ అప్పుడు కనుక అలా రాకపోతే, మరి కొద్ది సేపట్లో, టెర్రస్ దిగి ... చీకట్లో కల్సిపోయి, ఆ తర్వాత తగిన జాగ్రత్తలతో, ఆ ఊరినుండి మాయమయ్యేది. కానీ, అలా జరగలేదు! అలా జరక్కపోవడం కర్పూరిక దురదృష్టమో, లేక లలిత్ అదృష్టమో మరి? ఆ విషయాన్ని కాలమే రుజువు చేయాలి.

* * * *

ఇక కర్పూరికలో తనాసించిన మార్పు వస్తున్నదన్న సంబరంతో ... తను విధించిన చాలా రెస్ట్రిక్షన్స్‌ని సడలించి, ఆమెను ఫ్రీగానే బయటికెళ్ళనిస్తున్నాడు. లలిత్ చేసిన పెద్దతప్పు అదే! ఆ అవకాశాన్ని బాగా వినియోగించుకుంది కర్పూరిక. అతనికి జ్వరం వచ్చినప్పుడు ... అతని అందానికి విచలితురాలై ముద్దుపెట్టుకోవటం, తపనగా చూడటం, అదంతా నటన కాకపోయినా, అతని జ్వరానికి ముందు మారినట్లు అతన్ని నమ్మించటం, అతనికి సపర్యలు చేయటం ... ఇవన్నీమాత్రం ఆమె ప్లానులో ఒక భాగమే! అంత గొప్పగా నటించి, లలిత్‌ని పిచ్చివాడ్ని చేసింది.

లలిత్,-అతని ఫ్రెండ్స్, కర్పూరిక తల్లిదండ్రులుకూడా, కర్పూరికకోసం నలుమూలలా గాలించారు. కానీ వాళ్ళ ప్రయత్నాలన్నీ వృథా అయ్యాయి. లలిత్ దాదాపు పిచ్చివాడిలా తయారయ్యాడు. కర్పూరిక కనుక కన్పిస్తే తన బిడ్డసంగతి దేవుడెరుగు ముందు ఆమెను నరికి ప్రోగులు పెట్టాలన్నంత వెర్రి ఆవేశం అతని కొస్తున్నది! అయితే, ఆమె లభ్యమైతేగా...?

అందరినీ ఒకే అనుమానం పట్టి పీడిస్తున్నది. కర్పూరిక అలా వెళ్ళి ఏమి సాధించాలని? అసలు ఒంటరిగా బయటి ప్రపంచంలోకి అడుగిడి ఎలా బ్రతుకు



తుంది? అందులోనూ గర్భిణీస్త్రీ. అసలు బ్రతికే ఉంటుందా? లేక ఆత్మహత్య చేసుకుంటుందా ...?

ఆ పిల్ల ఖర్మానికి ఆ పిల్లను వదిలేయకుండా బలవంతంగా పెళ్ళి చేసినందుకు.... అప్పుడు కర్పూరిక తల్లిదండ్రులు చాలా పరితపించారు

"మీరేం దిగులు పడకండి! ఆమె ఆత్మహత్య అసలు చేసుకోదు! ఆ విషయం నాకు బాగా తెల్సు. కేవలం నా సంతోషాన్ని 'కాలరాయటం' కోసమే, అలా చేసింది తప్ప, తనను తను శిక్షించుకోటానికి ఏ మాత్రం కాదు!"

అతని మాటలకు శంకరంగారు చాలా బాధపడుతూ— "మాకు-అదీ, నువ్వొ సమానమే బాబూ! నిన్నింతగా బాధపెడ్తున్నది మా కూతురైనందుకు మేమెంతగా కుమిలిపోతున్నామో నీకు తెలియదు బాబూ? అలాంటిది నిజంగా ఒకవేళ వచ్చినా, ఇక ముందు విచారించం బాబూ! దాని విషయంలో ఇవే మా చివరి కన్నీళ్ళు..." కూతురిమీద నున్న కోపాన్ని, అసహ్యాన్ని, వెళ్ళగక్కారాయన. ఆ పెద్దాయన అలా బాధపడుతుంటే లలిత్ హృదయం పశ్చాత్తాపంతో, బాధతో, వేయి వ్రక్కలైంది.

"బావతో ఒక అయిదు నిమిషాలు మాట్లాడి వస్తాను. మీరెళ్ళండమ్మా...!" కావ్య గంభీరంగా అంది. ఆ పిల్ల గొంతులోని గంభీరతకు విస్మయం చెందారు.

"ప్లీజ్! మీరు వెళ్ళండి నాన్నా! బావొచ్చి నన్ను డ్రాప్ చేస్తాడులే!..." మరోసారి అంది.

వాళ్ళు వెర్రిమొహాలేసుకొని ఇంటికి చేరారు. "బావా....! నీ గదిలో కెళ్దాం...!" కావ్య అంది, మామ్మ మౌనంగా అక్కడినుండి తప్పుకుంది. అసలు కర్పూరిక వెళ్ళినప్పటినుంచీ, ఆమె చాలా మౌనమూర్తిలా ఉంటున్నది.

మామ్మ, లలిత్‌లు ఒకరిని ఒకరు పలకరించుకోవటానికే భయపడుతున్నారు. ముందుగా ఏ అగ్నిగోళం బ్రద్దలవుతుందో, ఆ వేడి సెగల్ని ఎవరు భరించవల్సి వస్తుందోనని ఎవరికి వారే ముందు జాగ్రత్త పడుతున్నారు.

మూగ ప్రతిమలా కావ్యననుసరించాడు లలిత్. "ఆ అమ్మాయి ఏం మాట్లాడుతుందన్న" అనుమానం, భయం అతని గుండెల్లో గూడు కట్టుకున్నాయి. పైకి మాత్రం నిబ్బరంగానే ఉన్నట్లు నటించాడు.

"నేనూ కూర్చుంటాను బావా!" అంటూ, మంచము ఒక అంచున కూర్చుంది. కొంచెము దూరంలో అదే మంచముమీద లలిత్‌కూడా కూర్చున్నాడు.

"సహనానికైనా ఒక హద్దంటూ ఉంటుంది కదు బావా?" ఉపోద్ఘాతంగా అడిగింది కావ్య. "అవునన్నట్లు" తల వూపాడు. "ఆత్మాభిమానానికికూడా కదూ?"

"అవునన్నట్లు" దానికీ తల వూపాడు. ఆ పిల్ల అడిగే తీరుకి లలిత్ లోలోన అమితంగా ఆశ్చర్యపోతున్నాడు. "మరి నువ్వు నీ విషయంలో అలాంటి హద్దులన్నింటినీ ఎందుకు చెరిపేసుకుంటున్నావ్?" నిర్భయంగానే ప్రశ్నించింది. కావ్యకు సమా

ధానం ఎలా చెప్పాలో తెలియక, తికమకగా చూశాడు లలిత్.

"నువ్వు సమాధానం చెప్పకపోయినా, నాకు తెల్సులే! అక్కమీదున్న 'ప్రేమ' వలనేకదూ! కానీ... బావా! ఒక విధంగా ఆలోచిస్తే నీది ప్రేమకాదు. 'పిచ్చి' అని అన్పిస్తోంది! ఆ పిచ్చి నిన్ను కబళించకుండా నీకు....నేను సహకారం అందిస్తాను బావా! అక్క ... అదే ఆ రాక్షసిమీద 'ప్రతీకారం' తీర్చుకోవాలని నీకు లేదూ?" అతని ముఖ కవళికల్ని జాగ్రత్తగా గమనిస్తూ అడిగింది.

ఆమె పలికిన ఆ చివరి వాక్యానికి అతనిలో ఆవేశం పెల్లుబికింది. పళ్ళు పట పట లాడిస్తూ "ఉంది కావ్యా!" గట్టిగా అన్నాడు.

"అయితే వెంటనే ఎట్టి ఆలశ్యం చేయకుండా, నన్ను పెళ్ళిచేసుకో...! అటు నీ 'ప్రతీకారమూ' తీరుతుంది. ఇటు నా తీయని కోరికా నెరవేరుతుంది" మెరుస్తున్న కళ్ళతో అంది,

"కావ్యా! నువ్వు... ఏమిటి మాట్లాడుతున్నది?" ఆశ్చర్యంగా, ఖంగారుగా, అడిగాడు.

"నేను మాట్లాడుతున్నది కరెక్టేబావా! నీ కోసమే వికసించిన ఈ పుష్పాన్ని ఆనందంగా స్వీకరించుబావా!"

"కావ్యా! 'మతి' ఉండే మాట్లాడుతున్నావా?" కాస్త కోపంగా, మంద లింపుగా అడిగాడు లలిత్.

"మతి పోగొట్టుకోకూడదనే బావా నా ఈ తాపత్రయమంతా...." చిన్నగా నవ్వుతూ అంది.

"కా....వ్యా!" నిశ్చేష్టుడై చూశాడు లలిత్. "ప్లీజ్ బావా! నన్ను కాదనకు! చిన్నపిల్లనని ఆవేశంలో ఉన్నానని సందేహించకు బావా! నీ దృష్టిలో చిన్నదాన్నే కావొచ్చు. కానీ నా దృష్టిలో నేను శారీరకంగా, మానసికంగా కూడా చాలా ఎదిగాను బావా! నిన్ను తొలిసారి చూసిన క్షణం ఎలాంటిదోగానీ నా మనస్సు, శరీరం కూడా, నా ఆధీనంలో ఉండటంలేదు! ఈ అలజడిని, ఈ తీయటి ప్రేమను భరించటం ఇక నావల్లకాదు! ఒక ఆడపిల్ల ప్రాణానికి సమానంగా ప్రేమించకపోతే... ఇలా నోరు తెరిచి అడగదు. ఈ విషయంగ్రహించు! అక్కను నువ్వెలా ప్రేమిస్తున్నావో, నేనూ నిన్నలాగే ప్రేమిస్తున్నాను! ప్రేమించటం నేరం కాదుగా?! అందుకే నువ్వు అక్కను అంతగా ప్రేమిస్తున్నావని తెల్సికూడా నాలోని 'అసూయ'ను బయట పడనివ్వకుండా జాగ్రత్తపడ్డాను! కనీసం మీ ఇద్దరైనా అన్యోన్యంగా ఉంటేనన్నా నా పరిస్థితి ఎలా వుండేదో కాని? ఆ మూర్ఖురాలు నిన్నంత అన్యాయం చేసిన తర్వాత కూడా, నీవిలా బాధపడుతుంటే చూడలేక, నన్ను నేను కంట్రోల్ చేసుకోలేక ఇలా ప్రాధేయపడుతున్నాను. బావా ప్లీజ్ నా బాధను అర్థం చేసుకోవటానికి ప్రయత్నించు! నీ అభిప్రాయాలను, నీ! ఆశల్ని, ఆశయాల్ని, ఎప్పుడూ గౌరవిస్తాను! నన్ను నమ్ము! నాకు నీ హృదయంలో అక్కకిచ్చినంత కాకపోయినా కాసింత



ఇస్తేనన్నాచాలు బావా...!" కావ్య గొంతుబొంగొరుగా మారింది.

లలిత్ నోటమాటరానట్లు ఉండిపోయాడు. "ఈ అమ్మాయి అసలు కావ్యేనా?" అని అనుమానం వస్తోందతనికి.

"మాట్లాడరేం బావా?" సంబోధన బహువచనంలోకి మారిపోయింది.

"నేనేమిటో, నా మనస్సేమిటో, తెల్సి కూడా నువ్విలా పిచ్చిగా ఆలోచించటం, మనస్సు పాడుచేసుకోవటం ఏం బాగోలేదమ్మా కావ్యా....!" బాధగా అన్నాడు లలిత్.

'అమ్మా' అన్న లలిత్ సంబోధనకి రోషంగా, కోపంగా, చూసింది కావ్య. దెబ్బతిన్న ఆడపులి గుర్తొచ్చింది లలిత్‌కి ఆ అమ్మాయిని చూస్తుంటే.

"నిజం కావ్యా! నిన్నెప్పుడూ ఆ దృష్టితో చూడలేదు. అసలు నా భార్యగా కర్పూరికను తప్ప, మరొకర్ని ఎప్పుడూ ఊహించుకోలేను! ఇది నా బలహీనత కావ్యా! ఏం చేసేది చెప్పు?" లలిత్ స్వరం చాలా నిస్సహాయంగా ఉంది.

"ఇంతేనా నువ్వు చెప్పేది?" ఎర్రబడ్డ కళ్ళతో అడిగింది. "ఇంతకంటే ఏం చెప్పను చెప్పు? నువ్వు చిన్నపిల్లవు. ఆవేశంలో ఉన్నావు ఇప్పుడు నేనేం చెప్పినా నువ్వు వినే స్థితిలోలేవు. దయచేసి ఇంటికి వెళ్ళిపో! అంకుల్‌వాళ్ళు ఎదురు చూస్తుంటారు" నచ్చచెప్పబోయాడు లలిత్. కానీ కావ్య కోపంతో రెచ్చిపోయింది.

"నేను... నేను చిన్నపిల్లనా? ఒక ఆడదాని గుండె లోతుల్ని చూడటం చేతగాలేదు కనుకనే, మా అక్కా అలా వెళ్ళిపోయి ఉంటుంది. లేకపోతే ఆరడుగుల అందమైన మగాడ్ని భర్తగా కాదని ఏ స్త్రీ అలా వెళ్ళిపోతుంది?" పరిహసించింది కావ్య.

"కావ్యా!" కోపంగా పిలిచాడు లలిత్. అతనికలా ఆవేశం తెప్పించటమే కావ్య నిశ్చయం! అందుకే మరింత రెచ్చగొట్టే విధంగా మాట్లాండి.

"అరవటం కాదు! మగతనం చూపించాలి. పదహారేళ్ళ అద్భుత సౌందర్య రాసి, ఏ తుమ్మెద ఆఘ్రాణించని ఈ పూబాల.... ఎదురుగా నిలబడి ప్రేమను అర్థిస్తుంటే ఏ మగవాడు అంగీకరించకుండా ఉండగలడు? పైగా "నువ్వు చిన్నపిల్లవు! ఆవేశంలో ఉన్నావని" అంటుంటే నీ మగతనం మీదనే నాకు నమ్మకం పోయింది"

"కా...వ్యా!" అతనిని ఎక్కడ దెబ్బకొట్టాలో అక్కడే కొట్టింది కావ్య. అందుకే అంత పెద్దగా అరుస్తూ ఆమె భుజాల్ని కసిగా నొక్కిపట్టుకున్నాడు. దాంతో అతని స్పర్శకు నిలువరించుకోలేనట్లుగా మంచముమీద వెనక్కి వాలిపోయింది. ఆ పడిపోవటంతో ఆమె వేసుకున్న జార్జెట్ ఓణీ కాస్తా పూర్తిగా ప్రక్కకు తొలిగిపోయింది. ఎత్తయిన ఆమె 'ఎదను' చూశేసరికి, అతనిలో ఏదో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఆమె అలాగే పడుకొని చూస్తోంది! చప్పున చూపుల్ని విడదీసుకొని, అక్కడినుండి లేచాడు. పచ్చగా, మెత్తగా మెరుస్తున్న ఆమె పొట్ట, మెడ

మాత్రం అతని మదిలో మెదులుతూనే వుంది. అయినా బలవత్తరంగా మనస్సును అరికట్టుకుంటూ వెనుదిరిగాడు లలిత్.

కావ్య నవ్వు వినబడి మరలా ఆగిపోయాడు. "నేనింతదాక అంటే ఏదో పెద్ద మగాడిలా ఆవేశపడిపోతివే....! ఇదేగా ని మగతనం ?" హేళన చేసింది.

"యూ డెవిల్ ! ఏమిటి నువ్వు కూసేది...? నేను... నేను మగాడ్ని కాదా? నేను మగాడ్ని అవునో, కాదో.... ఇప్పుడే తేల్చితే తప్ప, నీ తిక్క, పొగరు అణగవులే" అంటూ ... ... .... .... ....

టెన్త్ పూర్తిచేసి, ఇంకా కాలేజీలోకూడా చేరని ఆ పిల్ల అలా కమాండ్‌గా, అలా పెద్ద పెద్ద డైలాగులతో బిహేవ్ చేస్తుంటే ప్రపంచములోని ఏడు వింతల్లో ఆదొక వింతలా అన్పించింది లలిత్‌కి. కావ్య గురించి ఎవరైనా అలా చెబితే, చస్తే నమ్మేవాడుకాదు లలిత్.

"ఆడపిల్ల, మగపిల్లాడికంటే శారీరకంగా, మానసికంగాకూడా చాలా త్వరగా ఎదుగుతుందని" పుస్తకాలలో చదివాడు, విన్నాడు. కానీ .... కావ్యలా అంత త్వరగా ఎదుగుతుందని ఏనాడూ అనుకోలేదు. ఈనాడు ప్రత్యక్షంగా చూసేసరికి, బుర్ర తిరిగిపోతున్నదతనికి. ఆమెకంటే దాదాపు ఏడెనిమిదేళ్ళు పెద్దయిన తనే ఆమెముందు ఎంతో చిన్నవాడిలా, మరుగుజ్జులా అన్పిస్తోంది లలిత్‌కి.

"ఆలోచనలకు ఆనకట్టవేసి త్వరగా పదబావా" కావ్య విసుగ్గా హెచ్చరించటంతో ... యాంత్రికంగా అడుగులు వేశాడు లలిత్.

* * * *

కావ్య భవిష్యత్తు గురించి, తను చేసిన ఘోరమైన తప్పుగురించి, విపరీతంగా ఆలోచించటంవలనో ఏమో ... లలిత్ జబ్బు మనిషిలా తయారయ్యాడు. కర్పూరిక విషయాన్ని తాత్కాలికంగా మర్చిపోయాడు. ప్రస్తుతం కావ్య విషయమే అతనిలో 'వణుకు' పుట్టిస్తున్నది.

ఏ క్షణంలో వచ్చి శంకరంగారు విరుచుకు పడతారోనని భావించిన లలిత్ అలా ఏమీ జరక్కపోయేసరికి ఆశ్చర్యపోయాడు. అదంతా కావ్య మంచితనమేనని గ్రహించి, మరింత పశ్చాత్తాపంతో కుమిలిపోయాడు.

అతన్ని ఏవిధంగానూ నిందించకపోగా... అతని ఇంటికి వచ్చి, అతనికి సపర్యలు చేయటంతో, మరింతగా కుమిలిపోవల్సి వచ్చింది లలిత్.

"నన్ను క్షమిస్తావా కావ్యా? చాలా తొందర పడ్డాను ..." ఆమె మొహంలోకి సూటిగా చూడలేక తల దించుకొని అడిగాడు లలిత్.

అప్పుడామె అతనికిఇచ్చే కాఫీలో పంచదార కలుపుతూంది. "ఎందుకు క్షమాపణలు ? ఆ తప్పును ఇద్దరం కల్సే చేశాంగా ? నిన్ను అలా రెచ్చగొట్టింది నేనేగా! అందుకు 'ఫలితాన్ని' ఆడపిల్లగా నేను భరించక తప్పదు బావా! నిన్ను నేనేమీ నిందించ దల్చుకోలేదు" గంభీరంగా అంది. కానీ ఆమె కళ్ళుమాత్రం కన్నీటిని



దాచలేకపోయాయి. ఆ దృశ్యం లలిత్ కళ్ళబడింది.

"ఇక నేవస్తాను బావా! నా గురించి ఆలోచించి ఆరోగ్యం పాడు చేసుకోకు ! నువ్వు బాధపడితే నేను అసలు చూడలేను. ఆ రోజు నిన్ను అలా అవమానించినందుకు నిజంగా చాలా సిగ్గు పడ్తున్నాను! కానీ ఒక్క విషయం! తెలిసో, తెలియకో, చిన్నపిల్లలా మాత్రం నేనలా బిహేవ్ చేయలేదు! పూర్తిగా వికసించిన హృదయంతోనే అలా కోరాను....," చెప్పి, గబ గబ, అక్కడినుండి వెళ్ళిపోయింది కావ్య.

"నీ ఇష్టప్రకారమే కావ్యను చేసుకుంటాను మామ్మా...!" గంభీరంగా చెప్పి అక్కడినుండి పరిగెత్తినట్లుగా తన గదిలోకి వెళ్ళిపోయాడు లలిత్.

ఆ ఆనందంతో వెంటనే శంకరంగారికి కబురు చేసిందామె. మొదట ఆయన సందేహించినా, కావ్య అభిప్రాయాన్ని స్వయంగా అడిగి తెల్సుకున్న తర్వాత సంతోషంగానే అంగీకరించారు. ఇక మామ్మ ఆనందానికి అవధుల్లేవు.

కావ్యను ఇంటికి రప్పించుకొని బుగ్గలు పుణికి ముద్దుపెట్టుకుంది. మనుమడి జీవితం బంగారుమయం కాబోతున్నదన్న ఆనందం ఆమెను ఉక్కిరి, బిక్కిరి చేస్తున్నది హడావుడి, హడావుడిగా కావ్యకు కావల్సినవన్నీ కొనేయసాగింది.

మొదటిసారి వివాహం ఆమె చూడకపోవటం వలన, ఈసారి చూడగల్గుతున్నానన్న ఆనందం ఆమెను ఒకచోట నిలువ నీయటంలేదు.

సిగ్గును ప్రక్కకు పెట్టి, కావ్య లలిత్‌ని ఒంటరిగా కల్సుకొంది, వివాహం రెండు జీవితాలకు సంబంధించిన సమస్య కనుక, సూటిగానే అడిగింది.

"బావా! నాకు అన్యాయం జరిగిపోయిందన్న బాధతోనో, లేక జాలితోనో అయితే దయచేసి నన్ను వివాహం చేసుకోవద్దు! మనస్ఫూర్తిగా నన్ను ప్రేమించగలననుకుంటేనే చేసుకో. చేసుకోపోయినా నిన్ను నిందించనుగానీ, చేసుకున్నాక నీ ప్రేమ నాకు లభ్యం కాకపోతే మాత్రం నా గుండె ఆగిపోతుంది. ఆ విషయం బాగా గుర్తుంచుకో! బాగా ఆలోచించుకొని ముందుకడుగేయి. వేసిన తర్వాత వెనక్కి తీసుకోలేము"

ఆమె స్వరంలోని గంభీరతకు, విజ్ఞతకు ఎంతగానో ఆశ్చర్యపోయాడు "ఈ అమ్మాయి అసలు తనెరిగిన కావ్యేనా? అని అనుమానం వచ్చిందతనికి.

"ఏం బావా! మాట్లాడవేం ?"

"నాకిష్టమే కావ్యా!"

నమ్మలేనట్లు చూసింది కావ్య, లలిత్ ఆమె భుజాలుపట్టి, బాగా దగ్గరగా తీసుకుంటూ-

"ఇంకా సందేహమా ? అదెవరు... ?" తెలియనట్లు అమాయకత నటించింది కావ్య,

"అదెవరంటే...? ఇది" సంతోషంతో విచ్చుకున్న ఆమె పెదాల తీపిని

ఆస్వాదిస్తు, కొంటెగా పలికాడు.

"బా....వా" అంటూ, మత్తుగా గొనిగి, లతలా అతన్ని అల్లుకుపోయింది కావ్య. ఆ ఇద్దరి మధ్యను 'గాలి' కూడా చొరబడలేకపోయింది.

"బావా ! ఇది కలగాదు కదూ ! నిజమేకదూ" వివశురాలై అడిగింది కావ్య.

"కలకాదు మరదలా ! నిజమే !" ఆమె చెవిని చిలిపిగా కొరుకుతూ అన్నాడు లలిత్.

"హాస్యంకాదు బావా ! నేను నిజంగా అడుగుతున్నాను. నన్నెప్పుడూ దూరం చేయవుకదూ ! ఆరోజు నేనన్న మాటల్ని మనస్సులో పెట్టుకోవుకదూ" దిగులుగా భయంగా అడిగింది కావ్య.

"ఛా ! ఈ బావ నీ కళ్ళకు అంత దుర్మార్గుడిగా కన్పిస్తున్నాడా కావ్యా ?" బాధగా అడిగి, ఆమెను ఆర్తిగా తన గుండెలకేసి బలంగా అదుముకున్నాడు.

"నేను... నేను నిజంగా చాలా అదృష్టవంతురాల్ని బావా ! జీవితాంతము నిన్ను పూజిస్తాను...." సంతోషం, కృతజ్ఞత, ఆమె గొంతులో నిజాయితీగా తొంగి చూశాయి.

"నువ్వు పూజ చేస్తు కూర్చో ! నాకు వైరాగ్యమొచ్చి అడవుల వెంట పడతాను" సరదాగా అన్నాడు లలిత్.

"ఛా....! పో ఏం మాటలవి ?" ముద్దుగా విసుక్కుంది కావ్య.

"ఎక్కడికి పోను ? కావ్య నాయిక సందిట్లో ఇరుక్కుపోయిన పూర్ ఫెలోని"

"ఇరుక్కుపోయావా ? ఆతుక్కుపోయావా ?" పక. పక నవ్వుతూ అడిగింది కావ్య.

"రెండూను" లలిత్‌కూడా పెద్దగా నవ్వాడు. ఆ జంట నవ్వులకు మామ్మ హృదయం సంతోషంతో పొంగిపోయింది.

* * * *

అనుకున్న ప్రకారం లలిత్, కావ్యల వివాహం నిర్విఘ్నంగా జరిగిపోయింది. గుండెల్లో మరోసారి అగ్నిపర్వతాలు బ్రద్దలవుతున్నా, సంతోషాన్ని 'అరువు' తెచ్చుకొని ఆ వివాహవేడుకలో పాల్గొంది కళ్యాణి.

ఒకప్రక్క కావ్యనుచూసి మురిసిపోయారు. మరోప్రక్క కర్పూరికను తల్చుకొని మనస్సులో ఏడ్చారు శంకరం దంపతులు. కళ్యాణికూడా చాలా బాధపడింది.

"చేజేతులా ఆనందాన్ని జారవిడుచుకున్న దౌర్భాగ్యురాలు !" మనస్సులో అనుకుంది.

"ఇక లలిత్ బాధ వర్ణనాతీతం !" "ఎక్కడున్నావు కర్పూరి ? జీవితాన్నెందుకు ఇలా చిన్నాభిన్నం చేశావు ? చివరకు నన్నొక స్వార్థపరుడిలా తయారుచేసి వినోదిస్తున్నావా ? నీకోసం కన్నీళ్ళు కార్చనా ? చిన్నారి కావ్యకోసం నవ్వులు చిందించనా ? ఎలా నా బ్రతుకు ?" మనస్సులో క్రుళ్ళిపోయాడు.



ఆ వివాహాన్నిచూసి అందరికంటే ఎక్కువ ఆనందించింది మామ్మ. అయితే ఆమెకుకూడా కావ్య లలిత్‌ల మధ్య జరిగిన సంభాషణ, దాని పర్యవసానం తెలియదు. ఆ నిజం వాళ్ళిద్దరి గుండెల్లోనే ఉండిపోయింది. ఇకముందుకూడా ఎప్పటికీ అలాగే ఉండిపోవాలని వాళ్ళు నిశ్చయించుకున్నారు. అయితే కళ్యాణికి కాస్త అనుమానం వచ్చింది. కానీ .... ఆమె మౌనంగానే ఉండిపోయింది.

కళ్యాణి ఒక అపూర్వ ప్రేమికురాలు. అందుకే తను ప్రేమించిన లలిత్‌ని ఆరాలడిగి బాధించదల్చుకోలేదామె.

లలిత్ వివాహానికి ఎంత బాధపడ్డాడో, ఎంత భయపడ్డాడో.... కావ్యను వివాహం చేసుకున్నాక అవేమీలేవు. ఆమెతో వివాహ జీవితం అంత ఆనందంగా సాగిపోతుందని కలలో గూడా ఊహించలేదు లలిత్. ప్రతిక్షణం మధురంగా గడిచిపోతోంది. వెన్నెల నదిలో పన్నీటి స్నానం చేస్తున్నట్లు ఫీలవుతున్నాడు లలిత్.

ఒక్కక్షణం కూడ భర్తను వదలదు కావ్య. ఆమె శరీరంలోని అణువణువునే కాదు ! మనస్సులోని అట్టడుగు పొరల్ని గూడా స్పృశించగలిగాడు లలిత్. లలిత్‌ని భర్తగానేకాదు ; ఒక్కోసారి పసిపాపాయిలాగా కూడా లాలిస్తుంది కావ్య. అసలు కావ్య ప్రతిక్షణం భర్తకేవిధంగా ఆనందాన్ని సమకూర్చాలా అనే ఆలోచిస్తుంది. భర్తకు భార్య ఎన్నివిధాలా సుఖాల్ని అందించగలదో తెలియనివాళ్ళు కావ్య దగ్గర నేర్చుకోవాల్సిందే.

"తనను ప్రేమించే భార్య దొరికితే మగవాడి జీవితం ఇంత ఆనందంగా వుంటుందా ?" అని పదే, పదే ఆశ్చర్యపోతున్నాడు లలిత్. స్వర్గమంటే మరెక్కడో లేదనిపిస్తోందతనికి. అయితే అంత ఆనందంలో కూడా అప్పుడప్పుడు కర్పూరిక గుర్తొచ్చి, మనస్సు ఒక్కక్షణం 'కలత' చెందుతుంది. కావ్య చాలా తమాషాగా ఆ క్షణాన్ని పసిగట్టి... అతని మనస్సును వెంటనే 'డైవర్టు' చేస్తుంది. ఆమె నైపుణ్యానికి మరింతగా ఆశ్చర్యపడుతుంటాడు లలిత్.

శంకరంగారు, శాంతాదేవి కూడా కావ్య విజ్ఞతకు, సంసారాన్ని చక్కదిద్దుకునే ఆ తీరుకి ఎంతో ముచ్చటపడుతుంటారు. ఇక మామ్మయితే నాకు 'మునిమనుమడ్ని' ఎప్పుడు అందిస్తారని ఒకటే గోల !

* * * *

లలిత్ ఇంటినుండి బయటపడిన కర్పూరిక హైద్రాబాద్ చేరింది. అక్కడ ఎన్నో అనాథ శరణాలయాలున్నాయని లోగడ విన్నది. అందుకే ఆ ధైర్యంతోనే కట్టుబట్టలతో కొంత డబ్బుతో, చేరగలిగింది. కానీ ఆ నగరంలోకి అడుగిడగానే, ఆమె అంచనాలన్నీ తలక్రిందులయ్యాయి. భాగ్యనగరం గురించి ఎంతో ఉన్నతంగా వూహించిన కర్పూరిక బాగా 'డీలా' పడిపోయింది.

ఎలాగో అష్టకష్టాలుపడి అనాథశరణాలయంలో చేరింది. అనాథశరణాలయమంటే ఒక దేవాలయమని. పూర్తి రక్షణ ఇచ్చే ఒక తపోవనమని ఇలా ఎన్నో

విధాలుగా భావించిన కర్పూరిక అక్కడి కుళ్ళు వాతావరణము, కుటిల రాజకీయము చూసి, నిశ్చేష్టురాలైంది! ఆడదానికి రక్షణ ఇవ్వటం మాట అటుంచి, ఆమె 'మానం'తో వ్యాపారం చేయటం, ఏకంగా శరణాలయానికే విటులు రావటంచూసి భయంతో వణికిపోయింది.

"వాళ్ళతో మంచిగా ఉండటం మినహా, తాను చేయగలిగింది ఏముంది? బయటికెళ్ళి ఎక్కడ వుంటుంది? ఎలాగో అక్కడేవుండి, నెమ్మదిగా ఉద్యోగ ప్రయత్నం చేసుకుంటే, డెలివరీ కాగానే, ఆ పీడాకాస్తా వదిలించుకొని, ఇక ఆ తర్వాత నిశ్చింతగా బ్రతకొచ్చని" మనస్సులో అనుకొంది.

గర్భిణీస్త్రీ కావటంతో ఆమె జోలికెవరూ రావటంలేదు! ఎందువలనోగాని కర్పూరిక అంటే కాస్త అపేక్షనే చూపిస్తున్నది అధికారిణి. అయితే కర్పూరిక చేసిన ఒకేఒక్క పెద్దపొరబాటు "ఏమిటంటే?" అనాథ శరణాలయంలోకి అడుగిడ గానే....ఎంతో ఉన్నతంగా వూహించి తనగురించి పూర్తిగా ఆమెకు చెప్పుకోవటమే ...

కేవలం పాత స్నేహితురాలిని, అనాథ శరణాలయాన్ని, నమ్ముకొని వచ్చిన తన తెలివితక్కువతనంమీద అప్పుడు కోపమొచ్చింది కర్పూరికకు. ఆ పాత స్నేహితురాలి అడ్రసు మారిందో ఏమో! ఆ అమ్మాయినసలు కనుక్కోలేకపోయింది. ఆ అమ్మాయి నాన్నగారి సాయంతో, ఏదోవిధంగా 'జాబ్' సంపాదించుకోవచ్చన్న కర్పూరిక ఆశ నిరాశ అయింది.

కన్న తల్లిదండ్రుల్ని, ఆత్మీయుల్ని, కట్టుకున్న భర్తను వదిలి కేవలం అతనిమీద 'కక్ష' సాధించాలన్న మూర్ఖత్వంతో, నీలాగా ఇలా ఎవరైనా ఈ నరక కూపంలోకి అడుగిడతారా? అని తోటి అమ్మాయి మందలిస్తుంటే, అప్పుడు కాసేపు బాధపడింది కర్పూరిక. మరలా ఆ తర్వాత మామూలే! లలిత్‌మీద 'దెబ్బ' తీసిన తన అతితెలివికి సంతోషిస్తూ, ప్రస్తుతం పడుతున్న కష్టాల్ని మర్చిపోవటానికి ప్రయత్నిస్తోంది.

"అమాయకురాలా? మూర్ఖురాలా?" అని శరణాలయంలోని అమ్మాయిలు కొందరు విస్తుపోతుంటారు కర్పూరికనుచూసి.

"డెలివరీ కాగానే ఏదో విధంగా ఇక్కడినుండి బయటపడాలి! లేకపోతే... తనుకూడా అందరిలా... అమ్మో! అలా జరగటానికి వీల్లేదు." మనస్సులో ఇలా భయపడుతూనే రోజులు గడిపింది కర్పూరిక.

నెలలు నిండాయి! ప్రసవ సమయం సమీపించింది. అప్పుడు ఆ ప్రసవ వేదనను అనుభవిస్తు కూడా లలిత్‌ని ఎన్నో విధాలుగా మనస్సులో తూలనాడింది. తన ఈ 'దుస్థితి' అంతటికీ కారణం! ఆ మాయదారి లలిత్తేనని ఆమె అభిప్రాయం. అందుకే అటువంటి సమయంలో కూడా లలిత్‌ని ద్వేషించకుండా ఉండలేకపోయింది.

కాన్పు కష్టం కావటంతో, 'సిజేరియన్' చేసి బిడ్డను తీయవల్సి వచ్చింది. కర్పూరిక కెందుకో 'స్పృహ' పోయింది. ఆ అవకాశాన్ని చక్కగా 'సద్విని



యోగం' చేసుకుంది శరణాలయ అధికారిణి.

కర్పూరికకు 'స్పృహ' రాగానే బిడ్డ కోసం... పక్కలో తడుముకుంది. కానీ బిడ్డ కన్పించలేదు. ఖంగారుపడింది. డెలివరీ అయ్యే ముందు క్షణం వరకూ, ఆ బిడ్డను ఎంతగా ద్వేషించినా, అప్పుడు మాత్రం... తను తొమ్మిది నెలలుమోసి కన్న. ఆ పసిగుడ్డును చూసుకోవాలని తెగ తాపత్రయపడిపోయింది. అయితే ఆమె ఆశ 'నిరాశ' అయింది. అధికారిణి చెప్పిన సమాధానం విని, మరలా స్పృహ తప్పింది కర్పూరిక.

"నీకెలాగూ ఆ బిడ్డంటే అసహ్యమని చెబుతూ వచ్చావుగా కర్పూరికా! ఆ బిడ్డను ఏదో విధంగా వదిలించుకోవాలనే కదా ఇంత దూరం శ్రమపడి వచ్చావు. ఆ బిడ్డ 'నీడ'ను కూడా భరించలేనిదానివి ఎలా పెంచగలవులే? అని, ఎవరో పాపం బిడ్డలు లేనివాళ్ళు అడిగితే దానమిచ్చాను. వాళ్ళ దగ్గర నీ బిడ్డ అల్లారు ముద్దుగా పెరుగుతుంది. వాళ్ళు మన శరణాలయానికి 'డొనేషన్' కూడా ఇచ్చారు. కర్పూరికా! నేను చేసినపని బాగోలేదూ? ఇక నీ భర్తమీద నువ్వు 'కక్ష' సాధించి నట్లే....!" చెప్పి ఒక వెకిలి నవ్వొకటి నవ్విందామె.

ఆమె మాటలకు తట్టుకోలేక స్పృహతప్పింది. కాసేపైన తర్వాత స్పృహ వచ్చింది. ఇక ఆ అధికారిణిని తిట్టటం ప్రారంభించింది కర్పూరిక. ఆమె ఏం మాట్లాడకుండా నిబ్బరంగా నుంచొంది.

పిచ్చిపట్టిన దానిలా అరుస్తు, ఏడుస్తు, కుమిలిపోయింది. కర్పూరిక స్థితి చూస్తుంటే మిగతా వారికి బాగా జాలి వేసింది.

నాకీశాస్తి జరగవలసిందే. ఏతల్లీ ద్వేషించని విధంగా తను ద్వేషించింది. అతడి బిడ్డను అతనికి దూరం చేయాలని అనుకుందేతప్ప, ఇలా పూర్తిగా వదులు కోవాలనుకుందా? ఈ అభిప్రాయం లలిత్ దగ్గర ఉన్నప్పుడు ఉండేది. కానీ ... శరణాలయానికి వచ్చాక, తన మనస్సు మారిపోలేదూ! అయ్యో! ఆ బిడ్డకోసం లలిత్ ఎంత ఆరాటపడిపోయాడు ...? ఎంత సహనం వహించాడు? ఈ దుర్మార్గు రాలిలా చేసిందేమిటి? ఎంతధైర్యం? తన అభిప్రాయం అడగకుండానే ఈపని చేసిం దంటే ... ఎంతకైనా సమర్థురాలే! మైగాడ్! .... ఈ పాముల పుట్టలో ఇక వుండ కూడదు. దీని బండారం ఏదో విధంగా బయట పెడదామంటే తన చరిత్రకూడా బయటపడుతుంది. అప్పుడు అందరూ తననే నిందిస్తారు. "నువ్వసలు ఆడదానివేనా? అని హేళన చేస్తారు. తనంటే సానుభూతి లేకపోగా .... రాళ్ళతోకొట్టి అవమా నిస్తుందీ సమాజం. లలిత్‌కి తెలిస్తే అసలు బ్రతకనివ్వడుకూడా. తల్లిదండ్రులుకూడా ముఖాన ఉమ్మేసి, తలుపులు బిగించుకుంటారు."

ఇలా ఆలోచిస్తూ మరోసారి తన బిడ్డను ఎవరికిచ్చారో దయచేసి చెప్పమని శరణాలయ అధికారిని ప్రాధేయపడింది.

వాళ్ళెవరో నార్త్ ఇండియన్స్‌అనీ, వాళ్ళ అడ్రసు తనకసలు తెలియదనీ,

అబద్ధమాడిందామె. ఎంత బ్రతిమాలినా తెలియదంటే, తెలియదని నిర్లక్ష్యంగా, కోపంగా, సమాధానమిచ్చింది. కోపం వచ్చినా కంట్రోల్ చేసుకుంది కర్పూరిక. అంతకంటే ఇక చేసేదిమాత్రం ఏముందికనుక ?

భర్తదగ్గరకు వెళ్ళిపొమ్మనమని లోగడ చాలాసార్లు మందలించిన తోటి అమ్మాయి 'శారద' ఓదార్పుగా కర్పూరిక భుజంమీద చెయ్యేసి ఇప్పుడు బాధపడి మాత్రం ప్రయోజనమేముంది కర్పూరికా ? బంగారు బొమ్మలాంటి బిడ్డను పోగొట్టుకున్నావు. ఆ పాప జుట్టు ఎంత బాగుందో ? వీపు మీదైతే, నా అరిచేయంత పుట్టుమచ్చ వుంది. పోలికలు నీ భర్తవో, నీవో, సరిగ్గా తెలియలేదు నాకు. అసలా రాక్షసి సరిగ్గా చూడనిచ్చిందా ? పిల్లలు లేనివాళ్ళకు దయతలచి ఇచ్చానని చెప్తున్నది కదూ ! అదేంలేదు ? అది చెప్పేవన్నీ అబద్ధాలే ! ఎంతో కొంత డబ్బుకు అమ్మేసి వుంటుంది. ఇలా లోగడ కూడా చాలాసార్లు జరిగింది. బిడ్డల్ని అమ్మటం, కొనటం కూడా ఒక పెద్ద బిజినెస్ అయిపోయింది. దీనికి, అలాంటి ముఠాకి, సంబంధముంది. నేనందుకే నిన్ను అంతగా హెచ్చరించాను. నువ్వు వినకపోతివి. ఇప్పుడైనా కనీసం మనస్సు మార్చుకొని, నీ వాళ్ళ దగ్గరికి వెళ్ళిపో...!" సున్నితంగా మందలించింది.

అంతా శాంతంగానే విన్నా శారద మాట్లాడిన ఆ చివరి వాక్యం వినటంతోనే, మరలా ఆవేశపడిపోయింది కర్పూరిక ఎప్పటిలాగే.

"ఇక నేను ఛస్తే అక్కడకు వెళ్ళేదిలేదు. చావైనా, బ్రతుకైనా నేనే భరిస్తాను."

"నీ ఇష్టం....! నీ 'ఖర్మ' ఎలా వుంటే అలా జరుగుతుంది" విసుగ్గా అంది శారద. ఇక ఆ క్షణానే... దారి తెన్నూలేని 'గమ్యాన్ని' వెదుక్కుంటూ, ఆ వాతావరణం నుండి బయటపడింది కర్పూరిక.

* * * *

పిచ్చిదానిలా ఎన్నో ఆఫీసుమెట్లు ఎక్కి, దిగింది కర్పూరిక. కానీ ఒక్కరూ దయతలచి జాబ్ ఇవ్వలేదు. పగలల్లా ఆఫీసుల చుట్టు తిరగటం. రాత్రిళ్ళు రైల్వే స్టేషన్లోని వెయిటింగ్ రూములో పడుకోవటం అక్కడివాళ్ళకు కూడా అనుమానమొచ్చి అదోలా చూడసాగారు. అలా రెండు, మూడు రోజులు గడిచిపోయాయి ! పచ్చి బాలింత కావటంతో పాలిండ్లు నొప్పిచేసి అదొక క్రొత్త బాధ ఎదురైంది.

అలా ఆ బాధను భరిస్తూనే ఉద్యోగ ప్రయత్నానికి బయల్దేరి అబిడ్స్‌లో ఉన్న ఒక ప్రవేట్ కంపెనీలో చిన్న క్లర్క్ ఉద్యోగం సంపాయించుకుంది.

హిమాయత్‌నగర్‌లో అదొక రిటైర్డ్ ఆఫీసరు ఇల్లు, వాళ్ళ పిల్లలందరూ పెళ్ళిళ్ళయిపోయి దూర. దూరంగా వుంటున్నారు. ఆ వృద్ధ దంపతులు, వాళ్ళ మూడో కొడుకుకూతురు మాత్రమే ఉంటున్నారు. ఆ పాప వయస్సు ఆరేళ్ళు. చాలా ముద్దుగా ఉంది. వాళ్ళ ఇల్లు చాల పెద్దది. ఉంటున్నదేమో ముగ్గురే. అందువలన



రెండు మూడు గదులు ఖాళీగానే వుంటున్నాయి. ఆ విషయం ఎవరి ద్వారానో తెల్సి, అడిగితే, వాళ్ళు ఫ్రీగా ఉండటానికే ఒప్పుకున్నారు. 'రెంట్' తీసుకోమంటే తీసుకోమన్నారు. వాళ్ళకు కావాల్సింది సరదాగా ఒక తోడు మాత్రమే.

ఆ రిటైర్డ్ దంపతుల ఇంట్లోకి వచ్చిన కొద్దికాలంలోనే వాళ్ళ అభిమానాన్ని, ప్రేమను, బాగా చూరగొన్నది కర్పూరిక. ఆమెను వాళ్ళ బిడ్డలా భావించి ఆదరిస్తున్నారు.

కర్పూరికకు అప్పుడప్పుడూ లలిత్, కనీసం రూపమైనా చూడని తన బిడ్డ, తల్లిదండ్రులు, చెల్లెళ్ళు, కళ్యాణి గుర్తొచ్చి, మనస్సు బాధపడుతుంటుంది. వాళ్ళను ఒక్కసారిచూస్తే బాగుండుననిపిస్తుంటుంది. కానీ .... వాళ్ళెదురు పడటానికి మొహం చెల్లక, రోజుల్ని నిర్లిప్తంగా గడుపుతోంది.

* * * *

కాలం మరో పదేళ్ళు ముందుకు పరిగెత్తింది . ఈ పదేళ్ళకాలంలో చాలా మార్పులు జరిగిపోయాయి.

కావ్య, లలిత్‌లకి ఒక బాబు. ఆ బాబు కాన్వెంట్‌లోకూడా చేరాడు. ఆ బాబంటే వాళ్ళకు ప్రాణం. వివాహమై పదేళ్ళు గడిచినా ... వాళ్ళిద్దరిమధ్య అనురాగం, ప్రేమ, చెక్కుచెదరక, నిత్యనూతనంగానే వుంది వాళ్ళ దాంపత్యం. వాళ్ళకిప్పుడు కర్పూరికసలు గుర్తురాదు. కావ్యకసలే గుర్తుండదు. అది స్వార్థమని ఎవరైనా అన్నా ఒప్పుకోదామె. తొలిసారి మనస్సులో చోటు చేసుకున్న యువతి కనుక, ఎప్పుడైనా కాస్త గుర్తొస్తు వుంటుంది లలిత్‌కి. వెంటనే ఆమె ప్రవర్తించిన తీరు కళ్ళల్లో మెదిలి, అసహ్యమేర్పడుతుంది.

శంకరంగారు రిటైరయ్యారు. శిల్పకుకూడా వివాహం చేశారు. ఆ మ్యాచ్ చూసింది లలిత్తే. అల్లుడంటే రోజు, రోజుకి అభిమానం పెరుగుతున్నదేతప్ప కాస్త కూడా తగ్గలేదు. వాళ్ళకు మగపిల్లలు లేని లోటు లలిత్‌తోనే తీర్చుకుంటున్నారు. లలిత్ కొడుకన్నా వాళ్ళకు పంచప్రాణాలు. వాళ్ళకు కర్పూరిక దాదాపు రోజూ గుర్తొస్తూనే వుంటుంది. మనస్సు బాధపడుతుంది. అయితే వాళ్ళేమాత్రం తమబాధను బహిర్గతం చేయరు. గుండెలోనే సమాధి చేశారు.

కళ్యాణి తన జీవితంలో ఇక వివాహ ప్రసక్తే లేదని తేల్చి చెప్పి, పట్టుదలగా ఎమ్.ఎస్.సి., బి.ఇడి. చదివి ఆ తర్వాత జాబ్ చేయటానికి 'టాంజానియా' వెళ్ళిపోయింది. అది కేవలం వంకని తెల్సు అందరికీ. కేవలం తనను చూడకుండా మనస్సును అరికట్టుకునే ప్రయత్నమే అదని లలిత్ అందరికంటే ముందుగానే గ్రహించాడు. ఎంత నచ్చజెప్పినా కళ్యాణి మనస్సును, నిర్ణయాన్నికూడా మార్చలేకపోయాడు. కళ్యాణి అలాంటి నిర్ణయం తీసుకోవటానికి తనే కారణమైనందుకు అతని మనస్సు ఎంతగానో క్షోభించింది.

* * * *

కర్పూరిక బ్రతుకులో ఎట్టిమార్పు లేదు. ఆ రిటైర్డ్ దంపతుల ఇంట్లోనే వుంటూ, జాబ్ చేస్తోంది. వాళ్ళ మనుమరాలు కాలేజీలోకూడా చేరింది.

వయస్సుకు మించిన వార్థక్యం వచ్చి మీదపడిందామెకు. 'నా' అన్నవాళ్ళంటూ ఎవరూలేక, నిస్సారంగా గడుపుతోంది. అహంకారం, అతిశయం అన్నీ మంచులా విడిపోయాయి. గతంలో తను ప్రవర్తించిన తీరుకు ఎంతగానో సిగ్గుపడుతోంది. అయితే, ఇంకా ఏమూలో ఆమెలో కాస్త మూర్ఖత్వం కనబడుతూనే ఉంది. ఆ మూర్ఖత్వమే లేకపోతే, ఎప్పుడో లలిత్ దగ్గరకు వెళ్ళి తప్పక క్షమాపణలు కోరి వుండేది.

ఒకరోజు కర్పూరిక, ఇంటివాళ్ళ మనుమరాలు కల్సి షాపింగ్ కెళ్ళి వస్తున్నారు. ఒకచోట జనం గుంపులు, గుంపులుగా నుంచొని ఉన్నారు. ట్రాఫిక్ ఆగిపోయింది. ఏమిటో చూద్దామని వీళ్ళుకూడా వెళ్ళిచూశారు.

అక్కడి దృశ్యం చూడటంతోనే, కర్పూరికకు కళ్ళు బైర్లుకమ్మాయి. ఒక పదేళ్ళ పాపను ఎవరో దారుణంగా రేప్‌చేసి, చంపి, అక్కడ పడేశారు. చంపాలనే చంపారో, లేక రేప్ చేస్తేనే, ఆ చిన్నారి పాప తట్టుకోలేక మరణించిందో తెలియదు కానీ, మొత్తానికి ఆ పాప శవం మాత్రం అక్కడ పడివుంది.

"మైగాడ్ ...! ఎంత రాక్షసత్వం? పాపం! ఎవరిపాపో?" కర్పూరికతో వచ్చిన ఇంటివాళ్ళపాప 'క్రాంతి' బాధగా అంది.

ఆ మాటలేమీ వినేస్థితిలో లేదు కర్పూరిక. నిలబడే శక్తిలేక ఆ గుంపులోనే కూలబడిపోయింది. ఎవరో కాళ్ళతో తొక్కనుగూడా తొక్కారు.

పోలీసులకోసం కాబోలు! ఆ శవం అక్కడ నగ్నంగా పడివుంది. బోర్లా పడివుంది ఆ పాపదేహం. కూలబడిపోయినదల్లా ఉన్నట్టుండి సడన్‌గా లేచి, బాగా లోపలకు జొరబడి, ఆ పాప దేహాన్ని వెల్లికిలా త్రిప్పింది కర్పూరిక. అక్కడివారు ఆశ్చర్యపోయారు ఆమె చర్యకు.

ఆ పాప మొహాన్ని పరీక్షగా చూసిన కర్పూరిక మొహం రక్తంలేనట్లు పాలిపోయింది. క్రాంతికూడా విస్తుపోతూ కర్పూరికవైపు, ఆ పాప మొహంవైపు, మార్చి మార్చి చూసి ... "మైగాడ్! అచ్చం ఆ పాప కర్పూరిక ఆంటీలాగానే ఉంది! ఇదెలా సాధ్యం?" మనస్సులో అనుకుంది.

పదేళ్ళ వయస్సులో కర్పూరిక ఎలా ఉండేదో....ఇప్పుడాపాపకూడా అచ్చం అలాగే వుంది. కర్పూరిక నోట్లోనుంచి వూడిపడ్డట్టుగా వుంది.

ఆ పాప తప్పకుండా తనపాపే. ఇందులో అనుమానం లేదు. ఆనాడు శరణాలయంలోని అమ్మాయి శారద పాప గురించి చెప్పిన గుర్తుకూడా సరిపోయింది. అరిచేయంత పుట్టుమచ్చ పాప. తెల్లని వీపుమీద స్పష్టంగా కనబడుతోంది! పాప తన పాపే! తనపాపే ....! ఆ రాక్షసి ఆనాడు పాపను ఎవరికి ఇచ్చిందో ...? లేక అమ్మిందో ....? భగవాన్! నా బిడ్డ ఎలాంటి వాళ్ళ చేతికి చిక్కిందో ? లేకపోతే



పాపనీస్థితిలో ఎందుకు చూడవల్సి వస్తుంది? దీనికంతటికీ కారణం తనుకదూ! ఆ చిన్నారి అంత ఘోరమరణం పొందటానికి .... తల్లే కారణమని తెలిస్తే ... తనను ఎంతగా తూలనాడతారో? ఏ తల్లీ చేయని పాపం చేసింది తను.

కర్పూరిక కళ్ళు దారాపాతంగా వర్షిస్తున్నాయి. "ఈపాప మీ పాపా?" చాలామందికి ఒకేసారి అనుమానమొచ్చి అడిగారు కర్పూరికను.

"కా .... దు ....!" బలహీనంగా ఉచ్చరించింది.

"అచ్చం మీలాగే వుంది! మీ పాపే అనుకున్నాం ....!"

"నేనూ ... అలాగే అనుకున్నా ఆంటీ!" అప్పుడు క్రాంతికూడా అంది.

"కా ..., ద ... మ్మా!" గుండెను చిక్కబట్టుకొని వెనుదిరిగింది. క్రాంతి కూడా ఆమె ననుసరించింది.

గదిలోకివెళ్ళి తలుపులు మూసుకొని, మంచముమీద వాలిపోగానే, అప్పటి వరకూ నిగ్రహించుకున్న దుఃఖము వరద గోదావరిలా ఉప్పొంగింది కర్పూరికలో.

మాటిమాటికీ తన మూర్ఖత్వం వలన బలైపోయిన పాప మృతదేహమే కళ్ళ ముందు మెదులుతూ చిత్రహింస ననుభవించింది కర్పూరిక. ఏ న్యాయస్థానమూ విధించని ఘోరమైన శిక్షను పాప మరణించి విధించింది. చట్టానికి దొరకని పరమ కిరాతకురాలు కర్పూరిక.

"భగవాన్! నా వలన ఎందరి జీవితాలు అల్లకల్లోలమయ్యాయి. నన్నింత మూర్ఖురాలిగా ఎందుకు పుట్టించావు తండ్రీ? పాప ఇలా అయింది. ఇక ఆ పాపతండ్రి లలిత్ నేను చేసిన గాయంతో ఎంతగా కుమిలిపోతున్నాడో? తన పాపకోసం ఎంతగా తపించిపోయాడు? పాపిష్టిదాన్ని నేను. నా మూలంగానే పాప బలైపోయింది. నా పంతమే నెరవేర్చుకోవాలన్న మూర్ఖపు పట్టుదలే నాకుండకపోయినట్లయితే .... నా బ్రతుకెలాగున్నా, కనీసం పాపైనా తన తండ్రిదగ్గర ఎంత అల్లారుముద్దుగా పెరిగేదో అయ్యో పాపా! ఇద్దరి ప్రేమను కాపాలని దూరం చేసిన దౌర్భాగ్యురాలినమ్మా! నన్ను క్షమించకుతల్లీ! నన్నూ ... నీ దగ్గరకు చేర్చుకోమ్మా!"

ఒక్క ఉదుటున లేచి స్లీపింగ్‌పిల్స్ సీసా అందుకుంది. కాని వెంటనే కళ్ళ ముందు లలిత్ మోము ప్రత్యక్షమై ఆ ప్రయత్నం విరమించుకుంది.

ఒకప్పుడు లలిత్ అన్నట్లు...కర్పూరికలాంటి స్త్రీలు వాళ్ళ వాళ్ళ మూర్ఖత్వం నుండి శాశ్వతంగా బయట పడాలంటే వాళ్ళ జీవితంలో ఏదైనా ఒక గట్టి 'షాక్' తప్పక తగలాల్సిందే! అలా అయితేతప్ప వాళ్ళు మారరు. వాళ్ళలో మార్పురాదు. అలాంటి షాక్‌కి వాళ్ళయితేనే తట్టుకోగలరు. మామూలు వ్యక్తులయితే ఆ క్షణంలోనే ప్రాణాలుకూడా వదులుతారు.

ప్రస్తుతం కర్పూరిక తిన్న షాక్ సామాన్యమైనదా? అదే మరొక మామూలు స్త్రీ అయితే...ఇంకా జీవించి ఉండగలుతుందా? పాపను ఆ స్థితిలో చూడగానే, మరో

తల్లి గుండె అయితే, ఆ క్షణంలోనే పగిలిపోయేది.

గుండె ఆగక పోయినా, అంతకంటే రెట్టింపు బాధనే అనుభవించింది కర్పూరిక కూడా, అందువలనే వెంటనే లలిత్ దగ్గరకు బయల్దేరగలిగింది.

ఏ డాక్టర్లు ఇవ్వని ఘాటైన మందును పాప మరణించి ఇచ్చింది కర్పూరికకు

* * * *

కర్పూరిక ప్రయాణం చేసి, లలిత్ ఇంటిని చేరేసరికి బాగా 'అర్ధరాత్రి' అయింది. కావాలనే అలాంటి సమయాన్ని ఎన్నుకుంది, పగలైతే ... అందరినీ చూసి తాను ఎదుర్కోలేనన్న పిరికితనంతో, భయంతో, అలా చేసింది.

ఆ ఇంటిని సమీపించి, కాలింగ్ బెల్ మీద చేయి వేయాలంటే, కాళ్ళూ, చేతులు, శరీరం మొత్తం వణికింది.

"లలిత్ తను చేసిన 'ద్రోహాన్ని' మర్చిపోగలుగుతాడా? చూడగానే ఆవేశంతో మీదపడి గొంతు పిసికి పారేయడూ? పిసికితే పిసకనీయ్! అతని చేతుల్లో పోతే మరీ మంచిది! అతని అసహ్యాన్ని భరిస్తూ, బ్రతుకంతా బరువుగా గడిపేకంటే ఇదే మంచిది! అసలు పాప విషయం తెలిస్తే, తననెలాగూ వదలడు! తను అన్నిటికీ సిద్ధపడే కదా వచ్చింది? ఇక ఇప్పుడు భయపడటం దేనికని?" మనస్సులో అనుకొని కాలింగ్ బెల్ మ్రోగించింది కర్పూరిక.

కర్పూరిక గుండె వేగంగా కొట్టుకోసాగింది. తలుపు తీస్తున్న చప్పుడు వినిపించి, గోడను గట్టి ఆసరాగా చేసుకొని నిలబడింది.

తలుపుతీసి విసుగ్గా చూసిన లలిత్ నిశ్చేష్టుడయ్యాడు. ఎదురుగా కర్పూరిక. పైగా అదీ అర్ధరాత్రి సమయంలో ... ఇన్నేళ్ళ తర్వాత ... ఇలా ... "మైగాడ్ దెయ్యం కాదుకదా ...!" ఒక్కక్షణం అతను భయపడి, ఒక అడుగు వెనక్కికూడా వేశాడు.

"భయపడుతున్నావా లలిత్! నేను దెయ్యాన్ని కానులే! భయపడకు" చిన్నగా అంది కర్పూరిక.

లలిత్ ఏం మాట్లాడకుండా ఆమెనే వెర్రిగా చూస్తూ నిలబడ్డాడు.

"మాట్లాడవా లలిత్? నేనంటే అసహ్యంగా వుందికదూ! నేనిప్పుడు వెనకటి కర్పూరికను కాను. నేను నిజం చెప్పినా నువ్వు నమ్మవులే! నాకుతెలుసు. నువ్వు నమ్మటానికి .... నమ్మేవిధంగా ప్రవర్తించాను కనుకనా?" కర్పూరిక బాధపడుతూ పలికింది.

లలిత్ 'షాక్' తిన్నట్లు ఉండిపోయాడు. "క్షమించు లలిత్! నీకు బాగా నిద్రాభంగము కల్గించానుకదూ! ఏం చేసేది? పగలు అందరి ఎదుట పడలేక, ఇలా అర్ధరాత్రి రహస్యంగా వచ్చాను. నన్ను క్షమించానని ఒక్కమాట చెప్పవూ! ప్లీజ్!" అంటూ సడన్‌గా వంగి, అతని కాళ్ళమీద పడిపోయి, బావురుమంది కర్పూరిక.

ఆమె మాటల్ని మరోవిధంగా అర్థం చేసుకొని, గొంతులోకి బలవంతంగా



...టిన్నాన్ని తెచ్చుకొని "నేనిప్పుడు నీ భర్త లలిత్‌ని కాను! మరొకరి భర్తను... ...క పుట్టుల కొడుకుకూడా ఉన్నాడు. నన్ను విసిగించకుండా త్వరగా వెళ్ళిపో!" ...ళ్ళను ...క్కుంటూ పలికాడు లలిత్.

...లివి'యూనే లేచి నిల్చుని "నన్ను పొరబాటుగా అర్థంచేసుకున్నావు లలిత్. నిన్ను వేధించాలని రాలేదు ... నన్ను నమ్ము! నీ భార్య ... నీ భార్య ..." సందేహంగా ఆగిపోయింది.

"నా భార్య నీలాంటి నిర్భాగ్యురాలు కాదు" కర్పూరికవైపు అసహ్యంగా చూస్తూ అన్నాడు. అతని మాటలకు కర్పూరిక హృదయం గిలగిల్లాడింది.

"ఎవరు ఆ అదృష్టవంతురాలు? కళ్యాణేనా?" గొంతు పెగుల్చుకొని అడిగింది.

"కాదు! కావ్య!" కసిగా నొక్కి పలికాడు. దాంతో కర్పూరిక తల తిరిగిపోయింది.

"కా .... వ్యా ....?" సన్నగా గొణిగింది.

"అవును! నీ చెల్లెలు కావ్యే ....!" ఆమెవైపు హేళనగా చూస్తూ చెప్పాడు. కర్పూరిక కళ్ళనుండి టప, టప కన్నీళ్ళు రాలిపడ్డాయి! చప్పున తుడుచుకొని "చాలా సంతోషం లలిత్! నా చిన్నారి చెల్లే ఈ ఇంటి మహారాణి అయినందుకు, చాలా ఆనందంగా వుంది. అది చాలా అదృష్టవంతురాలు" కంపిస్తున్న స్వరంతో పలికింది కర్పూరిక.

"సంతోషించావుగా! ఇక వెళ్ళు!" కోపంగా అన్నాడు లలిత్.

"ల....లి...త్ !!"

"ఏమిటా చూపులు? త్వరగా వెళ్ళిపో! మరలా కావ్య లేచి చూసిందంటే పెద్ద గొడవవుతుంది. నీవంటే మరీ అసహ్యం తనకు. నేను గనుక, ఇంతసేపు మాట్లాడాను. ఆమె అయితే నీ ముఖాన ఉమ్మేసి. వెంటనే తలుపులు మూసేది..." విసుగ్గా మాట్లాడాడు లలిత్.

"ఒక్కసారి దూరం నుండైనాసరె కావ్యను బాబును, చూసి వెళ్తాను లలిత్! ప్లీజ్! ఈ ఒక్క కోరిక ...." జాలిగా అడిగింది,

ఒక్క నిమిషం ఆలోచించి "సరే రా కామ్‌గా చూసివెళ్ళిపో!..." అన్నాడు లలిత్.

అప్పటి వరకూ బయటే నిలబడి వున్నారు ఇద్దరూ. లలిత్ ఒప్పుకున్నాక అప్పుడు ప్రాణంలేని బొమ్మలా ఆతన్ననుసరించింది.

వాళ్ళ బెడ్రూము ముందు నిలబడ్డారిద్దరూ. డబుల్‌కాట్ మంచంమీద కావ్య, ఆ ప్రక్కన బాబు, హాయిగా అదమరచి నిద్రపోతున్నారు! కావ్యను ఇల్లాలిగా చూడటం అదే మొదటిసారి కర్పూరికకు. ఆ గదిలోని ఫొటో ఫ్రేమ్‌లో తన ఫొటోకి బదులు, కావ్య ఫొటో వుండటం కూడా చూసింది కర్పూరికకు. ఒక్క క్షణం

తో మెలికలు తిరిగిపోయింది.

రమ్మన్నట్లు 'సైగ' చేశాడు లలిత్.

బాధను దిగ మ్రింగుకుంటూ, బలవంతంగా వెనక్కి వచ్చింది.

"ఎందుకా ఏడుపు?"

"ఇది ఏడుపుకాదు లలిత్! ఆనంద భాష్పాలు!" దగ్గద స్వరంతో చెప్పి పమిట చెంగుతో గట్టిగా కళ్ళు తుడుచుకుంది.

"ఇంకెప్పుడూ ఇలా రాకు ఈ రోజంటే నేను హాల్లో నవల చదువుతు కూర్చొబట్టి వెంటనే రాగలిగాను. అదే కావ్య అయితే నువ్వు చాలా అవమానాన్ని ఎదుర్కోవల్సి వచ్చేది. నన్ను ప్రశాంతంగా బ్రతకనివ్వు!"

లలిత్ మాట్లాడే ఒక్కొక్కమాట ఒక్కో మొండి బాకులా కర్పూరిక గుండెల్లో దిగబడుతున్నాయి.

"లలిత్! కళ్యాణిబాగుందా?" అడగలేక అడిగింది 'ఆఁ' పొడిగా పల్కాడు. సమాధానం చెప్పటం కూడా అతని కిష్టం లేదని గ్రహించి, నిట్టూర్చింది.

"మా అమ్మా, నాన్న" భయపడుతూనే అడిగింది.

"ఇప్పటివరకూ బాగానే వున్నారు. ఇప్పుడు నువ్వు అక్కడకు కూడా వెళితే నీ పుణ్యమా అని కుమిలి చస్తారు" ఎంత శాంతంగా మాట్లాడాలని ప్రయత్నించినా అతనికి సాధ్యం కావటంలేదు.

నోటికి పమిటచెంగు అడ్డు బెట్టుకుంటూ "ఇక వెళ్తున్నా లలిత్! మరెప్పటికీ మీకు కన్పించను ఇలా వచ్చినందుకు నన్ను క్షమించు" పలికి, చప్పున రెండడుగులు వేసింది.

"నా బిడ్డనేం చేశావ్?" కర్పూరిక గుండెల్లో బాంబు పేల్చాడు లలిత్.

"ప్లీజ్! ఆ విషయాన్నిక మర్చిపో లలిత్! నేనేం చెప్పలేను" బాధతో మెలికలు తిరిగిపోతూ అంది కర్పూరిక.

"ఛీ... ఛీ...! నువ్వసలు మనిషివికాదు. నిన్ను....నిన్ను" కోపంగా, అసహ్యంగా, అంటూ ఆమెను సమీపించి గొంతు పిసకబోయాడు లలిత్.

నిర్వికారంగా గొంతు అప్పగించి నిల్చుంది కర్పూరిక. వెంటనే చేతుల్ని వదిలేస్తూ- "నిన్ను చంపితే నా చేతులు కూడా మైలపడతాయి. పో! ఇక్కడి నుండి వెంటనే వెళ్ళిపో! నా జీవితంలో ఇక మరెప్పుడూ కన్పించకు...." తీవ్రంగా హెచ్చరించి కర్పూరికను బయటకుతోసి, చప్పున తలుపులు బిగించాడు. మూసిన ఆ తలుపులకు ఆనుకొని నిలబడి, కళ్ళు మూసుకున్నాడు.

"కర్పూరిక అతని బిడ్డతో అలా వస్తే తప్పక క్షమించి, ఆదరించగలిగేవాడేమో...? అప్పుడు ఆమె జీవితానికి 'ముగింపు తప్పక మరోలా ఉండేది!"


విడుదలయింది!



బడలికగా అంతదాకా ఆమె ఎదురుచూస్తున్న విటుడి కోసం — కానీ నటుడు ప్రత్యక్షమయ్యాడు చిత్రంగా....

ఆకలి కోసం ఒళ్ళు అమ్ముకునే ఆమె పడక గదిలో ఎందరికో భార్యయిపోయింది కానీ ఎవరికీ "అమ్మ" కాలేక పోయింది.

కొమ్మనాపల్లి గణపతిరావు

నానీ — రూ. 30/-

(పల్లకి సీరియల్)

గురు పబ్లికేషన్స్

ఏలూరు రోడ్, విజయవాడ-2